


19వ వసంతంలోకి ...

సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

ఆదివారం 23-11-2025 పేజీలు : 22


# రోడ్డు సైతం దారాదత్తం..!



2వ పేజీలో

- పీపీపీ పేరుతో 80కిలోమీటర్ల రోడ్లు ప్రయివేటి పరం..
- అసంతృప్తి తో కూటమి,వైకాపా నేతలు
- 88 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనుల నిర్ణయం పై విపక్షాల అభ్యంతరాలు
- ప్రైవేట్ వాళ్లకు అప్పజెప్పడం పై అనుమానాలు
- దోచుకొని దాచుకోవడానికేనా అంటున్న విపక్ష పార్టీలు
- దీని వెనుక ఎవరున్నారు, ఎవరికి ప్రయోజనం ఉంటుంది
- ఆ పని జీవీఎంసీ కి చేతకాదా..?
- విశాఖ ప్రజలకు గట్టి షాక్ ఇచ్చిన మేయర్..!
- ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వైసిపి ఆరోపణలు

## 36 స్థానంలో ఏపీ పోలీసు ర్యాంక్..!

**ఎమ్మెల్సీ వరద కల్యాణి సంచలన వ్యాఖ్యలు..!**

- కూటమి ప్రభుత్వంలో అమలు కాని అంబేద్కర్ రాజ్యాంగం
- రాష్ట్రంలో నడుస్తున్నదంతా రెడ్ బుక్ రాజ్యాంగమే
- దాని ఫలితమే దేశంలో అట్టడుగు ర్యాంకులో ఏపీ పోలీసుల పనితీరు
- అత్యంత దారుణంగా 36వ స్థానానికి దిగజారిన పోలీస్ శాఖ



3 లో

## బీచ్ లో ఇద్దరు యువకులు గల్లంతు..!



**విషాదం లో తోటి విద్యార్థులు**

విశాఖ క్రైం : నవంబర్ 22: మేజర్ న్యూస్: సరదాగా గడుపుదామని వచ్చిన తోటి విద్యార్థులకు తీవ్ర విషాదం చోటుచేసుకుంది.వుడా పార్క్ లైట్ హౌస్ సమీప బీచ్ కు బులయ్య కళాశాల లో డిగ్రీ చదువుతున్న (తరువాయి 6వ పేజీలో)

## విశాఖలో 6 న భారత్ - సౌత్ ఆఫ్రికా మధ్య వన్డే మ్యాచ్

2వ పేజీలో

- ఐదో తేదీన ఇరుజట్ల ప్రాక్టీస్ సెషన్
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్
- 28 నుంచి ఆన్లైన్లో టికెట్లు
- అందుబాటులో 22,000 టిక్కెట్లు



## నాన్ జుడీషియల్ స్టాంపుల పేరిట దోపిడీ...!




- 50 రూపాయలు స్టాంపుకు , వంద రూపాయలు వసూళ్లు
- కుటుంబ సభ్యుల పేరట నిర్వహిస్తున్న మీ సేవలో జారీ
- మధు మక్కువ పేరట నాన్ జుడిషల్ ఈ స్టాంపులపై రౌండ్ సీల్

2వ పేజీలో

# రోడ్డు సైతం ధారాదత్తం..!

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న వంద నగరాలలో మొదటి వరుసలో ఉన్న విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే సుందరీకరణ పనులను చేపట్టింది. పలుమార్లు క్లీన్ అండ్ గ్రీన్ అంశంలో విశాఖకు జాతీయ స్థాయి అవార్డులు కూడా వచ్చాయి. ఇటీవల విశాఖలో అంతర్జాతీయ స్థాయిల్ నిర్వహించిన సిఐఐ సదస్సు నేపథ్యంలో దేశంలోని ప్రముఖులతో పాటు విదేశ పరిధిలో సైతం విశాఖ గొప్పగా పొగిడిన విషయం తెలిసిందే. విశాఖ అభివృద్ధి విషయంలో ముఖ్యంగా జీవీఎంసీ పాత్ర ఎంతో ఉంది. నగర సుందరికరణ విషయంలో ఎన్నో కార్యక్రమాలు శ్రీకారం చుట్టడం జరిగింది. అయితే తాజాగా ఒక విషయంలో మాత్రం విమర్శలు ఎదుర్కోవడం జరుగుతుంది. విశాఖ నగరంలో చేపట్టిన 88 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ( పి పి పి) కు అప్పగించేందుకు జీవీఎంసీ ఏకపక్ష నిర్ణయం తీసుకుంది. విపక్ష పార్టీల నుంచి అభ్యంతరాలు వచ్చినప్పుడు కూడా అవేవీ పట్టించుకోకుండా తాము చెప్పింది ఫైనల్ నిర్ణయం అంటూ తేల్చి చెప్పడం ఇప్పుడు విమర్శలకు తావిస్తోంది. గతంలో ఎన్నో అభివృద్ధి పనులకు జీవీఎంసీ ఆధ్వర్యంలోనే శ్రీకారం చుట్టడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని ప్రైవేట్ వాళ్ళకి అప్పజెప్పడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అటు మెడికల్ కాలేజీ విషయంలోనూ అలాగే జరిగింది అలాగే స్టీల్ ప్లాంట్ విషయాలు కూడా అదే కొనసాగుతుంది ఇప్పుడు విశాఖలో రోడ్ల నిర్మాణ విషయంలో కూడా అదే కొనసాగడం సందేహాలకు తావిస్తుందని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. అసలు ఎవరి కోసం, ఎందుకోసం, ఎవరి జేబులు నింపుకోవడం కోసం జీవీఎంసీ చేయాల్సిన పనులను ప్రైవేట్ వాళ్లకు అప్ప చెప్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు దుమ్మెత్తి పోస్తున్నారు. ఇందులో పెద్ద కుట్ర కోణం ఉందని, భారీ ఎత్తున ముడుపులు కోసం ప్రైవేటు వాళ్లకి అప్పచెప్పుతున్నారని సందేహిస్తున్నారు. ఈ పని జీవీఎంసీ కి చేతకాక ప్రైవేట్ వాళ్లకు అప్పజెప్తున్నారా అంటూ నిలదీస్తున్నారు. 88 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు తర్వాత వాటి మెయింటినెన్స్ను పదేళ్లపాటు ప్రైవేట్ వాళ్ళకి అప్పజెప్పడం వల్ల జీవీఎంసీకి వ్యయభారం తగ్గుతుందని జీవీఎంసీ ప్రతినిధులు చెప్పడం గమనార్హం. జీవీఎంసీ ఆధ్వర్యంలో చేస్తే మినిమం బడ్జెట్లో పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుంది. ప్రైవేట్ వాళ్లకి ఇస్తే మామూలుగా కంటే ఎక్కువగా బడ్జెట్ పెరుగుతుందని విపక్ష నేతలు ఆరోజుపిస్తున్నారు. పదేళ్ల పాటు ప్రైవేట్ వాళ్లకు అప్పగిస్తే రోడ్డు అలాగే గ్రీనరీ, లైట్స్ అవన్నీఅన్ని కిలోమీటర్లు రోడ్డు మీద ఏమున్నా సరే ప్రైవేట్ వాళ్లే మెయింటైన్ చేసుకోవాలి. ప్రైవేట్ వాళ్ళు మెయింటెనెన్స్ చేసినంతకాలం ఆ రోడ్డు మీద సర్వహక్కులు వాళ్లకే ఉంటాయి. రోడ్డు మీద ఏమైనా వినాయక చవితి మండపం వేసుకుంటే పోలీస్ కేసు పెడతారు. ఆ పని జీవీఎంసీ కి చేతకాక ప్రైవేట్ వాళ్లకు అప్పజెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. వైజాగ్ అందమైన నగరమని, దేశ విదేశాల ప్రతినిధులు మెచ్చుకుంటున్నారని, మొన్న సీఐఐ సమావేశానికి వచ్చిన ప్రతినిధులు కూడా విశాఖపట్నం కోసం గొప్పగా పొగిడారని, దేశంలో అందమైన సిటీలలో విశాఖ మొదటి స్థానంలో ఉందని ప్రతినిధులు కితాబు కుల ఇచ్చారని విశాఖకు క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా పలు అవార్డుల కూడా వచ్చిన సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు. అటువంటి సిటీకి ఇంకా ఏదో చేసి పెడతారని ప్రైవేట్ కి అప్పజెప్పడం ఎంతవరకు సబబు అని నిలదీస్తున్నారు. మొత్తం 10 ఏళ్లపాటు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ కింద కట్టబెట్టడం సరైనది కాదంటున్నారు. ఇది దేనికోసం దీని వెనుక ఎవరున్నారని ప్రశ్నిస్తున్నారు. కౌన్సిల్ సమావేశంలో విపక్ష పార్టీ వాళ్లు అభ్యంతరం తెలిపినా సరే టేబుల్ అజెండాలో దీనిని కౌన్సిల్ ఆమోదించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే జీవీఎంసీ వెర్షన్ మరోలా ఉంది. మామూలుగా అయితే గోతులు తీయడానికి ఒక టెండర్ వేయాలి, అదే రోడ్డు మీద గ్రీనరీ కోసం మరొక టెండర్, లైట్ల కోసం మరొక టెండర్, పెయింట్లు వేయడానికి ఇంకొక టెండర్, అలాగని అన్ని ఒక కిందకు రావు వేరువేరుగా టెండర్లు వేసుకోవాల్సి ఉంటుంది. ఈ కారణంగా ఎక్కువ బడ్జెట్ వేస్తారు. ఏం చేయాలన్నా సరే సమయంతో కూడుకున్న పని, అదే మొత్తం ఒకరికే అప్పచెప్తే వాళ్లే అన్ని చూసుకుంటారు. పనులు వెంట వెంటనే చేసేస్తారు. అలా సమయం కూడా వృధా కాదు డబ్బు కూడా వృధా అవ్వదు, ప్రైవేట్ కి అప్ప చెప్పడం వల్ల ప్రజలపై అసలు భారం పడదు, ఇక జీవీఎంసీకే నిధులు మిగిలే అవకాశం ఉంటుంది. ఒకవేళ ప్రైవేట్ వాళ్ళ ఏదైనా తేడా చేస్తే వారిని బ్లాక్లిస్టులో పెట్టడం జరుగుతుందని చెప్పడం జరుగుతుంది.

### కేరళ, రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో ఈ విధానం ఉంది – విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధానంలో రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. గత ప్రభుత్వంలో కేవలం రియల్ ఎస్టేట్ దారులు మేలు చెయ్యడానికి రోడ్లు వేశారు. సముద్రంలో అలలు సైతం కనిపించే విధంగా బీచ్లో లైట్స్ వేస్తున్నాం. మున్సిపల్ శాఖ మంత్రి అలాగే సి ఎం చంద్రబాబు సహకారంతో విశాఖ అభివృద్ధి అవుతోంది. పదేళ్ళు రోడ్లు అభివృద్ధి చేసే విధానంతో ముందుకు వెళ్తున్నాం. బిఆర్టిఎస్ రోడ్లు జాతీయ రహదారికి అనుసంధానం చేస్తున్నాం. గూగుల్, పెద్ద పెద్ద కంపెనీ లు విశాఖ వస్తున్నాయి.. విశాఖ కు ఒక రింగ్ రోడ్ అవసరమని మేయర్ వెల్లడించారు. నగరంలోని 88 కిలోమీటర్లు ప్రధాన రహదారులను పీపీపీ కింద పదేళ్లపాటు నిర్వహణ ప్రైవేటు సంస్థకు అప్పగించడం జరిగిందని, కేరళ, రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో ఈ విధానం ఉందని, కేవలం రోడ్డు నిర్మాణంలో నాణ్యత ఉండేందుకే ఈ విధానం అమలు చేస్తున్నామని, కాంట్రాక్టర్‌కు ఒకేసారి బిల్లు ఇవ్వకుండా విడతల వారీగా పదేళ్లపాటు చెల్లిస్తామని, దీనివల్ల రోడ్డు దెబ్బతింటే బిల్లు నిలుపుదల చేస్తారనే భయంతో కాంట్రాక్టర్ నాణ్యతాలోపం లేకుండా రోడ్డునిర్మాణం చేస్తారని వివరించారు.

## విశాఖలో 6 న భారత్ - సౌత్ ఆఫ్రికా మధ్య వన్డే మ్యాచ్

**మధురవాడ : నవంబర్ 22: మేజర్‌న్యూస్:** విశాఖ నగరం మరోసారి అంతర్జాతీయ క్రికెట్ సంబరానికి సిద్ధం కాబోతుంది. డిసెంబర్ 6వ తేదీన విశాఖ వేదికగా భారత్- సౌత్ ఆఫ్రికా జట్ల మధ్య వన్డే మ్యాచ్ జరగనుంది. ఈ మేరకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మ్యాచ్ కు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. విశాఖలోని మధురవాడ ఏ సి ఏ – వి డి సి ఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో డిసెంబర్ 6న ఈ మ్యాచ్ జరగనుంది. అభిమానులకు అత్యుత్తమ సౌకర్యాలు అందించేందుకు ఏసీఏ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈనెల 28న సుమారు 22,000 టికెట్లు అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. జొమాటో యాప్ ద్వారా టిక్కెట్లను విక్రయించనున్నారు. రూ. 1200,2000,2500,3000,3500,4000,5000,10000,15000, 18000 టికెట్లు అందుబాటులో ఉన్నాయి. ఇరు జట్లు డిసెంబర్ 4న విశాఖ చేరుకుంటాయి. డిసెంబర్ 5న ప్రాక్టీస్ సెషన్ ఉంటుంది. ఆరవ తేదీన మ్యాచ్ నిర్వహణ ఉంటుంది.




అభిమానులు మ్యాచ్ నిర్వహణ ముందుగా స్టేడియానికి చేరుకోవాలని, మార్గదర్శకాలను పాటించాలని ఏ సి ఏ ప్రతినిధులు తెలియజేస్తున్నారు. "ముందు వచ్చిన వారికి ముందు" అనే విధానంలో ఉచిత సీటింగ్‌గా ఉంటుందని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కెసినేని శివనాథ్ మాట్లాడుతూ భారత్- దక్షిణాఫ్రికా జట్లను విశాఖపట్నం నగరంలో ఆహ్వానించడం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు గర్వకారణమని అన్నారు. ఆట మైదానంలోనూ, మైదానం వెలుపలనూ ప్రపంచ స్థాయి అనుభవాన్ని అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. 22,000 టికెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జట్లు డిసెంబర్ 4న చేరి 5న ప్రాక్టీస్ సెషన్ నిర్వహించనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు విచ్చేసి ఈ క్రికెట్ పండుగలో పాల్గొని మరపురాని పోటీని వీక్షించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సనా సతీష్ బాబు మాట్లాడుతూ ఏ సి ఏ ఆపరేషన్స్ బృందం పిచ్, స్టేడియం సిద్ధత, భద్రత, అతిథ్యము, టికెటింగ్ మొదలైన అన్ని విభాగాల్లో చిత్తశుద్ధి, నిపుణతతో పనిచేస్తోందని తెలిపారు. అభిమానులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుని, ప్రవేశ మార్గదర్శకాలను పాటించి, విశాఖపట్నంలో సురక్షితమైన, ఆనందదాయకమైన, గుర్తుండిపోయే క్రికెట్ అనుభవాన్ని పొందాలని మనవి చేస్తున్నామని చెప్పారు.

# నాన్ జుడీషియల్ స్టాంపుల పేరిట దోపిడీ..!

- ఇదే మండలంలో పోస్టల్ శాఖలో ఉద్యోగం
- తమకు సంబంధం లేదంటున్న సాలూరు సబ్ రిజిస్ట్రార్
- దర్యాప్తు సాగిస్తామంటున్న పోస్టల్ సూపరింటెండెంట్

**మక్కువ, నవంబర్ 23, మేజర్‌న్యూస్:** పోస్టల్ శాఖలో ఉద్యోగం చేస్తూ పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ సెంటర్ పేరిట నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంప్స్ సరఫరా చేస్తూ వినియోగదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న ఓ కంప్యూటర్ సెంటర్ నిర్వాహకుని వ్యవహారం వెలుగు చూసింది. మక్కువలో ఓ... కంప్యూటర్ పేరట జారీ చేస్తున్న 50 రూపాయలు విలువ చేసే నాన్ జ్యూడిషల్ ఈ స్టాంపు కావాలంటే.? అదనంగా మరో 50 రూపాయలు అంటే.? 50 రూపాయలు స్టాంపు కావాలంటే వంద రూపాయలు సమర్పించుకోవల్సి వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. వినియోగదారుని అవసరాన్ని బట్టి , స్టాంపుల కోసం వెళ్లిన వారి నుండి నిర్వాహకుడు అదనపు వసూలు చేపడుతున్నట్టు ఆరోపణల బలంగా ఉన్నాయి. శుక్రవారం నాడు మండలంలో చెముడు గ్రామానికి చెందిన కరణం మహేశ్వరరావు పేరట 50 రూపాయలు నాన్ జ్యూడిషియల్ స్టాంప్ కొరకు తమ సమీప బంధువు మక్కువ మండల కేంద్రంలో గల ఓ కంప్యూటర్ నిర్వాహకుని సంప్రదించగా , 50 రూపాయలు విలువ చేసే స్టాంపుకు , మరో 50 రూపాయల అదనంగా మొత్తం వంద రూపాయలు ముక్కు పిండి వసూలు చేశారని సదర వ్యక్తి ఆరోపిస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే.? తాను అందరి వద్ద ఇలాగే తీసుకుంటున్నాను. నీకు నచ్చితే తీసుకో.! లేకపోతే వెళ్ళిపో.! నేను అడిగినంత ఇవ్వకపోతే , నీకు అసలు స్టాంపు కూడా ఇవ్వనని కరాకండిగా చెప్పి , నా వద్ద నుండి 50 రూపాయల స్టాంపుకు , వంద రూపాయలు వసూలు చేశారని కరణం మల్లేశ్వరరావు బంధువు తెలిపారు. తామిచ్చిన నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పై మధు మక్కువ పేరుతో ఐడి నెంబర్ వేసి రౌండ్ సీల్ వేసి ఉన్నారని వారు తెలిపారు. అంతేగాక మండల కేంద్రానికి చెందిన మరో వ్యక్తి నుండి వంద రూపాయలు స్టాంపు కు ఏకంగా 500 రూపాయలు తీసుకున్నట్టు చెప్పడంతో ఆడియో రికార్డింగ్ లు చేయడం జరిగింది. ఈ వ్యక్తి నుండి అదనం డబ్బులు చెల్లించి నాన్ జ్యుడీషియల్ స్టాంపులు తీసుకున్నవారిలో తోటవలస , కోన తదితర మండలంలో అనేక గ్రామాల్లో బాధితులు ఉన్నట్టు వారు తెలిపిన దాన్నిబట్టి తెలుస్తుంది. నాన్ జ్యూడిషల్ స్టాంపులు విక్రయించడం ద్వారా కొంత పర్సంటేజ్ ఆ శాఖ ద్వారా నిర్వహకునికి వస్తుంది. అవి చాలక, ఏదో ప్రజా


INDIA NON JUDICIAL
Government of Andhra Pradesh
e-Stamp
0024622656

సేవ చేస్తున్నట్టు.. ఎక్కడా లేని విధంగా మక్కువ మండల కేంద్రంలో ఓ కంప్యూటర్ నిర్వాహకుడు తమ కుటుంబ సభ్యుల పేరట నిర్వహిస్తున్న మీ సేవలో ఏకంగా 50 రూపాయలు అదనంగా తీసుకోసుకొని నాన్ జ్యూడిషల్ స్టాంపులు జారీ చేయడం విశేషం.! సదరు వ్యక్తి జారీ చేసిన నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంపులపై దర్యాప్తు నిర్వహిస్తే.? అదనపు వసూళ్ల వెలుగు చూడగలవని పలువురు కోరుతున్నారు. సదరు వ్యక్త ఇదే మండలంలో పోస్టల్ శాఖలో కూడా పనిచేస్తున్నారు. ఈయన మండల కేంద్రమైన మక్కువలో తమ కంప్యూటర్స్ పేరట ఈ స్టాంపులు జారీ చేయడం , స్టాంపులు పై ముద్రలు వేయడం గమనార్హం. దీనిపై దర్యాప్తు సాగిస్తున్నామని పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ బాబురావు తెలిపారు. నాన్ జ్యుడీషియల్ ఈ స్టాంపులు జారిపేట అదనపు వసూళ్ల పై తమకు ఏ విధమైన సంబంధం లేదని సాలూరు సబ్ రిజిస్టర్ నాగరాజు తెలపడం విశేషం.! ఏది ఏమైనా.. మక్కువలో నాన్ జ్యూడిషియల్ ఈ స్టాంపులు జారీపేట సగానికి సగం అదనపు వసూళ్ల పై దర్యాప్తు నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# 36 స్థానంలో ఏపీ పోలీసు ర్యాంక్..!

- ప్రజల రక్షణ కోసం పయోగపడని పోలీసింగ్
- అరాచకాలు,అక్రమ కేసులు,అడ్డగోలు అరెస్టులకు అడ్రస్ గా పోలీస్ వ్యవస్థ
- పోలీస్ శాఖను అవినీతి అడ్రస్ గా మార్చిన కూటమి ప్రభుత్వం
- కేంద్ర హెూంశాఖ నివేదికలలో బయటపడ్డ ఏపీ పోలీసు పనితీరు

విశాఖ సిటీ :నవంబర్ 22: మేజర్‌న్యూస్: చంద్రబాబు పాలనలో ఏపీ పోలీస్ వ్యవస్థ పూర్తిగా దిగజారిందని, రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం బదులు రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని వైయస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాని ఫలితమే ఏపీ పోలీసుల పనితీరు దేశంలో అట్టడుగు స్థాయికి పడిపోయిందని మండిపడ్డారు. చివరకు బీహార్ వంటి రాష్ట్రాల కంటే వెనుకబడి... అత్యంత దారుణంగా 36వ స్థానానికి దిగజారడం.. ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తేల్చి చెప్పారు. విశాఖపట్నం వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ గా మారి ప్రజల రక్షణ కోసం ఉపయోగపడాల్సిన పోలీసింగ్,అరాచకాలు, అక్రమ కేసులు, అడ్డగోలు అరెస్టులకు అడ్రస్ గా మారిందని ఆక్షేపించారు. ప్రజల రక్షణలో విఫలమైన సీఎం చంద్రబాబు, హెూంమంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



### కూటమి పాలనలో క్షీణించిన శాంతిభద్రతలు...

కూటమి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. చంద్రబాబు ప్రభుత్వంలో మహిళలతో పాటు ఏ వర్గాల వారికీ రక్షణ లేకుండా పోయింది. పోలీస్ వ్యవస్థ మొత్తం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తోంది. ఫలితంగా బీఎన్ ఎస్ ఎస్ చట్టాల పనితీరు, అమలుపై కేంద్రం విడుదల చేసిన నివేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అట్టడుగు స్థానంలో నిలబడ్డమే ఇందుకు నిదర్శనం. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పనితీరు, ఆయా రాష్ట్రాలలో పోలీసుల వ్యవస్థ అనుసరిస్తున్న విధం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 36వ స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటి కన్నా చివరిస్థానం వచ్చింది. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు పాలనలో పోలీస్ వ్యవస్థ అత్యంత దారుణంగా దిగజారిపోయింది. ఇది నిజంగా సిగ్గుచేటు. 100కు 16.70 పాయింట్లుతో మన రాష్ట్రం చిట్టచివర నిలిచింది. అంత దారుణంగా పోలీస్ వ్యవస్థను నిలదీశారు. శాంతిభద్రతలు శాఖను పర్యవేక్షించే సీఎం చంద్రబాబు, హెూం మంత్రి అనిత, షాడో సీఎం లోకేష్ ముగ్గురూ అట్రా ప్లాప్ అయ్యారు.రాష్ట్ర ప్రజలు వాస్తవాలను అర్ధం చేసుకున్నారు.

### అన్ని రంగాల్లో అట్టడుగున ఏపీ పోలీస్...

గతంలో ఐపీసీ, సీఆర్ పీసీ చట్టాలుండేవి వాటి స్థానంలో భారతీయ నాగరికా సురక్ష సంహిత చట్టాలు(బీఎస్ ఎస్ ఎస్ ), భారతీయ న్యాయ సంహితా చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. కూటమి ప్రభుత్వంలో ఉన్న డమ్మీ ముఖ్యమంత్రి, డమ్మీ హెూంమంత్రిల అసమర్థ పాలనే వల్లే ఈ చట్టాలు అమల్లో దారుణంగా విఫలమైంది. పోలీసు వ్యవస్థను అరాచకాలు, అక్రమ కేసులు పెట్టడానికి, అడ్డగోలు అరెస్టులకు, అవినీతి అడ్రస్ గా కూటమి ప్రభుత్వం మార్చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప.. అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు. ప్రతిపక్ష నాయకుల మీదా, పోలీసుల మీద అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు ప్రజలను వేధించడానికీ పోలీసులు ఉపయోగించుకుంటున్నారు తప్ప... ప్రజల రక్షణ కోసం ఉపయోగించని పరిస్థితి ఈ నివేదిక ద్వారా రాష్ట్ర ప్రజలకు అర్ధం అయింది. కేంద్ర ప్రభుత్వ నివేదిక ద్వారా సమాచార సాంకేతిక రంగంలో 25 పాయింట్లకు గానూ మన రాష్ట్రం సాధించిన పాయింట్లు 0 ఇక ఇంటిగ్రేషన్(సమన్వయం)లో 10 పాయింట్లకు గానూ అందులో 0 పాయింట్లు రాగా,ఆపరేషన్ ఎఫిషియన్సీలో పోలీస్ శాఖలో 45 పాయింట్లకు గానూ 7.93 పాయింట్లు, పాలనా సంస్కరణల్లో 20 పాయింట్లుకు గానూ.. .8.77, ఇలా మొత్తం 100 పాయింట్లకు 16.70 పాయింట్లు మాత్రమే తెచ్చుకున్న స్థాయికి దిగజారిపోయిన ఈ పోలీసు వ్యవస్థను చూసి కూటమి నాయకులంతా సిగ్గుతో తలదించుకోవాలన్నారు.

### వైయస్.జగన్ హయాంలో తలెత్తుకునేలా ఏపీ పోలీస్...

వైయస్.జగన్ ప్రభుత్వంలో పోలీసులు గర్వంగా తలెత్తుకుని తిరిగేలా పరిపాలించారు. ఒకే ఏడాది 85 అవార్డులు తెచ్చుకుని నాడు దేశంలోనే అత్యున్నత స్థాయిలో ఉన్న మన రాష్ట్ర పోలీసులు ఇవాళ కేంద్రహెూంశాఖ నివేదికలో 36 వ స్థానం అంటే అట్టడుగు స్థానానికి దిగజారింది. చిన్న, చిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కంటే కూడా వెనుకబడ్డామంటే మన రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అర్థం చేసుకోవచ్చు. వైయస్.జగన్ హయాంలో ఏపీ పోలీసులు పక్క రాష్ట్రాలకు వెళ్తే తలెత్తుకుని సెల్యూట్ చేయించుకునే పరిస్థితి నుంచి నేడు.. తలదించుకునే స్థితిని కూటమి ప్రభుత్వం నేతలు కల్పించారు. ఫెయిల్యూర్ సీఎం, ఫెయిల్యూర్ హెూం మంత్రి వల్లే ఈ దుస్థితి వచ్చిందని చంద్రబాబు సర్కార్ పై ఎమ్మెల్సీ వరద కల్యాణి సంచలన వ్యాఖ్యలు చేశారు.

### రక్షక భటులును భక్షక భటులుగా మార్చిన బాబు పాలన..

కేంద్ర ప్రభుత్వ నివేదికలో 72.03 శాతంతో అస్సాం మొదటిస్థానంలో నిలబడగా, హర్యానా 62.70 పాయింట్లతో రెండో స్థానంలోనూ, 60.87 శాతంతో సిక్కిం మూడో స్థానంలోనూ, జమ్మూ కాశ్మీర్ 59 శాతంతో నాలుగోస్థానం సాధించగా చివరకు 47.92 శాతంతో బీహార్ లాంటి రాష్ట్రం కూడా 15 వ స్థానం సాధించగా... 45 పాయింట్లతో మణిపూర్ 21 స్థానంలో ఉండగా.. ఆంధ్రప్రదేశ్ మాత్రం 16.70 పాయింట్లతో అట్టడుగు స్థాయికి దిగజారిపోవడం సిగ్గుచేటు. సమాజంలో తల్లి తర్వాత తప్పులను సరిదిద్దే అవకాశం పోలీసులకు మాత్రమే ఉంటుంది. అలాంటి పోలీసులతోనే కూటమి ప్రభుత్వం తప్పులు చేయిస్తోంది. గతంలో వైయస్.జగన్ హయాంలో ఏ పోలీసులు ఉన్నారో.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోనూ అదే పోలీసులు ఉన్నారు. కానీ చంద్రబాబు అసమర్థ పాలన వల్లే ఈ పోలీసులు తమ విధినిర్వహణలో విఫలమయ్యారు. ఈ ప్రభుత్వం రక్షక భటులను భక్షక భటులుగా మార్చేశారన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- కార్మిక చట్టాలను కాపాడాలి
- మధురవాడ జోన్ సిఐటీయు నేతలు డిమాండ్

**మధురవాడ: నవంబర్ 22: మేజర్‌న్యూస్:** కార్మికులను కట్టు బానిసలుగా చేసి, కార్పొరేట్ యజమానులకు ప్రయోజనాలు చేకూర్చేందుకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. కార్మిక సంఘాల ఐక్య వేదికలు మేధావులు కార్మిక, శ్రామిక వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. లేబర్ కోడ్స్ ను శుక్రవారం నుండి అమలులోకి తీసుకొచ్చిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ శనివారం మధురవాడ జోనల్ కార్యాలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ అధ్యక్షులు డి అప్పలరాజు మాట్లాడుతూ కార్మిక వర్గానికి సామాన్య ప్రజానీకానికి తీవ్ర హాని చేసే లేబర్ కోడ్స్ ను దేశ ప్రజలు అందరూ వ్యతిరేకించాలని కోరారు. అనేక త్యాగాలు చేసి నిర్బంధాలను అనుభవించి ప్రాణాలర్పించి కార్మికులు సాధించుకున్న ఈ చట్టాలు లేకపోతే పోరాడే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రంలో



కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం చేసిందని గుర్తు చేశారు. ఇదంతా కార్మిక వర్గాన్ని మరింత కష్టాల పాలు చేయడానికి చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. చట్టాలను కాపాడుకునే పోరాటంలో ప్రజలు అందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ నాయకులు ఎస్ రామప్పడు, సిహెచ్ శేషుబాబు, బి నర్సింగరావు, టి జాన్,బాలకృష్ణ, రమణ, లక్ష్మి, కే అచ్చియ్యమ్మ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల నిత్య అన్నదానం

- శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప శబరి పీఠం ఆధ్వర్యంలో..



**ఆరిలోవ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు, సంజయ్ గాంధీ కాలనీ, శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం అయ్యప్ప స్వామి, భవాని భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు పాల్గొని అయ్యప్ప స్వామి భక్తులకు ఆయన చేతుల మీదగా వడ్డించారు. హరిహర పుత్ర అయ్యప్ప స్వామి శబరి పీఠం స్వాములు మాట్లాడుతూ తేదీ 24 న సోమవారం రాత్రి 7 నుంచి శ్రీ పోలమాంబ ఆలయం వద్ద అంబలం పూజ నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెల 18 నుంచి ప్రారంభించిన నిత్య అన్నదానం ఈనెల 27 తో ముగిస్తుందని, 30 న ఇడు ముడులతో అయ్యప్ప స్వామి కొండకు బయలుదేరి వెళ్తామని గురు స్వాములు సీతారాం స్వామి, కోడి బోయిన అప్పలరాజు స్వామి, బోని దిలీ స్వామి, రాపాల గోవింద్ స్వామి, కృష్ణ స్వామి, శివకుమార్ స్వామి తెలిపారు.

## 10వ వార్డు యువజన విభాగం అధ్యక్షుడు గా కంటుబోతు తులసీ



**ఆరిలోవ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జాతీయ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ పార్టీ 10వ వార్డు నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కె. కె. రాజు నగర కార్యాలయంలో ప్రకటించారు. ఈ కమిటీలో యువజన విభాగం అధ్యక్షుడుగా కంటుబోతు తులసీరామ్ ను నియమించినట్లు నియమితులు జారీ చేశారు. ఈ సందర్భంగా తులసీ రామ్ మాట్లాడుతూ 10వ వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 10వ వార్డు విజయంలో కీలక పాత్ర పోషిస్తానని అన్నారు. అలాగే నాపై నమ్మకం ఉంచి నాకు ఈ స్థానం కల్పించిన పార్టీ జిల్లా అధ్యక్షులు కె. కె.రాజు కు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు కు ధన్యవాదాలు తెలిపారు.

## వృక్ష శాస్త్ర విభాగంలో జాతీయ వర్క్ షాప్



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 16, 17 తేదీలలో జాతీయ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు. ఈ వర్క్ షాప్ కు సంబంధించిన పోస్టర్ ను ఏయు ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ ఈరోజు విడుదల చేశారు. పర్యావరణ- అటవీ- క్లైమేట్ చేంజ్ మంత్రిత్వ శాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ రెండు రోజుల వర్క్ షాప్ కు సహకారం అందిస్తున్నాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రీజర్వింగ్ ద ప్లానెట్స్ గ్రీన్ హెరిటేజ్- ద రోల్ ఆఫ్ ప్లాంట్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్ అనే అంశంపై ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. పీజీ విద్యార్థులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు, ఆచార్యులు ఈ వర్క్ షాప్ లో పాల్గొనవచ్చు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం వి ఆర్ రాజు, విభాగాధిపతి ఆచార్య డి. సంధ్యా దీపిక, వర్క్ షాప్ సమన్వయకర్త ఆచార్య ఎస్.బి పడాల్, విభాగ ఆచార్యులు ఆచార్య పి.కె రత్నకుమార్, డాక్టర్ పి. బలరామ స్వామి యాదవ్, డాక్టర్ ఎస్ వి వి ఎన్ దొర, డాక్టర్ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.




## పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**నెల్లిమర్ల, నవంబరు 22, మేజర్ న్యూస్ :** పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి సూచించారు. నెల్లిమర్ల మండలంలోని సతివాడలో పత్తి రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రాజాం, రామభద్రపురంలో ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పత్తి క్వింటాల్ కు రూ.8110 చెల్లిస్తారని చెప్పారు. రైతులు మధ్యవర్తులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాలలోనే పత్తిని విక్రయించాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తుఫాన్‌పై మరోసారి అన్నదాతల ఆందోళన



**పూసపాటి రేగ, నవంబరు 22, మేజర్ న్యూస్ :** మరోసారి తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండలంలో ఉన్న వరి క్షేత్రాలలో పంటలు కోత దశకు రావడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. గత పక్షం రోజుల కిందట తుఫాను నుంచి ఉపశమనం పొందిన రైతులు చాలావరకు వారి కోతలను కోసి గాలి దిబ్బలను పెట్టుకున్నారు.

అయితే 70 శాతం పంటలు కోత దశలో ఉండడంతో రైతులు వరి కోతలను కోసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో మరో మారు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతుల్లో గూగుల్లో నెలకొన్నది. శనివారం నుంచే వాతావరణంలో మార్పులు రావడం మబ్బులు అలముకోవడంతోపాటు వాతావరణ పరిస్థితులు కూడా భిన్నంగా ఉండడంతో చేతికందాల్సిన వరి పంటలు ఏమవుతాయోనన్న దిగులు రైతుల్లో నెలకొంది. వరి పంటలు కోత దశలో ఉన్నప్పటికీ తుఫాన్ కారణంగా వరి కోతలను రైతులు వాయిదా వేస్తున్నారు. అయితే తుఫాను మరోసారి కొన్నేర్ర చేస్తే తమ పంటలు బూడిదలో పోసిన పన్నీరేనన్న ఆందోళన రైతుల్లో వ్యక్తం అవుతుంది. వేలల్లో పెట్టిన పెట్టుబడి తుఫాన్ కారణంగా పంటలు చేతికి రాకపోతే బూడిదలో పోసిన పన్నీరే నన్న నిరాశ రైతుల్లో వ్యక్తమవుతోంది.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే కార్తీక వనమహోత్సవం

**విజయనగరం టౌన్, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** ప్రజావాణిని నిర్భయంగా వెలుగెత్తి చాటే పవిత్ర వృత్తి పాత్రికేయానిదేనని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్తీక వనమహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.





ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య విలేకరుల వృత్తి ధర్మాన్ని ప్రతిబింబించే అక్షర రూపాన్ని రూపొందించి, స్వీయ రూపకల్పనలో గీతాన్ని రచించి పాత్రికేయులకు అంకితం చేశారు. పాత్రికేయుల వృత్తిని కీర్తించే ఈ గీతం సభలో పాల్గొన్నవారిని అలరించింది. తదనంతరం ఏపీయూడబ్ల్యూజే సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని కమిషనర్ ఉచిత రీతిన సత్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజహితాన్ని కోరే పాత్రికేయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్న విలేకరులు సమాజానికి వారధిగా నిలుస్తున్నారని ఆయన అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని కాలానుగుణ మార్పులతో చురుకుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాత్రికేయుల సంక్షేమ సంఘం ఏర్పాటైన సందర్భంగా పదివేల రూపాయల నగదును అందజేయనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. జర్నలిస్టుల సేవలలో చొరవ చూపడం ఆహ్వానించదగ్గ పరిణామమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఏడీ గోవిందరావు మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు దిమిలి అచ్యుతరావు, శివప్రసాద్, సురేష్, మహా పాత్రో, పంచాది అప్పారావు, దేవిడ్, నర్సింగ్ రావు, ఎం.ఎస్.ఎన్.రాజు, శర్మ, రాధాకృష్ణ, గాంధీ, యుగంధర్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే గ్రామ సభలను నిర్వహించిన ఎమ్మార్వో




**మెరకముడిదాం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** రీ సర్వేలో భాగంగా మండల రెవెన్యూ అధికారిని ఆకుల సులోచనారాణి గేదెల మర్రివలస పంచాయితీ, శివందరవలస చినబంటుపల్లి గ్రామాల్లో రెవెన్యూ రీసర్వే గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ సభలు అనంతరం రెండు గ్రామాల రెవెన్యూ గ్రామాల్లో రైతులు, రెవిన్యూ సిబ్బందితో కలిసి ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారిని సులోచనారాణి, గాదెలమర్రివలస, చినబంటుపల్లి గ్రామ సర్వేయర్లు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

## 26 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు



**బాడంగి, నవంబర్ 22 (మేజర్ న్యూస్) :** మండలంలోని విద్యార్థుల ఆధార్ వివరాల సవరణల కోసం ప్రభుత్వం ఆదేశాల మేరకు బాడంగిలో ఈనెల 17 నుంచి 26 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలను నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎస్.రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా శనివారం మండల కేంద్ర సచివాలయంలో నిర్వహించిన ఆధార్ క్యాంపులో 22 మంది విద్యార్థులు తమ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకున్నారు. శిబిర నిర్వహణను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందించారు. ఈనెల 23, 24 తేదీన స్థానిక రెసిడెన్షియల్ స్కూల్‌లో, అనంతరం నాలుగు రోజులపాటు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో శిబిరాలు కొనసాగనున్నాయని ఎంపీడీవో పేర్కొన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. ధనుంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు దుకాణాలను నిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు



**పూసపాటిరేగ, నవంబరు 22, మేజర్ న్యూస్ :** పూసపాటి రేగ మండలంలోని గొలుసు దుకాణాలు నిర్వహించే పట్టుబడిన వారికి బైండోవర్ కేసులను నమోదు చేసినట్లు ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ తెలిపారు. అనుమతులు లేని గొలుసు దుకాణాలు నిర్వహించి కేసులో నమోదైన వారు, అలాగే అనుమానిత వ్యక్తులను కూడా గుర్తించి వారిపై బైండోవర్ కేసులను తాసిల్దార్ ఎన్వి రమణ సమక్షంలో శనివారం హాజరపరిచి విచారించి బైండోవర్ కేసులను అండర్ సెక్షన్ 128 ప్రకారం నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బైండోర్ కేసుల ప్రకారం చట్టాన్ని ఉల్లంఘించిన వారికి ఒక ఏడాది జైలు శిక్ష లేక లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని సీఐ రవికుమార్ స్పష్టం చేశారు.

## ఉపాధి పనుల్లో వేతనదారుల సంఖ్య పెంచాలి



**రామభద్రపురం, నవంబరు 22 (మేజర్ న్యూస్) :** మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనుల్లో వేతనదారుల సంఖ్య పెంచాలని ఎంపీడీవో రత్నం కోరారు. నాయుడువలసలో జర ఎగుతున్న ఉపాధి పనులు మస్తర్లను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం పెంచేందుకు మొక్కల పెంపకం విరివిగా చేపట్టాలని సూచించారు.

అలాగే మస్తర్లలో లోపాలు నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సచివాలయంలో గ్రామసభ నిర్వహించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రావ ఎంలో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రీవెన్స్ పరిష్కరించడంలో సచివాలయ ఉద్యోగులు ముందంజలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి పథకం సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సాహిత్యానికి పుట్టినిల్లు విజయనగరం

**– సెంచూరియన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు**



**నెల్లిమర్ల, డిసెంబరు 22, మేజర్ న్యూస్ :** విజయనగరం సాహిత్యానికి పుట్టినిల్లు అని ఇక్కడ మహాకవి గురజాడ వంటి మహానుబావులు పుట్టారని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్ రావు కొనియాడారు. 1904 లో సాహిత్యంలో నోబుల్ బహుమతి పొందిన స్పెయిన్ రచయిత జోస్ ఎచేగరే రాసిన నాటకాన్ని ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్ తెలుగులో 'ఏ దేశమేగినా–అనే పేరుతో అనువదించారు.

శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డి.ఎన్.రావు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల కిందట భారత్‌లో ఉన్న పరిస్థితులు స్పెయిన్ లో కూడా ప్రతిబింభించేవన్నారు. స్పెయిన్ సంస్కృతి, భారతీయ సంస్కృతికి దగ్గరగా ఉంటుందన్నారు. నేటికి భారత్ లో గొండ్లు జాతికి చెందిన వారిలో కన్యాశుల్కం అమల్లో ఉందన్నారు. ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ స్పానిష్ భాషలో నోబెల్ బహుమతి గెలుచుకున్న నాటకాన్ని తెలుగులోకి అనువదించడం గర్వకారణమన్నారు. సంఘసేవలో కూడా వెంకట్ ప్రసాద్ ముందుండటం గొప్ప విషయమని కొనియాడారు. ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, జపనీస్, ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండటం గొప్ప విషయమన్నారు. ఆరు భాషల్లో 60 పుస్తకాలు రాయడం సాహిత్యంలో ఆయన ప్రావీణ్యానికి నిదర్శనమని చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత పూలబాల వెంకట్ ప్రసాద్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రచయిత రాజశేఖర్ వ్యవహరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ నిధులతో ఆంబులెన్స్ కొనుగోలు

**– ఆంబులెన్స్ ప్రజా సేవకు అంకితం**

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం, నవంబరు 22, మేజర్‌న్యూస్:** కొత్తగా కొనుగోలు చేసిన ఆంబులెన్స్ ను ప్రజా సేవకు అంకితం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో కొత్త ఆంబులెన్స్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుతం రెడ్ క్రాస్ లో ఉన్న ఆంబులెన్స్ పాడవటాన్ని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జగన్మోహనరావు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే ఆంబులెన్స్ తన నిధులతో కొనుగోలు చేసి ఇస్తామని చెప్పి వెంటనే 19.54 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసి కొత్త ఆంబులెన్స్ కొనుగోలు చేసినట్లు వివరించారు. అనంతరం కొబ్బరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ మేరీకేథరీన్, రెడ్ క్రాస్ సొసైటీ



జిల్లా అధ్యక్షులు పి. జగన్మోహన్ రావు, ఎంసి సభ్యులు కనుగుల దుర్గా శ్రీనివాసరావు, వైకుంఠరావు, సత్యనారాయణ, రమణ సతీష్, పి. చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలను జరపాలి

**– సిపిఐ(ఎం ఎల్)న్యూడెమోక్రసీ డిమాండ్**

**– మల్రిపాడులో శ్రీకాకుళ అమర వీరులకు ఘన నివాళి**



**పలాస, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే శాంతి చర్చలు జరపాలని, బూటకపు ఎన్ కౌంటర్లను ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం మల్రిపాడు గ్రామంలో శ్రీకాకుళ అమర వీరుల స్మారక స్తూపం వద్ద న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన అమరవీరుల స్మారక సభను నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేషు, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకులు జోగి కోదండరావు, ప్రజా కళామండలి నాయకులు కొర్రాయి నీలకంఠం, లిబరేషన్ నాయకులు వంకల అప్పయ్య, ఏఐకేఎంఎస్ నాయకులు గౌరకల బాలకృష్ణ , ఐ ఎఫ్ టి యూ నాయకులు వీరాస్వామి, యస్.కృష్ణవేణి , పి ఓ డబ్ల్యు నాయకులు పి. కుసుమ , బి. ఈశ్వరమ్మ, పీవైయల్ నాయకులు సార జగన్ లు మాట్లాడుతూ.. అటవీ సంపదను బడా కార్పొరేట్లకు అప్పగించడానికి ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చారనీ ఆరోపించారు. దేశంలో 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు ముక్త్ భారత్ సాధిస్తామని ప్రకటిస్తున్నారనీ,జనవరి నుండి 11 నెలల కాలంలో సుమారు 800 మందిని ఎన్ కౌంటర్ పేరుతో కాల్చి చంపారని ఆందోళన వ్యక్తం చేశారు. బూటకపు ఎన్ కౌంటర్ల పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ 21,22 తేదీల్లో నిరసన కార్యక్రమాలను ప్రకటించిందని మావోయిస్టులపై దమనకాండను ఆపాలని,శాంతి చర్చలను జరపాలనే డిమాండ్ లతో దేశ వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చిందని గుర్తు చేశారు. సభ ప్రారంభానికి ముందు అరుణ పతాకాన్ని ప్రకాష్ ఎగరవేశారు. అమరుల స్మరిస్తూ రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ సభలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు సొర్ర రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**మెలియాపుట్టి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమమే కూటని ప్రభుత్వ ధ్యేయమని కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలంలోని జోడూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ. మెలియాపుట్టీ మండలంలో 21 రైతు సేవ కేంద్రాలకు గాను 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనట్లు తెలిపారు. పిఎసిఎస్...9 కేంద్రాలు, ఎఫ్ పి ఓ ఎస్..4,డీసీఎంఎస్.1, జిసిసి ద్వారా రెండు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు %=o% 2,369/- రూపాయలు ఉన్నదని తెలియజేశారు. మద్దతు ధరతో పాటుగా గోనె సంచులు,హమాలీ చార్జీలు, రవాణా చార్జీలు కూడా ప్రభుత్వం రైతుకు చెల్లిస్తుందని తెలిపారు. పారదర్శకంగా రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తెలియజేశారు. దాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది రైతుల వద్ద ధాన్యాలు సేకరించి పరీక్షలు జరిపి తదు అనుగుణంగా ట్రక్ షీట్స్ జనరేట్ చేసి మిల్లులకు పంపిస్తారని తెలిపారు. రైతులకు ధాన్యము డబ్బులు 24 నుంచి 48 గంటల్లో అకౌంటుకు జమ అవుతుందని తెలిపారు .ఈ అవకాశాన్ని రైతు సోదరులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి .పాపారావు మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు, సివిల్ సప్లై డిటి కుమారి ,మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకట్రావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి బైరసింగి దినకర్ రావు, గౌడ్ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, తెలుగుదేశం మండల నాయకులు బసవ పరమేశ్వర రెడ్డి, మజ్జి పోలి నాయుడు, వసంతరావు, శ్రీనివాసరావు, పోలినాయుడు, సోమేశ్వర రావు, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

**సరుబుజ్జిలి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళంరోడ్డు (ఆమదాలవలస) రైల్వే స్టేషన్ సమీపంలో తాండ్రసి మెట్ట వద్ద రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జిఆర్పి ఎస్ఐ ఎం.మధుసూదనరావు శనివారం తెలిపారు. మృతుని వయస్సు సుమారు 40 సంవత్సరాలు కలిగి నల్లని దుస్తులు ధరించినట్లు చెప్పారు. రైలు నుంచి జారి పడటంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించినట్లు చెప్పారు. ఆచూకీ తెలిసినవారు 9493474582 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.






## దాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో నగదు జమ చేస్తాం

**– వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**





**కోటబొమ్మాళి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో దాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం స్థానిక ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ ఆహ్మద్ ఖాన్ తో కలిసి ఆయన ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం లక్ష్యంగా 406 ధాన్యపు కొనుగోలు కేంద్రాలు ద్వారా 264 రైస్ మిల్లులకు అందివ్వటం జరుగుతుందన్నారు. గత ఏడాది ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు పడ్డారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం 100శాతం ఈ- క్రాఫ్ నమోదు జరిగిందని, డి పట్టా భూములు, ఎండోమెంట్ భూములు కూడా విడిచిపెట్టకుండా నమోదు చేయటం జరిగిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కొత్తవిధానం తీసుకువచ్చి అస్తవ్యస్తం చేసిందని, దీనిని ప్రస్తుతం సరిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం సివిల్ సప్లై కార్పోరేషన్కు రూ. 50వేలు కోట్లు అప్పులు చేశారని, అయినప్పటికీ రైతులకు అనుకున్న సమయానికి నగదు చెల్లింపులు జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో దాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో నగదు జమచేస్తామని చెప్పి నాలుగు గంటల్లో వేయటం జరుగుతుందని, ఇది ప్రధమం గా నరసన్నపేట మండలం కంబకాయ గ్రామ రైతు ఖాతాలో జమచేసి చూపించామని మంత్రి తెలిపారు. గతంలో రైతులు ఇచ్ఛాపురంలో ధాన్యం అమ్మితే వాటిని కోటబొమ్మాళి, నరసన్నపేట మిల్లులకు పంపించేవారని దీంతో రైతులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారని ప్రస్తుతం రైతుకు నచ్చిన రైస్ మిల్లుకు వెళ్ళి ధాన్యం విక్రయించుకోవచ్చునన్నారు. అకాల వర్షాలు వల్ల రంగుమారిన, తడిచిన ధాన్యంను ప్రభుత్వం ప్రకటించిన ధరకే కొనుగోలు చేస్తామన్నారు. అలాగే వర్షాలు దృష్టిలో పెట్టుకొని ప్రతీ రైతు సేవా కేంద్రంలో బర్పాలను అందుబాటులో ఉంచామని రైతు దీనికి తీసుకువెళ్ళి పని అయిపోయిన తరువాత మళ్లీ ఆర్ఎస్కేలకు అందించాలని ఆయన సూచించారు. ఈ యేడాది ఏ గేడ్ ధాన్యం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 100 కేజీలకు రూ.2389లు కాగా సాధారణ రకం 100 కేజీలకు రూ.2369 ప్రకటిం చిందని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా నవంబర్ నుంచి మార్చి వరకు అమ్ముకోవచ్చునని అన్నారు. అనంతరం వేరుశెనగ వితనాలను రైతులు మంత్రి పంపిణీ చేశారు. బ్యాంకు గ్యారంటీ తీసుకోవడంతో రైస్ మిల్లర్లు పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకు గ్యారంటీలు సులభతరం చేయమని లీడ్ బ్యాంకు మేనేజర్కు ఆదేశాలు ఇచ్చామని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లు చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వేణ ఎగోపాల్, టెక్కలి ఆర్డీవో ఎం. కృష్ణమూర్తి, ఏడీఏ కె. జగన్మోహన్నరావు, తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయ ఎలక్ష్మి, కామేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, జిల్లా మిల్లర్లు అద్యక్షుడు బోయిన రమేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టిడిపి నాయకులు కర్రి అప్పారావు, సాసుమంతు ఆనందరావు, పూజారి శ్కైలజ, బాడాన రమణమ్మ, కోరాడ గోవిందరావు, కోటబొమ్మాళి మిల్లర్లు అద్యక్షుడు ఎస్. ల క్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# యువభారతం నవ భారతాన్ని నిర్మించాలి



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** యువభారతం నవ భారతాన్ని నిర్మించే దిశగా కృషి చేయాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ రానున్న దశాబ్దాలు భారతీయ యువతవేనని అన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించడం, దేశ ప్రగతిలో భాగం కావడం ఎంతో ప్రధానమని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్న తరుణంలో యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని చెప్పారు. విద్యార్థి వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో యువత చురుకుగా పాల్గొనాలని చెప్పారు. అంతర్జాతీయ విద్యార్థులకు ప్రత్యేకంగా కల్చరల్ ఫెస్ట్ నిర్వహిస్తామని వాటిలో అందరూ పాల్గొని, తమ ప్రతిభను చాటాలని సూచించారు. కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య ఎస్. హరనాథ్, సోషియాలజీ, జర్నలిజం విభాగ ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులందరూ కలిసి దాదాపు 75 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాగాల స్వామి దాసు, ప్రొఫెసర్ శ్రీమన్నారాయణ మూర్తి, డా. డి. రామారావు, డా. విజయలక్ష్మి, డా. పి.ఆర్. ఆర్. ప్రకాశ్, డా. ముట్లూరి అబ్రహాం, డా. జి. పుష్పలత, డా. చదువుల ఆశా కిరణ్ రాజు, డా. సురేష్ మీనన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగుమతి తనిఖీ ఏజెన్సీలో ముగిసిన శిక్షణా కార్యక్రమం

**అనందపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఎగుమతి తనిఖీ ఏజెన్సీ- చెన్నై సబ్ ఆఫీస్, ఆనందపురం మండలం గంభీర్ ఎగుమతి తనకి ఏజెన్సీ కార్యాలయం లో ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మైక్రోబయాలజీ, కెమికల్ టెస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్లు, జి.ఎం.పి .. ఎస్ ఎస్ ఓ పి నిబంధనలు, హెచ్ ఏ సి సి పి విధానాలు, దిగుమతి దేశాల అవసరాలు మరియు ఫిర్యాదుల నిర్వహణ పద్ధతులపై ఈ శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని 17 ప్రారంభమయింది సి.ఐ.ఎఫ్.టి ప్రిన్సిపల్ సైంటిస్ట్ బి. మధుసూదనరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌చార్జ్ శ్రీ సుధాన్షు శేఖర్ దాస్ సమక్షంలో అధికారులతో పాటు పలు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. విశాఖపట్నం మరియు కాకినాడ ప్రాంతాలకు చెందిన మత్స్య ఎగుమతిదారులు ఈ



శిక్షణను పొందేందుకు ఆమోదం పొందగా, కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన పాల్గొనేవారికి శిక్షణ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

# ప్రమాణాలను నిర్ధారించడం, అనుసరించడం అవసరం

**-ప్రమాణాలు నిలుపుకుంటేనే ప్రగతి సాధ్యపడుతుంది**

**-ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్**



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ప్రమాణాలను నిర్ధారించడం, అనుసరించడం, సమర్థవంతంగా అమలు చేయడం ఎంతో అవస రమని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఏయూ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో శుక్రవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) విద్యార్థి విభాగం ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్ర మాణాలను నిలుపుకుంటేనే ప్రగతి సాధ్యపడుతుందన్నారు. ఆభరణాలకు సైతం ప్రమాణాల ను నిర్ధారించి, అమలు చేస్తున్న విధానాన్ని వివరించారు. సాంకేతికత అనుసంధానిత స మాజంలో మనం జీవనం సాగిస్తున్నామన్నారు. మనం వినయోగించే వస్తువులలో ప్ర మాణాలు లేని వాటిని గుర్తించి, వాటికి ప్రమాణాలను సిద్ధం చేసే విధంగా యువత కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఆధ్వర్యంలో త్వరలో సదస్సు నిర్వహించాలన్నారు. వైద్య రంగ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, ఈ రంగానికి అవసరమైన ఉపకరణాలలో ప్రమాణాలు పాటించడం ఎంతో అవసరమన్నారు. ప్రతి విభాగంలో విభాగ పరిశోధకుల దినోత్సవాలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆయా రంగాలలో నిష్ణాతులను ఆహ్వానించి, పరిశోధకులు స్ఫూర్తిని, మార్గనిర్దేశాన్ని చూపే విధంగా కార్యక్రమాలు చేయాలన్నారు.ఆంధ్రవిశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి. కింగ్ మాట్లాడుతూ విభిన్న వ్యవస్థలలో ప్రమాణాల ను రూపొందించి అమలు చేసే వ్యవస్థగా బిఐఎస్ పనిచేస్తోందన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాల ను నివారించాలంటే ఖచ్చితంగా ప్రమాణాలను అనుసరించడం అవసరమన్నారు. అదే సమయంలో రెగ్యులేటరీ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. విద్యార్థులు తాము పనిచేసే సంస్థలో వినియోగించే పరికరాలు, యంత్రాలపై అవగాహన కలిగి ఉండాల న్నారు. ప్రమాణాల విలువను గుర్తించాలని సూచించారు.ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సదస్సు సమన్వ యకర్త, విభాగాధిపతి ఆచార్య వి.శ్రీదేవి మాట్లాడుతూ అత్యుత్తమ ప్రగతికి ప్రమాణాలే పునాదులుగా నిలుస్తాయన్నారు. పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను విద్యార్థులకు నిర్వ హిస్తున్నామన్నారు. కార్యక్రమం ఆచార్య పి. వెంకట రావు వందన సమర్పణతో ముగిసింది. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మనాభం పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

- **కృష్ణాపురం, కురపల్లి ప్రభుత్వ కాలనీలో ఆకస్మిక తనిఖీలు**
- **సరైన పత్రాలు లేని 8 ద్విచక్ర వాహనాలు, ఆటో సీజ్**

**పద్మనాభం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం సిపి ఆదేశాల మేరకు పద్మనాభం మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా కృష్ణాపురం,కురపల్లి ప్రభుత్వ కాలనీలలో విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించి సరైన పత్రాలు లేని 8 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో పట్టుకొని వాటిని సీజ్ చేశారు.వాహనాలకు ఇన్సూరెన్స్ కచ్చితంగా చేయించుకోవాలని, వాహనాలను నడిపే ప్రతి ఒక్కరికి కచ్చితంగా లైసెన్స్ ఉండాలని, బైకులు నడిపేవారు ఇంటి వద్ద నుండే హెల్మెట్ ధరించి బైకులు నడపాలని తెలియజేశారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలియజేశారు. ఆరుబయట మద్యం సేవించరాదని, అటువంటి వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ తో పాటు పద్మనాభం పోలీస్ బృందం పాల్గొన్నారు.



# నిజాయితీ గల యువకుడు

**- ల్యాప్టాప్ పోలీస్ స్టేషన కు అందజేత**



**ఆనందపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** భోగాపురం గ్రామానికి చెందిన డి. గోవింద్ 22 సంవత్సరాలు వృత్తి రీత్యా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. ఎప్పటిలాగే శనివారం కూడా పాసింజర్లను తీసుకువెళ్లే క్రమంలో ఆనందపురం నుండి మధురవాడ వెళుతున్న సమ యంలో కామత్ హోటల్ సమీపంలో ఆటో లో వచ్చిన ప్యాసిం జర్ దిగే సమయంలో హెచ్పీ లాప్టాప్ ను మరిచిపోయి వెళ్ళిపోయారనీ, ఆటో డ్రైవర్ గోవింద్ ఆటోలో చూస్తే ల్యాప్టాప్ ఉండడంతో స్థానిక ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసినాయుడికి అందజేశారు. మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్ కు సర్కిల్ ఇన్స్పెక్టర్ స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# బీచ్ లో ఇద్దరు యువకులు గల్లంతు..!

మొదటిపేజీ తరువాయి



8 మంది యువతి యువకులు స్నేహితులు గా కలిసి బీచ్ చూసేందుకు వచ్చారు.కాసేపు సరదాగా ఆటపాటలతో గడిపారు.ఇందులో నలుగురు యువకులు బీచ్ లో సాన్నం చేసేందుకు వెళ్లి అలల ఉధృతకు కొట్టుకుపోతున్న సమయంలో అక్కడ ఉన్న లైఫ్ గార్డ్ సిబ్బంది ఇద్దరు యువకులను కాపాడి ఒడ్డికి తీసుకొని వచ్చారు.మిగిలిన ఇద్దరు యువకుల్లో సాలూరు,రాజమండ్రి కి చెందిన ఆదిత్య,తేజేష్ గల్లంత్యారు.దీనితో సమాచారం అందుకున్న త్రి టౌన్ సీఐ గజ ఈతగాళ్ళ సహాయం తో గాలింపు చర్యలు చేపట్టారు.చీకటి పడడంతో గల్లంతైన యువకులు జాడ కనిపించలేదు.దీనితో ఆదివారం ఉదయం నుండి మళ్ళీ గాలింపు చర్యలు మొదలు అవుతాయని సిఐ పెడయ్యా తెలిపారు.

# విశాఖ కేంద్రకారంలో వస్తువులకు టెండర్లు ఆహ్వానం



**ఆరిలోవ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** విశాఖ కేంద్ర కారాగారంలో సివిల్ స్టోర్ లో ఉన్న కొన్ని వస్తువులను టెండర్ కు ఆహ్వానిస్తూ జైల్ సూపర్ డెంట్ మహేష్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. దీనిలో భాగంగా గోద్రెజ్ లాకర్స్, పెరుగు కప్పులు, భోజనం ప్లేట్స్, బకెట్స్, టీజర్స్, వాటర్ డ్రమ్స్ మొదలైనవి వాటికి పాట పాడుకునేందుకు ఈనెల 28 న ఆహ్వానించినట్లు జైలు సూపర్డెంట్ ఎస్. మహేష్ బాబు తెలిపారు. మిగతా వివరాలకు విశాఖ కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.




## అనకాపల్లి జనసేన కార్యాలయంలో సమీక్షలు మరియు ప్రజా సమస్యల వినతులు



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 22, మేజర్న్యూస్:** నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తీర్చుడానికి కృషి చేస్తానని మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక అనకాపల్లి నియోజకవర్గ ప్రజల మరియు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సమస్యలపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు మరియు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

## ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

**- డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి**



**రావికమతం, నవంబర్ 22, మేజర్న్యూస్:** ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి కోరారు. మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోటలో ఇంటి పన్ను వసూళ్లకు శనివారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎండిఓ ఇళ్ల యజమానులతో మాట్లాడారు. పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర పనులు కు నిధులు పన్నుల రూపంలో సమకూర్చుకోవాల్సి ఉందన్నారు. ఈ సేవలు నిరాటంకంగా కొనసాగేందుకు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని ఇళ్ల యజమానులను కోరారు.. అనంతరం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీకి సంబంధించి గత ఆర్థిక సంవత్సరంలో 8 లక్షల 8లక్షల 80వేల 125 రూపాయలుతో పాటు ఈ ఏడాది 21 లక్షల 15 వేల466 రూపాయలు పన్నులు రూపంలో రావాల్సి ఉందన్నారు. ఈ మేరకు ఇంతవరకు కేవలం 2 లక్షల 31 వేల 422 రూపాయలు మాత్రమే వసూలు అయిందని తెలిపారు. ఈ కారణంగా పన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపట్టామని తెలిపారు.

## కొండకర్లలో ఘనంగా అయ్యప్పస్వామి అంబలం పూజ

**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్ న్యూస్:** మండలంలో కొండకర్ల గ్రాముంలో శనివారం గెంగి రెడ్డి గోపి స్వామి ఇంటి దగ్గర అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజకి స్వామి లు భవాని లు శివ స్వామి లు పాల్గున్నారు



# క్రీడలు విద్యార్ధులు జీవితమం లో భాగం

**- 69వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల స్కూల్ గేమ్స్ పారంభించిన : హెూం మంత్రి**





**అనకాపల్లి, నవంబర్ 22, మేజర్న్యూస్:** క్రీడలు విద్యార్ధులు జీవితమం లో భాగమనిహెూం మంత్రి అనిత అన్నారు.హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. మంత్రి అనిత విద్యార్ధులను పరిచయం చేసుకుని వారి గౌరవ వందనం స్వీకరించారు. శనివారం అండర్-19 రాష్ట్ర స్థాయి బాలబాలికల హాకీ చాంపియన్‌షిప్ పోటీలను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విద్యార్ధులు హాజరయ్యారు. మూడు రోజులపాటు బాల, బాలికల జట్ల మధ్య ఆసక్తికర పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల ఆకర్షణీయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఆటలు జీవితంలో ఒక ముఖ్య భాగమని మంత్రి అనిత పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో కొంతమంది తల్లిదండ్రులు పిల్లలపై ఒత్తిడి పెడతున్నారని, మార్కులు ముఖ్యంకాదని, క్రీడలు ముఖ్యం అని ఆమె స్పష్టం చేశారు. ఉమెన్ క్రికెట్‌కు పెరుగుతున్న గుర్తింపును ప్రశంసిస్తూ, బాలికలకు క్రికెటర్ చరణ్ శ్రీ ఆదర్శమని పేర్కొన్నారు. నక్కపల్లిలోనే 40%-%50 మంది హాకీ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని తెలిపారు.పాఠశాల స్థాయిలోనే క్రీడలను ప్రోత్సహించడంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలను ఆమె అభినందించారు. ఆటల్లో గెలుపు-ఓటములు సహజమని, క్రీడల్లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ విజేతలే అని అన్నారు. ఎన్ సిసి, ఎన్ యస్ యస్ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. త్వరలో నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు.ఈ కార్యక్రమము లో నాయకులు కొప్పి సెట్టి వెంకటేష్, తోట నగేష్,గింజల లక్ష్మణ రావు,పద్దు,అమలకంటి అబద్దం,వినోద్ రాజు, దేవర సత్యనారాయణ,కురందాసు నూకరాజు,మేరుగు నాగేశ్వరరావు,గంగాధర్ తడితరులు పోల్గొన్నారు.

# 18 దేశాలలో పరిశ్రమల స్థాపనకు సన్నాహాలు చేస్తున్న ముత్యాల వెంకటేశ్వరావు

**- దేశ విదేశాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ప్రణాళికలు**

**- పరిశ్రమల ఏర్పాటు కోసం తన స్నేహితులతో కలిసి దుబాయ్ నందు చర్చలు**

**- సోలమన్ దీవులలో పరిశ్రమలు స్థాపించాలని ముత్యాల వెంకటేశ్వరరావును కోరిన సోలోమన్ దీవుల ప్రతినిధి హెచ్.ఇ. కొర్లినస్ వాలెగేరియా**

**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 22, మేజర్న్యూస్:** 18 దేశాలలో తమ కంపెనీలను స్థాపించి అక్కడ ఉండేటటువంటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రముఖ వ్యాపార వేత్త (ఎం వి ఆర్) ప్రణాళికలు రూపొంది స్తున్నారు. దీనిలో భాగంగా దుబాయ్ లో తన తోటి సహచర పరిశ్రమవేత్తలతో ఎం వి ఆర్ చర్చలు మొదలుపెట్టారు. దీనిలో భాగంగా, తమ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ప్రజలు జీవన విధానాన్ని మెరుగుపరచాలని సొలోమన్ దీవుల ప్రతినిధి హెచ్.ఇ. కొర్లినస్ వాలెగేరియా ఎం వి ఆర్ %అబ% కోరినట్లు ఇక్కడ కార్యాలయ వర్గాలు తెలిపాయి . వాలెగేరియా ప్రస్తుతం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశంలో సోలమన్ దీవులకు మొట్టమొదటి రాయబారిగా కొనసాగుతున్నారు. అంతే కాకుండా,అతను సోలమన్ దీవుల యొక్క నాన్-రెసిడెంట్ రాయబారిగా కూడా ఇతర గల్ఫ్ సహకార మండలి దేశాలైన ఖతార్, సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్ మరియు ఒమన్‌లలో కూడా గుర్తింపు పొందారు. యూఏఈ మరియు ఇతర గల్ఫ్ దేశాలతో వాణిజ్యం, పెట్టుబడి, విద్య, ఆరోగ్యం మరియు అభివృద్ధి సహకారం వంటి రంగాలలో సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఆయన, తన ప్రతినిధులతో ఎం వి ఆర్ ను కలిసి పరిశ్రమల స్థాపనకు, దాని కోసం వారు అందించే అవకాశాలు కోసం చర్చించారు. సరైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఎంతోమంది యువత ఎదురుచూస్తున్నటువంటి సమయంలో, ఎం.వి.ఆర్ స్థాపిస్తున్న పరిశ్రమల వలన కొంత మేరకు ఆ



నష్టాన్ని భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయని ఇతర పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. కాయకష్టం చేస్తూ ఎంతో దుర్లభమైన జీవితాన్ని అనుభవిస్తున్న కొంతమందికైనా, ఈ పరిశ్రమల స్థాపన వలనైనా మేలు జరుగుతుందని ఎం వి ఆర్ కు సూచించారు. మీ అభిమానం, ఆప్యాయత ల వలన....మీకు చెందిన పరిశ్రమల్లో ప్రవేశించేందుకు నిరుద్యోగులు పోటీ పడతారని తోటి సహచరులు చెప్పారు. వాళ్ళ కాళ్ళ మీద వారు నిలబడే విధంగా ఉండేందుకు ఎం వి ఆర్ పరిశ్రమలు స్థాపించాలని అందరూ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సొలోమన్ దీవుల ప్రతినిధి హెచ్.ఇ. కొర్లినస్ వాలెగేరియా తో పాటు, ఇతర దేశాల పారిశ్రామిక వేత్తలు, ఎం వి ఆర్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురంలో కాజీపాలెంలో విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**- మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్కి తరలింపు**

**- ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బంధువులు**

**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్న్యూస్:** మండలములో ఖాజీ పాలెం గ్రామానికి చెందిన యువకుడు మారుమూర్ల కొండబాబు వయసు సుమారు 27 సంవత్సరాలు విద్యుత్తు సాకుతో మృతి చెందిన సంఘటన కాజీ పాలెం గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్తే అదే గ్రామానికి చెందిన ఓ కాలనీలో ఇంటికి పెయింటింగ్ వేయడానికి వెళ్లిన యువకుడు డాబా పై నుండి దిగే సమయంలో కరెంటు వైర్లకు అంటుకొని మృతి చెందినట్లుగా గ్రామ ప్రజలు తెలిపారు ఈ విషయంపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు యువకుడు మృతితో ఖాజీ పాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.






## జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యార్థి



**సీతానగరం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** తెనాలిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలు హ్యాండ్ బాల్ అండర్ 17 లో ముగ్గురు విద్యార్థులు పాల్గొనగా అందులో మండలంలో జోగంపేట గ్రామంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫస్ట్ ఇయర్ ఇంటర్ ఎంపీసీ చదువుతున్న విద్యార్థి ఎస్ అభిషేక్ మంచి ప్రదర్శన ఇచ్చి జాతీయ స్థాయికి సెలెక్ట్ అయ్యాడు. ఈనెల 23.24 25 బెంగళూరులో జాతీయ స్థాయి గేమ్స్‌లో నిర్వహించునున్న గేమ్స్ విభాగంలో మొత్తం 16 మంది రాష్ట్రం నుండి ఎంపిక కాగా అందులో ఈ విద్యార్థి ఒకరు. అభిషేక్ జాతి స్థాయిలో నిర్వహించబోయే గేమ్ కు సెలక్ట్ అవ్వడంతో పాఠశాల ప్రిన్సిపల్ డి రాజారావు . వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వర్ రావు. పిడి మరియు పిఈటి ఉపాధ్యాయులుతో పాటు మిగతా ఉపాధ్యాయులు మిగతా సిబ్బంది తోటివిద్యార్థులు అభినందించారు.

## ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాల సందర్శన



**పాచిపెంట, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** 25 మంది రైతులతో కూడిన ఏకలవ్య ఫౌండేషన్ గన్నేరు పుట్టు వాటర్ షెడ్ పథకంలో భాగంగా జిల్లా ఇన్చార్జ్ ఉమా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని 15 గ్రామాల రైతులు బయో రిసోర్స్ సెంటర్ పరిశీలనలో భాగంగా పాచిపెంట మండలంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను కూరగాయల నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మ వలస, కేసలి గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలను పరిశీలించారు. పాడేరు మండలంలో కాఫీ తోటలు ఎక్కువగా ఉన్నాయని, ఇటీవల కాలంలో ఆశించిన పురుగు నివారణ కోసం అగ్నిస్త్రం, బ్రహ్మాస్త్రం, పేడ మూత్రం ఇంగువ ద్రావణం, పంచగవ్య వంటి ద్రావకాల తయారీ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రధాన పంటలకు కావలసిన పెట్టుబడిని గట్లపై వ్యవసాయం ద్వారా మరియు పలు పంటల వ్యవసాయం ద్వారా ఎలా సంపాదించాలో పరిశీలించారు. ఏటీఎం కూరగాయల నమూనాలను పెండాల ద్వారా కూరగాయల పెంపక విధానాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకృతి సేద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రానున్న రోజులలో రసాయన వ్యవసాయాన్ని తగ్గించి ప్రకృతి సేద్య విస్తీర్ణాన్ని పెంపొందించాలని అన్నారు. బహుళ పంటలు అంతర పంటలు పంట మార్పిడి విధానాల ద్వారా భూమి వాతావరణం పర్యవేక్షింపబడి ఆరోగ్యవంతమైన పంటలు పండించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు శ్రీను మరియు విజయ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### – ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

**పార్వతీపురం, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సమస్య విన్నవించిన వెంటనే



పరిష్కరించడమే మా లక్ష్యం అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన



ప్రజాదరార్లో ఆయన ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. ఈ మేరకు రోడ్లు, కాలువలు, పింఛన్లు, గృహాలు, బదిలీలు,భూ సమస్యలతో పాటు పలు రకాల వినతులను ప్రజల ద్వారా ఆయన స్వీకరించారు. వీటిపై ఆయన స్పందిస్తూ ఆయా సమస్యలకు సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడుతూ కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు.

## కార్యకర్తలంతా సైనికుల్లా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయండి : ఎమ్మెల్యే విజయ్ చంద్ర

బలిజిపేట నవంబర్ 22 మేజర్ న్యూస్... మండలం అరసాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయచంద్ర ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. బలిజిపేట మండలం అరసాడ గ్రామంలో శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అరసాడ గ్రామంలో తెదేపా పార్టీ బలంగా ఉన్నందునే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలోనూ పార్టీ కార్యాలయాలను



ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి కార్యకర్తలే నాంది అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు గ్రామ స్థాయి కార్యకర్తలే ముందుండి నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ గ్రామస్థాయి పెద్దలను సీనియర్ నాయకులను ఎమ్మెల్యే సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రామ్మోహన్ రావు, రెడ్డి సత్యనారాయణ, కళ్లెంపూడి సింహాచలం, బాబ్జి, గొల్ల సింహాచలం, మరిశర్ల చిన్నంనాయుడు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన తోటపల్లి

### శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంకు పోటెత్తిన భక్తులు : దేవస్థానం ఈ ఓ బండ్లమూడి శ్రీనివాస్



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసియున్న స్వయం భు ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరు గాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయం లో శనివారం ఆయా ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ఉదయం సుప్రభాతసేవ, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భక్తులకు సర్వదర్శనముకు అనుమతించారు. దాదాపు ఏడు వందల మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీవిఘ్నేశ్వరస్వామిని,అభయాంజనేయస్వామిని,శ్రీసరస్వతి దేవిని దర్శించుకున్న అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వ రస్వామిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకు నేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేలా భారీ క్యూలై న్లు, త్రాగునీటి సదుపాయంను దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారుభక్తులకు టిటిడి ఎస్‌టి ట్రస్టు ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా హెడ్ కానిస్టేబుల్స్ అన్నెం బాబ్జీ రావు, జి.రాము తదితరుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తోటపల్లి టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాప కులు డాక్టర్ దొల్లు పారినాయుడు, దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ పకీరునా యుడు, మోనంగి ప్రకాష్ రావు, తామాడ దుర్గారావు, మార్కొండ వాసుదేవరావు, మార్కొండ గౌరు నాయుడు,శ్రీవారి సేవకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### – మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు



**మక్కువ, నవంబర్ 23, (మేజర్ న్యూస్) :** ఆరుగాలం శ్రమించే రైతన్నలు పండిస్తున్న పంటలకు మద్దతు ధర కల్పించేందుకే కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మక్కువ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు అన్నారు. శనివారం మండలంలో చెముడు గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్విని చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారిని చింతల భారతి ఆధ్వర్యంలో, మండల తహసీల్దారు కె.భరత్ కుమార్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు, రైతులు, వ్యవసాయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణ.. విజయానికి సోపానం

## సచివాలయం ఉద్యోగులకు మండల ప్రత్యేక అధికారి పిలుపు



**తెర్లాం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో మీ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించి విధులు చేబడితే మీ విజయానికి అదే సోపానం అవుతుందని మండల ప్రత్యేక అధికారి వీ.టి. రామారావు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేను సారం గ్రామ సచివాలయాలను సందర్శన చేయాలన్న పిలుపుమేరకు శనివారం తెర్లాం 1 2 గ్రామ సచివాలయంలో ఉద్యోగులు తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారుల పనితీరు వారి నిర్వహిస్తున్న విధులు తదితర అంశాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పైన సచివాలయాలకు వస్తున్న ప్రజలతో మమేకమై విధులు చేపట్టాలన్నారు .అలాగే సమస్యలు పరిష్కారంలో శత శాతం మీ కృషి ఉండాలని అన్నారు. ఒకవేళ మీ పనితీరు సంతృప్తికరంగా లేకుంటే మీపై తగు చర్యల కోసం కలెక్టర్ వారికి సిఫార్సు చేయడం జరుగుతుందని ఆయన మరొకసారి గుర్తు చేశారు.

అదేవిధంగా మండల తాసిల్దార్ జి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ వారానికి రెండు మూడు సచివాలయాలను తనతో పాటు మండల అభివృద్ధి అధికారి పర్యవేక్షణ జరుగుతుందని అందుకు మీరు అప్రమత్తంగా ఉండాలని ప్రజా సమస్యల పరిష్కరించడంలో బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. అలాగే తె ర్లాం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో మీ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని అది తెలిసి విధులు నిర్వహిస్తే తగిన గుర్తింపు పొందుతారని ఆయన తమ ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎంపీటీసీ గొండే ల ఆనందరావు సర్పంచ్ బోనె ల రూప పలు సూచనలు సలహాలు అందించారు .ఈ సందర్భంగా జరిగిన సందర్శన కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి హైస్కూల్‌లో 'శుభ తిథి భోజనం'



**బాడంగి, నవంబర్ 22, (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న 'శుభ తిథి భోజనం' కార్యక్రమానికి ప్రజలు, దాతలు విస్తృతంగా స్పందిస్తున్నారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఒక రోజు ప్రత్యేక భోజనం వడ్డించే ఈ కార్యక్రమం లో భాగంగా బాడంగి జెడ్పీ హైస్కూల్‌లో సత్య సాయి 100వ జయంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులే దాతలుగా శనివారం శుభతిథి భోజనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల, గణితవిభాగాల ఉపాధ్యాయులు మింది శ్రీనివాసరావు–ఉమామహేశ్వరి దంపతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 400 మంది విద్యార్థులకు ప్రత్యేక భోజనాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులందరూ ఆనందంగా భోజనం స్వీకరించారు. హెడ్‌మాస్టర్ దత్తి సత్యనారాయణ మాట్లాడుతూ, "మా పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ దాతలు ముందుంటున్నారు ఇదే తరహాలో మరికొందరు దాతలు కూడా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాసరావు, రామకృష్ణ, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డ్ హెూల్డర్స్‌కు ఈకేవైసీ తప్పనిసరి : ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, నవంబర్ 22 (మేజర్ న్యూస్) :** బాడంగి మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న క్యాటిల్ షెడ్ల నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. పనుల పురోగతి గురించి రైతులను అడిగి తెలుసుకున్న ఆయన, ఈ నెలలోపే పనులు పూర్తిచేసిన బిల్లులు వెంటనే అప్లోడ్ చేస్తామని భరోసా ఇచ్చారు.తరువాత బాడంగి సచివాలయంలో సర్పంచ్ కండి రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మెగా గ్రామసభలో ఎంపీడీవోపాల్గొని, అర్హులైన వారు జాబ్ కార్డులు తప్పనిసరిగా పొందాలని, ఇప్పటికే జాబ్ కార్డు ఉన్నవారు ఈ కేవైసీ పూర్తి చేయాలని గ్రామస్థులకు సూచించారు.రాబోయే సోమవారం నుండి ప్రారంభమయ్యే ఫార్మ్ పాండ్స్, హార్టికల్చర్, కంపోస్ట్ పిట్స్ కార్యకలాపాలకు ఉపాధి వేతన కార్మికులు హాజరు కావాలని ఆయన కోరారు ఖాళీ ఇంటి స్థలం ఉన్నవారు నూతన గృహనిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ రమేషు అన్నారు జడ్పిటిసి రామారావు ఏ పీ ఓ సాయిరాం పంచాయతీ కార్యదర్శి ఎం.ధనుంజయ నాయుడు టిఏఎఫ్ఏ సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్స్‌కు అవగాహన కల్పించిన ఎస్సై



**మెరకముడిదాం. నవంబర్ 22 మేజర్ న్యూస్ :** బుధరాయవలస పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆటో యూనియన్ డ్రైవర్స్ తో శనివారం ఎస్సై జె.లోకేష్ కుమార్ మీటింగ్‌ను నిర్వహించి రోడ్డు ప్రమాదాల ను తగ్గించేందుకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్స్‌కు రోడ్డు ప్రమాదాలు ను నిలువరించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియపరచడమైనది. ఆటోలో ఎక్కువమంది ప్రయాణికులను మరియు అతివేగంతో వెళ్లకుండా ఉండినట్లయితే సగం రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆటో డ్రైవర్లు అందరికీ తెలియజేశారు .అనంతరం వారు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్లపై ఏఏ ప్రాంతాల్లో సమస్యలు రావో వాటి కి అనుగుణంగా అక్కడ స్టాపర్ బోర్డ్స్ మరియు లైటింగ్ ను ఏర్పాటుచేసి రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని తెలియపరచడమైనది.

## మండల క్లస్టర్ ఇన్‌ఛార్జిగా గంటసాయి



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో బూసాయా వలస గ్రామానికి చెందిన ఘంటసాల తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జిగా బొబ్బిలి ఎమ్మెల్యేబేబీ నాయన సహకారంతో పార్టీ నియమించింది యువకుడు విద్యావంతుడు సాయి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నిర్ణయించిన ఆభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని సూచించారు గంటసాయిని సన్మానిస్తున్న తెలుగుదేశం నాయకులు డీలర్ సంఘ అధ్యక్షుడు చొక్కాపూ రామారావు గొర్ల రామారావు వసంతల వెంకటరావు మచ్చ లక్షణం టీ కుర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తీర్ణతతో పాటు పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపాలి

– ఆర్ఐఓ యస్.తవిటి నాయుడు



**మెరకముడిదాం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** విద్యార్థులకు పరీక్షల్లో పాసవ్వడం ఒక్కటే ప్రామాణికం కాదని, విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతం సాధించడంతో పాటు పోటీ పరీక్షల్లో నిలదొక్కుకునే సామర్థ్యం అలవర్చుకోవాలని ఇంటర్మీడియట్ రీజనల్ ఇన్స్పెక్టింగ్ అధికారి యస్ తవిటి నాయుడు అన్నారు. శనివారం మెరకముడిదాం కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించేవిధంగా రాబోయే పరీక్షల కోసం పాఠశాల ప్రిన్సిపాల్ చేస్తున్న సదుపాయాలు, వనరులను పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు ను సాధించడంతోపాటు పోటీ పరీక్షల్లో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ప్రిన్సిపాల్ కు ఆర్ ఐ ఓ సూచించారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు మెటీరియల్ ఇవ్వడం జరిగింది. ప్రత్యేక తరగతులు నిర్వహన పైనా, 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందరోజుల యాక్షన్ ప్లాన్ పై కూడా ప్రిన్సిపాల్ ను వివరాలును ఆర్ ఐ ఓ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3న ఏపీ ఎన్ జీజీఓ నెల్లిమర్ల తాలుకా యూనిట్ ఎన్నిక



**నెల్లిమర్ల, నవంబరు 22, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్ జీజీఓ నెల్లిమర్ల తాలూకా యూనిట్ ఎన్నికలు డిసెంబరు 3న నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు ఆ సంఘం విజయనగరం పట్టణ అధ్యక్షులు వై ఆనంద్ కుమార్ వెల్లడించారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 26 ఉదయం 10 గంటలు నుంచి 12 గంటలు వరకూ నామినేషన్లు స్వీకరిస్తారని, డిసెంబరు 3న ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఎన్నికకు తాను ఎన్నికల అధికారిగాను, విజయనగరం పట్టణశాఖ ట్రెజరర్ ఎం.శ్రీనువాసరావు సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తామని చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**రామభద్రపురం, నవంబరు 22 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అజు రఫీ జాన్ ప్రారంభించారు. బ్యాంకు చైర్పర్సన్ చొక్కావు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఈ కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈ ధాన్యం కొనుగోలు = కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి లోపాలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అమరా శివ, మండల టీడీపీ అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు వసంతుల తిరుపతిరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు మడక తిరుపతిరావుజిల్లా,డీలర్ ప్రెసిడెంట్చొక్కావు రామారావు, గంట సాయి, బీజేపీ మండల శాఖ అధ్యక్షురాలు మూడడ్ల ఆదిలక్ష్మీ, జన సేన నాయకుడు ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ మంత్రి బొత్స కుమార్తె అనూష



**గుర్ల, గరివిడి నవంబర్ 22 మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని మాజీ మంత్రి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కుమార్తె అనూష విచారణ వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని కోనూరు శివరాం,అరత మూరు గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ మండల పార్టీ అధ్యక్షులు మీసాల విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బొత్స అనూష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అరత మూరు గ్రామంలో కొలువై ఉన్న రాములవారు,శ్యామలమ్మ దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం సంతకాల సేకరణలో పాల్గొని మాట్లాడారు. ప్రైవేటీకరణ ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు.మెడికల్ కాలేజీలు .ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళితే, విద్య కేవలం వ్యాపారంగా మారిపోతుంద అన్నారు.వైద్య విద్యలో ప్రైవేటీకరణ అంశాన్ని ప్రభుత్వం పునః పరిశీలన చేయాలనీ కోరుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుక ప్రజలు తమ వంతు మద్దతు ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాకాడ శ్రీను,వైస్ ఎంపీపీ శ్రీరాములు నాయుడు,యలకల అప్పల నాయుడు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు కుమార్,శ్రీరాములు,శ్రీధర్, దాలినాయుడు, మండలానికి చెందిన,ముఖ్య నాయకులు,గ్రామ పెద్దలు హాజరయ్యారు.

# పుర మిత్ర యాప్‌పై సచివాలయం సిబ్బందితో సమీక్ష సమావేశం : కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయంలో అన్ని సచివాలయాల సెక్రటరీలు, సచివాలయాల ఇన్చార్జీలు మరియు నోడల్ ఆఫీసర్లతో మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు గౌరవ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పురమిత్ర యాప్ డౌన్లోడ్ మరియు వాటి వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది మరియు సచివాలయాల ఇన్చార్జులు ప్రతిరోజు వార్డులలో ప్రజలకు ఈ పురమిత్ర యాప్ పై అవగాహన కల్పించి వాటి ద్వారా వారికి లభించే సేవలు మరియు వారి సమస్యల పరిష్కారం కోసం ఏ విధంగా యాప్ ను ఉపయోగించుకోవాలో తెలియజేశారు. పురపాలక సంఘ పరిధిలో గల గ్రీవెన్సు, చెల్లింపులు మరియు సేవలు కొరకు ఈ యాప్ ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేశారు.

తదుపరి సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా అటెండెన్స్ తీసుకోబడుతుందని తద్వారా నమోదు కాబడిన హాజరను బట్టి మాత్రమే జీతములు చెల్లించబడతాయి కాబట్టి సిబ్బంది అందరూ నిర్దేశించిన సమయానికి కచ్చితంగా వారి వారి సచివాలయాల్లోని మరియు కార్యాలయానికి హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం చివరకు వస్తున్నందున ఇంటి పన్నులు, కుళాయి పన్నులు మరియు ఖాళీ స్థలముల పన్నుల వసూళ్ల వేగవంతం చేయాలని ఆదేశించారు.

# సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ కొనసాగించాలి : సీఐటీయు నాయకుడు బలసా శ్రీను



**రామభద్రపురం, నవంబరు 22 (మేజర్ న్యూస్) :** సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో ప్రతీ సోమవారం నిర్వహించే గ్రీవెన్సు కొనసాగించాలని సీఐటీయు జిల్లా నాయకుడు బలసా శ్రీనివాసరావు కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ గ్రామాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాశలకు లోనై మండల కేంద్రానికి చేరుకుంటున్న తరంణంలో వారికి నిరాసే ఎదురవుతుందని తెలిపారు. ప్రజలు వచ్చే సమయానికి అధికారులు వీడియో కాన్ఫరెన్స్లో ఉండడం వలన తమ గోడు చెప్పుకోవాల్సిన అవకాశం లేకపోతోందని అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి యదావిధిగా సోమవారం మండల కేంద్రంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రీన్ అంబాసిడర్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని తెలిపారు. చాలా గ్రామ పంచాచయతీల్లో గ్రీన్ అంబాసిడర్లకు నెలల తరబడి జీతాలు పెండింగ్లో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై కూడా అధికారులు చర్యలు తీస ఎకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం కార్యకర్త చిన్నయ్య కూడా పాల్గొన్నారు.

# గంజాయి, మాదక ద్రవ్యాల రహితమే లక్ష్యం



**విజయనగరం క్రైమ్ నవంబరు 22, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా పోలీస్, కోళ్ళ లలిత కుమారి జాతీయ స్థాయిలో మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంతో విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి ఆదేశాల మేరకు "అభ్యు దయం" సైకిల్ యాత్రను విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, సాయంతో ఘనంగా చేపట్టారు. ఈ సైకిల్ ర్యాలీ 1972 ఆకారం, సంకల్ప రథం, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎస్.కోట నియోజకవర్గము నుంచి ప్రారంభమైన యాత్ర విద్యార్థులు, యువతలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ విజయనగరం పట్టణం వరకు సాగింది. కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యవస్థను నివారించడంలో విద్య కీలకమని, ప్రతి పౌరుడి బాధ్యతగా మత్తు పదార్థాల నిర్మూలనలో పాల్గొనాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మత్తు దాడులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మతి మరుపు, ఒత్తిడి, స్నేహితుల ప్రభావం వంటి కారణాలతో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ సైకిల్ ర్యాలీ ద్వారా జిల్లాలో సుమారు 19,740 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 11 లక్షలకు పైగా ప్రజలు పాల్గొన్నారన్నారు. మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై ప్రజలను 1972 లేదా స్థానిక పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాలు విజయనగరం జిల్లాలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అడ్డుకోవడమే కాకుండా యువత రక్షణలో కీలకపాత్ర వహిస్తున్నాయన్నారు.

### కేంద్రం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక

# చట్టాలను వెనక్కి తీసుకోవాలి




**నెల్లిమర్ల, నవంబరు 22, మేజర్ న్యూస్ :** కేంద్రం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి తీసుకొచ్చిన 44 చట్టాలు నేటి నుంచి అమలులోకి వచ్చాయని చెప్పారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్రం కాలరాసిందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కోడ్స్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టనున్న ఆందోళన కార్యక్రమాలకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. సమావేశంలో పోలిపిల్లి సూరి పాల్గొన్నారు.

# శ్రీపరదేశమ్మ సొసైటీ అధ్యక్షులుగా పాపారావు



**నెల్లిమర్ల, నవంబరు 22, మేజర్ న్యూస్ :** మండలంలోని సారిపల్లి శ్రీ పరదేశమ్మ సొసైటీ (మత్స్యశాఖ) నూతన అధ్యక్షులుగా సింగిడి పాపారావు శనివారం ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మత్స్యశాఖ అధికారి నవాజ్ షరీప్ వ్యవహరించారు. అలాగే సింగిడి దేశి, గంద్రేటి గౌరి, తాటిపూడి చిన్నారావు, పాలిపి నరసింహం, ఆకిరి కృష్ణ, సిద్ధాంతం గౌరి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నూతన కార్యవర్గాన్ని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నాయకులు మజ్జి రాంబాబు, బీసీ సంఘం నాయకులు తంగేటి భాస్కరరావు అభినందించారు.

### ఎల్.కోట తలారిలో విజిబుల్ క్లీన్ విలేజ్

# పారిశుధ్య పనులు నిర్వహించిన కార్మికులు






**లక్కవరపు కోట, నవంబర్ 21 (మేజర్ న్యూస్) :** మండలం లోని ఎల్ కోట తలారి గ్రామం లో ప్రభుత్వం అమలు చేస్తున్న విజిబుల్ విలేజ్ కార్యక్రమం డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 89 మంది క్లాజ్ మిత్రలు పాల్గొని మొత్తం గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా తయారు చేశారు ఎక్కడ పిచ్చి మొక్కలు చెత్త చెదారం లేకుండా చేశారు అలాగే కాలువల్లో తడి లేకుండా మొత్తం మురుగు నీటిని బయటకు పంపి బ్లీచింగ్ పౌడర్ చల్లారు తదనంతరం వీరికి తలారి గ్రామాములో థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్ అప్పారావు డిప్యూటీ ఎంపీడీఓ కుమార్, తలారి గ్రామ సర్పంచ్, మండలంలో గల అందరు పంచాయతీ కార్యదర్శిలు క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

## బొంతలకోట భాగవతార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



**బొబ్బిలి, నవంబర్ 22: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం కోమటి పల్లి గ్రామానికి చెందిన తూర్పు భాగవతం కళాకారులు బొంతలకోటి శంకర రావు భాగవతార్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ మేరకు శనివారం ఊటి జెమ్ పార్క్ హెూటల్లో నిర్వహించిన యూని వర్సిటీ ఉత్సవాల్లో ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గోపాల్ కృష్ణ, ప్రముఖ కన్నడ చలన చిత్ర దర్శకులు అశ్వద్ధామ తదితర ప్రముఖులు భాగవతార్ బొంతలకోటి శంకర రావుకు తూర్పు భాగవతంలో అధ్యయనం చేసినందుకు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. ఈయనను పలువురు అభినందించారు.

### కొత్త జాబ్ కార్డులు ఈకెవైసీపై

## గ్రామాలలో ఉపాధి హామీ గ్రామ సభలు




**లక్కవరపుకోట నవంబర్ 22 (మేజర్ న్యూస్) :** మండలంలో కొత్త జాబ్ కార్డుల కొరకు అర్జీలు, అర్హులైన వారికి కార్డుల జారీ మరియు ఈ కె వై సి పరిశీలనలో భాగంగా రద్దయిన వాటిని పునః పరిశీలన చేసి అర్హులైన వారికి తిరిగి జాబ్ కార్డుల జారీ కోసం ప్రత్యేక గ్రామ సభలు మండలం లో ని అన్ని గ్రామపంచాయితీలలో ఈ శనివారం ఉపాధి హామీ అధికారులు నిర్వహించడం జరిగింది ఎల్ కోట మేజర్ పంచాయతీ లో జరిగిన గ్రామ సభలో ఉపాధి హామీ మండల ఏ పి ఓ విజయలక్ష్మి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డుల పునః పరిశీలనలో చనిపోయిన వారి పేర్లు మరియు ఈకెవై సి లో రద్దయిన పేర్లను గ్రామంలో మూడు చోట్ల నోటీసు బోర్డ్ లలో ప్రదర్శించడం చేయడం జరిగింది అని ఈ కారణం చేత రద్దు చేసిన జాబ్ కార్డులు అన్ని గ్రామ సభలో చదివి వినిపించడం జరిగింది అని అలాగే కొత్త జాబ్ కార్డులుకు ధరఖాస్తులు ప్రతి గ్రామం నిర్వహిస్తున్న గ్రామ సభలలో తీసుకోవడం కూడా జరిగింది.అన్నారు అర్హత వున్నా ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇచ్చి ఉపాధి హామీ పనులు కల్పించడం జరుగుతుంది అని ఇప్పటి కె గ్రామాలలో ఉపాధి పనులు గుర్తించి ఆయా పనులకు సంబందించిన జాబితా సిద్ధం చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచ్ లు టెక్ నీకల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్ లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు

## ఆక్రమణకు గురికాకుండా మున్సిపల్ స్థలాన్ని అడ్డుకున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది





**విజయనగరం కార్పొరేషన్ నవంబర్ 22: మేజర్ న్యూస్ :** నగరంలో బాబామెట్టలో ఆక్రమణకు గురవుతున్న మున్సిపల్ కార్పొరేషన్ స్థలాన్ని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరి బాబు, టౌన్ సర్వేయర్ రెడ్డి సింహాచలం ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అనిత, ప్లానింగ్ సెక్రటరీలు ఎల్ త్రినాథరావు , లేఖ, నాగరాజు అడ్డుకున్నారు. కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎదురుగా టౌన్ సర్వే నెంబర్ 311లో మున్సి పల్ లేఅవుట్ ఓపెన్ స్పేస్‌లో కొంతమంది జెసిబి ద్వారా చదును చేస్తున్నట్లుగా అందిన సమాచారం మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అడ్డుకున్నారు. ఆ స్థలంలో మున్సిపల్ బోర్డు పెట్టారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి: ఎంపిడిఓ లక్ష్మి





**బొబ్బిలి, నవంబర్ 23, (మేజర్ న్యూస్) :** ప్రజా ప్రతినిదులు ద్వారా వచ్చిన పలు సమస్యల ను సంబంధించిన అధికారులు పరిష్కరించాలని ఎంపిపి శంభంగి లక్ష్మి తెలిపారు. ఈ మేరకు శనివారం ఎంపిపి అధ్యక్షతన మండలం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు ద్వారా అమ్ముకోవాలని సూచించారు. మధ్య దళారులు ను నమ్మి మోసపోవద్దని చెప్పారు.అనంతరం పలు సమస్యల పరిష్కారానికి సంబంధించిన అధికారులు వివరించారు.ఈ సమావేశం లో ఎంపిడిఓ పి రవికుమార్, జెడ్పీటీసీ సంకిలి శాంతి కుమారి మరియు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### – సర్పంచ్ పిల్లా వసుంధర వసుంధర



**బొబ్బిలి, నవంబర్ 22: మేజర్ న్యూస్ :** మండలంలోని కమ్మవలసలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను శనివారం సర్పంచ్ పిల్లా వసుంధర పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొబ్బిలి మండలం, కమ్మవలస పంచాయతీ, ముత్తావలస గ్రామంలో మామిడి, జీడి తోటలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పర్యవేక్షించించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మామిడి తోటలలో జరుగుతున్న ట్రెంచ్ పనులను మరియు గట్లు వేయుట పనులను గ్రామంలో ఉన్న రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. అలాగే పండ్లతోటలు సాగు చేసే రైతులకు ఉపాధి హామీ క్రింద ప్రభుత్వం సహాయం చేయనుందని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పండ్లతోటలు పెంచాలని లక్ష్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఉపాధి హామి కూలీలకు క్రమం తప్పకుండా మస్టర్లు వేసి అకౌంటులో డబ్బులు పడే విధంగా చూడాలని, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ ను ఆదేశించారు.

## పదవ తరగతి విద్యార్థులకు డెల్టా పరీక్షలు : ఎంఇఓ రమేష్



**బొబ్బిలి, నవంబర్ 22: మేజర్ న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఆంగ్ల భాష సామర్థ్య ఆధారిత ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ఆంగ్లభాష ఉపాధ్యాయుల సంఘం (డెల్టా) సభ్యులు అభినందనీయులని బొబ్బిలి మండల విద్యాశాఖ అధికారి రమేష్ అన్నారు. శనివారం స్థానిక గొల్లపల్లి వేణుగోపాల మున్సిపల్ హైస్కూల్లో డెల్టా పరీక్ష మాదిరి ప్రశ్నా పత్రాలను సభ్యులతో కలిసి విడుదల చేసారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెల్టా అధ్యక్షుడు ఎం విజయ మోహన్ రావు ఆధ్వర్యంలో గత 15 ఏళ్లుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పదవ తరగతి ఇంగ్లీష్ పాఠ్యాం శాలపై పోటీ పరీక్ష నిర్వహించడం వల్ల విద్యార్థు లకు ఎంతో ఉపయోగకరం అన్నారు. ఈ సందర్భంగా విజయ మోహన రావు మాట్లాడుతూ. ఈ ఏడాది డిసెంబర్ 21 ఆదివారం నాడు డెల్టా ఎసిఇపి టెస్ట్ ను బొబ్బిలిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన మాదిరి ప్రశ్నపత్రాలను అన్ని పాఠశాలకు పంపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాస రావు, సభ్యులు పళ్ళ సత్యనారాయణ, వి.ఝాన్సీ రాణి, జి.కళ్యాణి, ఏం.శ్రీదేవి, బి.రామకృష్ణ, పి.శ్రీనివాస్ రావు, బి.రాకేష్, కే.గోపాల్ బొబ్బిలి మండల ఆంగ్ల భాషోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులుపైన గ్రామ సభలు

### – పలుగ్రామాలో సభలకు జనం కొరత



**తెర్లాం నవంబరు 22 మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకం కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం పంచాయితీ గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ఎ.పి. ఓ. సుశీల ఆధ్వర్యంలో స్థానిక పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ బి.రూప అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు స్థానిక కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నూతన విధానంతో ప్రారంభం కానున్న ఉపాధి పనులు ను వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

అలాగే ఎ.పి.ఓ. సుశీల మాట్లాడుతూ 32 గ్రామ పంచాయితీల లో జరుగు గ్రామ సభలు ప్రత్యేక రీతిలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మూడు విషయాలు తెలియ జేశారు. ఈకేవైసిలో చనిపోయిన వారిని తొలగించడం అలాగే గ్రామంలో లేనివారి జాబ్ కార్డ్స్ తొలగించడం జరుగుతుంది అని ఆమె అన్నారు. ఈ గ్రామ సభలు లో జాబ్ కార్డులు రీ వెరిఫికేషన్ అనేది యాప్ ఇచ్చి ఒకవేళ మరల జాబ్ కార్డులు కావాలంటే ఆ యాప్ లో ఎస్. అని పెట్టాలన్నారు. పని కావాల్సిన వారికి డిమాండ్ తీసుకోవటానికి గ్రామ సభ ద్వారా ధరకాస్తు చేసుకోవచ్చునని ఆమె అన్నారు. కార్య క్రమంలో వారితో పాటు ఎం.పి.టి.సి. గొండే ల ఆనంద రావు పంచాయితీ సెక్రటరీ ఈ.సి.బుజ్జి సాంతిక సహాయకులు క్షేత్ర సహాయకులు వేతన దారులు తదితరులు పాల్గొన్నారు.

# నివాస గృహాలకు శాశ్వత ఇల్లు పట్టా

## – స్వమిత్రి గ్రామ సభలు ద్వారా నివాస గృహా సర్వే – ఎంపీడీవో ఎన్.అర్జునరావు



**మక్కువ, నవంబర్ 23, (మేజర్ న్యూస్) :** స్వమిత్ర గ్రామ సభల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివాస గృహస్తులకు శాశ్వత ఇల్లపట్టాలు ఇవ్వనున్నట్టు మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ అర్జునరావు తెలిపారు. శనివారం నాడు మండలంలో చప్పబుచ్చంపేట పంచాయితీ లో చప్ప బుచ్చింపేట , పాయక పాదు గ్రామంలో శ్ ఇళ్లకు శాస్విత ఇంటి పట్టాలు అందజేసేందుకు ఇల్లు, ఖాళీ స్థలాలు గుర్తించి గ్రామ సభలో ఆమోదం తెలిపియున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇంతవరకు భూములకు శాస్విత పట్టాలు ఉండేవి. ఇప్పుడు ఇళ్లకు కూడా శాశ్వత పట్టా ప్రభుత్వం కల్పించాలని ఉద్దేశంతో ఈ స్వామిత్వ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మక్కువ మండలములో గల 24 రెవిన్యూ గ్రామాలలో సర్వే జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డిఎల్‌పిఓ, ఎం.నాగభూషణరావు మాట్లాడుతూ.. స్వర్ణ పంచాయతీలో ఇంటి పన్ను కట్టుటకు ఆన్లైన్ విధానం ద్వారా, ఫోన్లోనే ఇంటి పన్ను చెల్లించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించినందున దాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# అన్నదాతలకు ధాన్యం విక్రయించే ప్రక్రియ సులభతరం

## – రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం...ఎంపీపీ రామారావు – 7337,359,375 నంబర్ కు హాయ్ అని సందేశం పంపాలి



గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్ న్యూస్:ధాన్యం విక్రయిస్తున్న అన్న దాతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా సేవలను మరింత సులభతరం చేస్తూ కూటమి ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకోవడం జరిగిందని మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు వెల్లడించా రు.మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో శనివారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు.కొనుగోలు కేంద్రా లకు దాన్యం విక్రయిస్తున్న రైతులు ప్రభుత్వం కేటాయించిన 7337, 359,375 నెంబర్ కు వాట్సాప్ ద్వారా సందేశమును పంపించాల్సి ఉందని ఎంపీపీ రామారావు తెలిపారు. వాట్సప్ నెంబర్ కు మెసేజ్ పంపిన వెంటనే సేవల వినియోగంపై ఏ వన్ వాయిస్ అవగాహన కల్పి స్తుందన్నారు.తొలుత రైతులు ఆధార్ నెంబరు నమోదు చేసుకుని పేరును ధ్రువీకరించాల్సి ఉందని తెలిపారు.అనంతరం ధాన్యం విక్ర యించే కేంద్రం తేదీ సమయం ఎన్ని బస్తాలు విక్రయిస్తారో నమోదు చేయాలన్నారు.

వెంటనే స్లాట్ బుక్ అయినట్లు కూపన్ కోడ్ వస్తుందని ఎంపీపీ రామారావు వెల్లడించారు. దీంతో రైతులు సులభంగా తమ ధాన్యమును విక్రయించే తేదీ సమ యాన్నిబట్టి తాను ఎంచుకున్న కొను గోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యమును విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు.రైతులు ధాన్యం కొను గోలు కేంద్రాల వద్ద గంటలు,గంటలు వేచి ఉండకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈవిధానమును ప్రవేశ పెట్టడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల నుంచి సత్వరమే ధాన్యం కొనుగోలు చేయాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈమేరకు రైతులు ధాన్యం ను విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని ఈసందర్భంగా ఎంపీపీ రామా రావు కోరారు.

# పరిసరాల పరిశుభ్రత ముఖ్యం : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామ పంచాయతీలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అడ్డూరి లలితకుమారితో కలిసి చెత్త నుండి సంపద కేంద్రమును పరిశీలించారు.అదే విధంగా గ్రామంలోని ఆయా వీధులలో పర్యటించి పరిసరాలను పరిశీ లించడం తోపాటు పారిశుద్ధ్యం మెరుగుకు సంబంధించి తగు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మిగిలిన వారికి స్ఫూర్తిగా ఉండాలని కోరారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త సేకరణ బండిలో మాత్రమే వేయాలన్నారు.గ్రామ పంచా యతీలో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలు ఆదాయమును సమకూర్చు కోవాలని తెలిపారు.గ్రామాల్లో సేకరించిన తడి చెత్త పొడి చెత్తను వేరు వేరుగా వేయాల్సి ఉందన్నారు. షాపుల యజమానులు విధిగా షాపుల ముందు డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ఎప్పటి కప్పుడు పారిశు ధ్యమును మెరుగు పరిచేందుకు చర్యలు చేపడుతు న్నామని పేర్కొన్నారు.పక్కా కాలువల్లో కూడికలు తొలగించిన అనం తరం దోమల నివారణకు బ్లీచింగ్, ఫినాయిలు వేయించడం జరుగు తుందన్నారు. రక్షిత మంచి నీటి పథకాలు, మంచినీటి బోరు బావుల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపంలోని పక్కా కాలువల్లోకి మళ్లించడం జరుగుతుందన్నారు. ఈపరిశీలనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అడ్డూరి లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో "ముస్తాబు" కార్యక్రమం : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 22,మేజర్ న్యూస్:పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రా ల్లో విధిగా ముస్తాబు కార్యక్రమము ను నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు.మండల పరిధిలోని గిజబ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంను శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలించారు. ఈసందర్భంగా అంగన్వాడి కేంద్రంకు వస్తున్న పిల్లలకు మెనూ ప్రకారం వండే వంటలను పరిశీలించి రుచి చూశారు.అనంతరం మండల పరి షత్ అభి వృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లలు చక్కగా ఉండేలా అంగన్వాడి వర్కర్లు చూసుకోవాలని పేర్కొన్నారు. గర్భిణీలు,బాలింతలకు రక్తహీనత నివారణ ధ్యేయముగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమును అంద జేయడం జరుగుతుందన్నారు.ఈ మేరకు గర్భిణీలు, బాలింతలు అంగ న్వాడీ కేంద్రాలు ద్వారా అందజేస్తున్న పౌష్టి కాహారమును విధిగా తీసుకో వాలని కోరారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు, బాలింతలు విధిగా తీసుకోవాలని కోరారు.ఈ పరిశీలనలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇప్పలవలసలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సీతానగరం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** మండలంలోని ఇప్పుడు వలస రైతు సేవ కేంద్రంలో డానిన్ కొనుగోలు కేంద్రాన్ని సహ కార సంఘ అధ్యక్షులు బులిటి మోహ న్రావు స్వచ్యాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు మాజీ సర్పంచ్ ఉడుముల సూర్యనారాయణలు కలిసి ప్రారంభించారు ఎమ్మెల్యే సూచన మేరకు ప్రారంభించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


### 14వ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు

## అరసాడ విద్యార్థి ఎంపిక



**బలిజిపేట నవంబర్ 22 మేజర్ న్యూస్ :** మండలంలోని అరసాడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 14వ రాష్ట్ర స్థాయి బాలికల వాలీబాల్ పోటీలకు ఎస్.కావ్య ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు తెలిపారు. ఈ విద్యార్థి అండర్ 14 వాలీబాల్ బాలికల పోటీలలో మండలం నుంచి జిల్లా నుంచి డివిజన్ స్థాయి నుంచి రాష్ట్ర బాలికల వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల రాష్ట్ర ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో పిడి బాలకృష్ణ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## శ్రీసత్యసాయిబాబా శతవర్షిణి జయంతికి ముమ్మరంగా ఏర్పాట్లు



**సీతానగరం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** మండలంలోని మరిపివలస గ్రామంలో జిల్లా మహిళా సేవాదళ్ జాయింట్ కోఆర్డినేటర్ బొంగు వరలక్ష్మి, మరిపివలస సమితి కన్వీనర్ బొంగు చిట్టిరాజుల ఆధ్వర్యంలో భక్తజనం ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. ఆదివారం బాబా 100వ పుట్టినరోజు సందర్భంగా నగర సంకీర్తన, శ్రీసత్యసాయి అష్టోత్తర పూజ, స్వామి ఊయలసేవ, 2వేల మందికి అన్న సంతర్పణ, స్వామి పల్లకిసేవ, కేకుకోత, మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించాలన్నారు.

## ఘనంగా శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు నిర్వహణ

### – ఇంటింటికి శ్రీసత్య సాయిబాబా ఫోటోలు పంపిణీ
### – నేడు రావివలసలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**గరుగుబిల్లి , నవంబరు 22, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావి వలస గ్రామంలోని శ్రీ సత్య సాయి బాబా మంది రంలో శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భగవాన్ శ్రీసత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలలో భాగముగా శనివారం రావివలస గ్రామంలోని శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీసత్య సాయిబాబా ఫోటోలను పంపిణీ చేశారు.శ్రీసత్య సాయి బాబా శతజయంతి ఉత్సవా లు సందర్భంగా శ్రీసత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.అదే విధముగా శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలలో భాగముగా ఆదివారం మహా అన్నప్రసాద విత రణ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని శ్రీసత్య సాయి సేవా సమితి సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసా దమును స్వీకరించాలని కోరారు.

## నేడు తోటపల్లి ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకార కార్యక్రమం



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి మరియు శ్రీకోదండ రామస్వామి ఆలయాల నూతన ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం ఆది వారం నిర్వహించేందుకు దేవ స్థానం అధి కారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు తోట పల్లి శ్రీవెంకటేశ్వర స్వామి మరియు కోదండరామ స్వామి ఆలయాల ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా తోటపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు మార్కొండ పకీరునాయుడుతో పాటు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ప్రమాణస్వీకారం చేయను న్నారు. ఈనేపథ్యంలోనూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా నియమితులైన తోటపల్లి గ్రామానికి చెందిన మార్కొండ పకీరు నాయుడుతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులుగా రెడ్డి రాజేశ్వరి, సంబంగి పకీరునాయుడు, గరుగు బిల్లి మీనా,వావిలపల్లి పద్మజ, ముచ్చకర్ల నారాయణరావు,ఆరిక జానకి, బొమ్మాలి సుభాషిని, భగవాన్ వరప్రసాద్ మిస్రో,ఎస్ లక్ష్మీ,మరడాన కృష్ణమునాయుడు తోపాటు ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పల చార్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వ రస్వామి మరియు శ్రీకోదండరామ స్వామి ఆలయాల నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార మహెూత్సవ కార్యక్రమానికి కురుపాం నియోజక వర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి హాజరుకానున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం కార్యనిర్వ హణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.

## కాశాపేటలో ధాన్యం కొనుగోలు ప్రారంభం



**సీతానగరం, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసు కోవడంతో పాటు ప్రభుత్వం ప్రకటిం చిన మద్దతు ధరల పొందాలని మండల పరిధిలోని నీటి పారు దల సంఘం ప్రెసిడెంట్ టి.వెంకటప్ప నాయుడు. మాజీ సర్పంచ్ తేలు శేఖర్ అన్నారు. మండల పరిధిలోని కాశాపేట గ్రామంలో రైతు సేవా కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రమును స్థానిక టిడిపి నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో వాళ్లు మాట్లా డుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు దాన్యమును విక్రయించి మద్దతు ధరను పొందా లని . రైతుల కష్టాలను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం రైతులే దేశానికి వెన్నె ముకగా భావించి రైతుల సంక్షేమం కోసం పండించిన ధాన్యము విక్రయించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన నాటు సారాను ధ్వంసం చేసిన పోలీసులు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** డిప్యూటీ కమీషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ విజయనగరం వారి ఉత్తర్వులు మేరకు పాలకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 6, 7, 8 మరియు 9 నెలలలో 25 నాటు సారాయి కేసులలో సీజ్ చేసిన (636 లీటర్లు) నాటు సారాయిని మరియు 30 బెల్ట్ కేసులలో సీజ్ చేసిన (180 పరిమాణం) కలిగిన 232 మద్యం సీసాలను(42 లీటర్లు) పాలకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏ.సంతోష్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పార్వతీపురం మన్యం జిల్లా వారి పర్యవేక్షణలో ధ్వంసం చెయడమైనదని సీఐ కె.సూర్య కుమారి తెలియజేసి నారు. ఈ కార్యక్రమమంలో ఎస్సైలు ఎల్.తిరుపతిరావు, జి.ఫనేంద్రబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం



**శృంగవరపుకోట, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో ప్రారంభించిన "అభ్యుదయం సైకిల్ యాత్ర" విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ ఆదేశాలతో, విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఉత్తర్వులతో ఈ రోజు విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలో విశేష స్పందనతో కొనసాగింది. సైకిల్ ర్యాలిను ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ఎస్.కోట ఆకుల డిపో వద్ద జండా ఊపి ప్రారంభించారు. అక్కడ విద్యార్థులు, యువతతో ఏర్పాటు చేసిన 1972 ఆకారం మరియు సంకల్ప రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అక్కడ నుండి అభ్యుదయం సైకిల్ ర్యాలి కోలాటాలు, బల్ల వేషాలు, వాయిద్యాలు, డిజెల నడుమ ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి దేవి బొమ్మ జంక్షన్ వద్దకు చేరుకుంది. దేవి బొమ్మ జంక్షన్ వద్ద వివేకానంద కళాశాల విధ్యార్థులతో గంజాయి మరియు మాదక ద్రవ్యాల పై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాటలాడుతూ ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ప్రారభించడం గర్వించదగ్గ విషయం అని కొనియాడారు. సమాజంలో మార్పు కోసం చేపడుతున్న ఈ అభ్యుదయం సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా ప్రజలందరినీ కోరారు. రాష్ట్రవ్యాప్తంగా యువతను మత్తు పదార్థాల నుండి రక్షించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక అనేక అవగాహన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. యువత భవిష్యత్తును కాపాడేందుకు విద్యాసంస్థలను మత్తు రహిత ప్రాంతాలుగా మార్చడం అవసరం అన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా విశాఖపట్నం రేంజ్ పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారన్నారు. యువత దేశ భవిష్యత్తు. కుతూహలం, ఒత్తిడి, స్నేహితుల ప్రభావం వంటి కారణాలతో మత్తు పదార్థాలకు దగ్గరవకుండా జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. మత్తు పదార్థాల వినియోగం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. తల్లితండ్రులు పిల్లల ప్రవర్తన, పరిచయాలు, ఒత్తిడి పరిస్థితులపై క్రమం తప్పకుండా దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. తదుపరి ఈ అభ్యుదయం సైకిల్ ర్యాలి భవాని నగర్, బోడ్డవర జంక్షన్, కిస్తలపాలెం మీదుగా యువత, విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిస్తు తాటిపూడి వద్ద గంట్యాడ మండలంలోకి ప్రవేశించింది. విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణ రావు మరియు రూరల్ ఎస్ఐ అశోక్ కుమార్‌లు గంట్యాడ మండలంలోకి ప్రవేశించిన సైకిల్ ర్యాలికు ఘనంగా స్వాగతం పలికారు. తాటిపూడి ఎ.పి. మోడల్ స్కూల్ విదార్థులతో కలిసి సైకిల్ ర్యాలి కొండతామరాపల్లి జంక్షన్‌కు చేరుకొని అక్కడ గంజాయిపై యాంటి డ్రగ్స్ స్లొగన్స్తో అవగాహన కార్యక్రమం చేపట్టి కరపత్రాలు పంచిపెట్టారు. తదుపరి సైకిల్ ర్యాలీ కొర్లం, లక్కిడం మీదుగా నరవ గ్రామం చేరుకొని అక్కడ మానవహారం చేపట్టి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట పోలీస్ స్టేషన్ సిఐ వి.ఎన్.మూర్తి, విజయనగరం రూరల్ సిఐ బి.లక్ష్మణ రావు, విజయనగరం 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ట్రాఫిక్ సిఐ సి.హెచ్.సురినాయుడు మరియు ఎస్ఐలు, వివిధ ప్రైవేటు మరియు గవర్నమెంటు పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చెయ్యాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, అమలుకు ఇచ్చిన ఉత్తర్వుల కాపీలను సిఐటియు ఆధ్వర్యంలో పాలకొండ డివిజన్ కేంద్రంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను నోట్ పై చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని, మరోసారి తేటతెల్ల మైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ లో ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని, చెప్పారు. బీహార్ ఎన్నికల అనంతరం నోట్ పై చేయడంతో తన కుటిలత్వాన్ని బయట పెట్టుకుందని, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై లేబర్ కోడ్‌ల రద్దుకు, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ,కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సిఐటియు పాలకొండ మండల కార్యదర్శి కాద రాము, రైతు సంఘం సీనియర్ నాయకులు అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు, భవన నిర్మాణ కార్మికులు ఎస్.గంగరాజు, ఎం.సత్యనారాయణ, సి.హెచ్.శంకర్రావు, ఆర్.ప్రసాదు, ఎ.ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన కల్పించిన ప్రొహిబిషన్&ఎక్సైజ్ శాఖ



**సీతానగరం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ప్రిన్సి పాల్ ఎల్.దాలినాయుడు ఆధ్వర్యంలో సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి సబ్ ఇన్స్పెక్టర్ కె.మురళి విద్యార్థులకు మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలుగు అనార్ధాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ మేరకు వాళ్ళు మాట్లాడుతూ ఎక్కడైనా క్రయ విక్రయాలు జరిగినా, రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే తమకు తెలియ జేయాలని సమాజాన్ని మత్తు నుంచి కాపాడే బాధ్యత యువత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రొహిబిషన్&ఎక్సైజ్ శాఖ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అసెంబ్లీకి గంగుబూడి విద్యార్థి మనోజ్



**లక్కవరపు కోట, నవంబర్ 22 (మేజర్ న్యూస్) :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజ్యాంగ దినోత్సవ వేడుక"లలో భాగంగా మండల, నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని ప్రధమ స్థానంలో నిలిచిన గంగు బూడి జడ్పీ హై స్కూల్ విద్యార్థి వానపల్లి మనోజ్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శారదాదేవి,ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, మండల విద్యాశాఖాధి కారులు మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేసారు. కాగా జిల్లాలో 7 నియోజకవర్గాల నుండి 7మంది ఎంపిక కాగా ఎస్.కోట నియోజకవర్గం నుండి మనోజ్ ఎంపిక కావడం పట్ల పలువురు మేధావులు హర్షం వ్యక్తం చేసారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన వారిని ప్రభుత్వమే అన్ని సౌకర్యాలను కల్పించి అమరావతిలోని రాష్ట్ర అసెంబ్లీలో కూర్చుని మాక్ అసెంబ్లీ సమావేశం నిర్వహించి మాట్లాడే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.! అందుకు గాను విద్యార్థులను ఈ నెల 23వ తేదీకి అమరావతి చేరుకోవాలి అని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి అని ఎచ్ ఏం తెలిపారు. ఈ సమావేశాల్లో పాల్గొనే మనోజ్ పాఠశాలలో చురుగ్గా వుంటూ బాగా చదువు తు అన్ని పోటీ పరీక్షలలో పాల్గొని గెలుపొందుతూ పాఠశాల పేరును జిల్లా స్థాయికి తీసుకొని వెళ్ళాడు అని ఇప్పుడు అసెంబ్లీ లో పాల్గొని ఎస్ కోట నియోజకవర్గం సమస్యలు అభివృద్ధి పై మాట్లాడే అవకాశం రావడం ద్వారా మళ్ళీ ఈ పాఠశాల పేరున రాష్ట్ర స్థాయికి తీసుకుని వెళ్లడం సంతోషంగా ఉందని ఎచ్ ఏం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్ పక్కా భవనాలకు నిధులు మంజూరు

## – డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడి – స్థలాలు మంజూరు చేసిన వెంటనే పనులు ప్రారంభం



**గరుగుబిల్లి, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యమును పటిష్ఠం చేసే దిశగా ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ లకు సంబంధించి పక్కా భవనాలు నిర్మాణంకు నిధులు మంజూ రు చేయడం జరుగుతోంది. ఈనేప థ్యంలో మండల పరిధిలోని రావు పల్లి, రాయిందోరవలస, చినగుడబ గ్రామ పంచాయతీల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు పక్కా భవనాలు నిర్మాణం నిమిత్తం నిధులు మంజూర య్యాయని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. పక్కాభవనాలు నిర్మాణంకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు స్థలం కేటాయించాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. స్థలాలు కేటాయించిన అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుం దని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ లకు పక్కా భవనాలు నిర్మాణంకు సంబంధించి గతంలో ఉన్నతాధికారులకు తెలియ జేయడం జరిగిందన్నారు. ఈమేరకు చినగుడబ, రాయిందొరవలస, రావు పల్లి గ్రామ పంచాయతీల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు పక్కా భవనాలు నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు అయ్యాయని డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలిపారు.

# పరిశుభ్రత,ఆరోగ్యకర జీవనశైలితో వ్యాధులు దూరం

## – ఆరోగ్య అంశాలపై అవగాహన పెంపొందించాలి – ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్







**పార్వతీపురం రూరల్,నవంబర్22, మేజర్ న్యూస్ :** పరిశుభ్రత, ఆరోగ్యకర జీవనశైలితో వ్యాధులు దరి చేరవని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. వెంకంపేట గ్రామంలో వైద్య బృందంతో కలిసి శనివారం సందర్శించారు.గ్రామస్తులతో మాట్లాడి ఆరోగ్య సమాచారం మరియు అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకున్నారు.సంచార చికిత్స శిబిరం ద్వారా దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులకు పక్కాగా తనిఖీలు నిర్వహించి వారి ఆరోగ్యం ఏ మేరకు మెరుగు అవుతుందో పరిశీలించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జీవన శైలి, ఆహార నియమాలను మార్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మరింతగా మెరుగు పరుచుకోవచ్చు అని తెలియజేసారు. ప్రతీ ఒక్కరూ డ్రైడే పాటించాలని తద్వారా దోమల ద్వారా వచ్చే రోగాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వెల్నెస్ కేంద్రంలో సిబ్బందితో సమీక్షించి ఆరోగ్య సర్వే లపై ఆరా తీసి ఆన్ లైన్ నమోదులో పురోగతిని పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సి.డి, ఆర్.బిఎస్.కే, లెప్రసీ, శాన్స్ సర్వేలను పారదర్శకంగా నిర్వహిస్తూ వ్యాధి లక్షణాలను గుర్తించాలన్నారు. క్యాన్సర్ లక్షణాలు గుర్తించడంలో దృష్టి సారించాలన్నారు.ఆరోగ్య అంశాలపై ప్రజలకు అవగాహన పెంపొందించే బాధ్యత మనదేనన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా మలేరియా అధికారి సూర్యనారాయణ, విస్తరణ అధికారి వాసుదేవరావు, శ్రీరాములు నాయుడు, పర్యవేక్షకులు జయగౌడ్, నాగమ్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని

# ఆపాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్

## – కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు





**పార్వతీపురం, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కేంద్రాన్ని ఒప్పించి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేయించి వాటి నిర్మాణం చేపట్టి వాటిలో 7 వైద్య కళాశాలను ఆయన హాయంలోనే పూర్తి చేసి అందులో 5 ప్రారంభించి అందు బాటులోకి తీసుకురావడం కూడా జరిగినది. ఐతే 2024 ఎన్నికల్లో అధికార మార్పిడి జరిగి కూటమి ప్రభుత్వం పాలన చేపట్టిన దరిమిలా మిగతా వైద్య కళాశాలలను పూర్తి చేసి ప్రజలకు అందించాల్సింది పోయి డబ్బులు లేవనే సాకుతో 10 వైద్య కళాశాలను తన వారికి, అనుయాయులకు వేల కోట్లాది రూపాయలు విలువ చేసే వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయం ఎంత మాత్రం ప్రజా వ్యవస్థకు తీరని అన్యాయం జరుగుతుంధని మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్నారని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం చేపట్టి ప్రజల మద్దతుతో కోటి సంతకాలు సేకరణ చేసి రాష్ట్ర గవర్నర్‌ను కలిసి వాటిని అందచేసి ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని ఆపాలని కోరడం జరుగుతుంధని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు శనివారం పురపాలక సంఘం 22వ వార్డు పరిధిలో గల ప్రధాన రహదారి సౌందర్య థియేటర్ రోడ్డు కూడలి వద్ద బహిరంగ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయాన్ని వివరిస్తూ వారి మద్దతు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షులు గొర్లి మాధవరావు, కౌన్సిలర్ సభ్యులు సువ్వాడ లావణ్య, నిమ్మ కాయల సుధీర్, వండాన నేతాజీ, వైఎస్ ఎంపీపీ బంకురూ రవి కుమార్, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు సరివిశెట్టి శ్రీనివాసరావు, బంకపల్లి వాసుదేవరావు, దేవుపల్లి నాగరాజు, కాగాన ప్రకాష్, పాత గౌరీశంకరరావు, కోల సుధాకర్, ఆకుల శ్రీనివాసరావు, సర్పంచ్లు పెండ రమణ, పండు, స్థానిక నాయకులు చింతాడ శైలజ, అలజంగి జితేంద్ర, చింతాడ రాజేష్, బుగత నాగరాజు, బొంగు సురేష్, బత్తుల శ్రీనివాసరావు, కోరాడ చిట్టి, రెడ్డి, సారిక ఉమాదేవి, బొండ పల్లి చంటి, పతిగుళ్ళ రాము, చెరుకుబిల్లి వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి యువ నాయకులు రాపాక అనంత్ కుమార్తెను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణం సారికవీధికి చెందిన టిడిపి యువ నాయకులు రాపాక అనంత్, రేవతి దంపతుల కుమార్తెను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆశీర్వదించారు. రాపాక అనంత్ దంపతుల ఆహ్వానం మేరకు శనివారం ఎమ్మెల్యే విజయచంద్ర వారి స్వగృహానికి విచ్చేశారు. పాపను ఆశీర్వదించారు. తమ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే రావడంతో అనంత్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తో పాటు టిడిపి నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్,గణేష్, పాలకొండ రాజశేఖర్, తదితరులు పాల్గొని పాపను ఆశీర్వదించారు.

# గడ్డి మందు తాగిన యువతి మృతి



**సీతానగరం నవంబర్ 22 మేజర్ న్యూస్ :** మండలంలో చినబోగిలి గ్రామానికి చెందిన చొక్కా అనూష(19) గడ్డి మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడి మృతి చెందిన చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఈ మేరకు సీతానగరం ఎస్సై రాజేష్ అందించిన వివరాల ప్రకారం తన చిన్న కుమార్తె అయిన అనూషకి వివాహం చేయడానికి తన కుటుంబ సభ్యులు నిశ్చయించుకున్నా మని తన వివాహ నిమిత్తం ఉన్న పొలం . ఇల్లు అమ్మి తనకు పెళ్లి చేయడానికి తాము నిశ్చయించుకోగా తన కుమార్తె తన పెళ్లి కోసం ఇల్లు . పొలం అమ్మవద్దని తాను ఇప్పట్లో పెళ్లి చేసుకోను అని చెప్పిందని కానీ తాము తన అమ్మాయికి పెళ్లి చేసే ఉద్దేశంతో పెళ్లి సంబంధాలు చూడటంతో సదరు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని తన కుమార్తె అనూష శుక్రవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తమ ఇంటి వద్ద గడ్డి మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిందని ఆమెని పార్వతీపురం హాస్పిటల్కి తీసుకొని వెళ్లగా శనివారం ఉదయం పార్వతీపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని. మృతురాలు తండ్రి చుక్క శీను రిపోర్ట్ ఇవ్వడం జరిగిందని ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# త్రాగునీటి ప్లాంట్ నిర్మాణంకు స్థల పరిశీలన



**పాచిపెంట, నవంబర్ 22, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పాచిపెంటలో 100 కోట్ల రూపాయలతో త్రాగునీటి స్కీము నిర్మాణానికి స్థల పరిశీలన నిమిత్తము పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. శనివారం మండల కేంద్రంలో మెగా వాటర్ ప్లాంటేషన్ ప్రక్కన స్థల పరిశీలన చేశారు. 2018 సంవత్సరంలో పై స్కీం నిమిత్తం అప్పటి అధికారులు ప్రతిపాదనలు పంపించినట్లు ఎం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఆయనతోపాటు సూపరిండెంట్ ఇంజనీరు స్థానిక ఇంజనీర్లు తదితరులు హాజరయ్యారు.

# బోధనా అంశాల్లో మెలకువలను, తరగతి గదిలో అమలు చేయాలి

: ఎంఈఓ, కె. రాంబాబు



**హిరమండలం, నవంబరు22, మేజర్‌న్యూస్:** క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల్లో టీచర్లు నేర్చుకున్న, బోధనా అంశాల మెలుకువలను, వారి పాఠశాల తరగతి గదిలో, విధిగా అమలు చేయాలని ,హిరమండలం మండల విద్యాశాఖ అధికారి, కె. రాంబాబు ఆదేశించారు .శనివారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద, నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని, ఆయన పర్యవేక్షించిన సందర్భంగా, మాట్లాడుతూ, విద్యార్థుల్లో సంఖ్య జ్ఞానాన్ని అభివృద్ధి చేయాలంటే , ఉచ్చరణలో దోషాలు లేకుండా , విద్యార్థుల లాంగ్వేజ్ అభివృద్ధికి, ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఆయన సూచించారు.తరగతి గదిలో ప్రతి ఉపాధ్యాయుడు, స్లో లెర్నర్స్ పై ఫోకస్ చేయాలని, ఆయన పేర్కొన్నారు. మండలంలో పనిచేస్తున్న సబ్జెక్టు టీచర్ల అందర్నీ, ఒకే చోటికి చేర్పించి, కాంప్లెక్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఎంఈఓ అన్నారు. ఈ విధానం,వల్ల ఆయా సబ్జెక్టులో, మోడల్ లెసన్లు, మరియు, ఇతర అంశాలు, ఒకరికి, ఒకరు, షేర్ చేసుకోవడం వల్ల, మంచి ఫలితాలు వస్తాయనే ఉద్దేశంతో, ఈసారి ఈ కాంప్లెక్స్ సమావేశంలో, ప్రభుత్వం చేర్పులు, మార్పులు, చేసిందని, ఎంఈఓ రాంబాబుఅన్నారు. వచ్చేనెల 5న .ప్రభుత్వ నిర్వహించనున్న, మెగా పిటిఎం సమావేశానికి, ముందుగా ,ఎస్ఏ 1, మార్కులను, ఆన్లైన్ చేసి, విద్యార్థులకు, ప్రోగ్రెస్ కార్డులో ఆయా మార్కులను నమోదు చేసి, ప్రోగ్రెస్ కార్డులను సిద్ధం చేయాలని, ఆయన ఆదేశించారు. అనంతరం, 10వ తరగతి ఫిజికల్ సైన్స్, వంద రోజుల యాక్షన్ ప్లాన్ పుస్తకాన్ని, ఎంఈఓ విడుదల చేశారు. అనంతరం ప్రైమరీ మరియు సబ్జెక్టు కాంప్లెక్స్ తరగతులను, ఆయన పర్యవేక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు .ఎం ఈవో 1, ఎస్. దాలయ్య, క్లస్టర్ కాంప్లెస్ హెచ్ఎం, టి . కేశవరావు,మరియు పలువురు ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, ఎంఆర్సి స్టాప్, మరియు ఐఇఆర్పి సిబ్బంది, పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికుల ఆందోళన



**అరకులోయ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికులు శనివారం ఆందోళన చేపట్టారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకువస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కార్మికులు మూకుమ్మడిగా నిరసన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నాలుగు లేబర్ కోడ్ల జీవోను తప్పుపడుతూ స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద కార్మికులు ఆ జీవో కాపీలను తగులబెట్టారు.సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని,వాటిని ఆధునికరించి అమలు చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలో వాస్తవం లేదన్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం చెబుతున్నదంతా శుద్ధ అబద్ధమని,వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మికవర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో పలు కార్మిక వ్యతిరేక మార్పులను చొప్పించారని ఆయన విమర్శించారు.ఉదాహరణకు ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా,లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి.ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్పు చేర్పులు చేశారని,300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీల కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారంగా పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చని,ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలకు ఆయుధం ఇస్తున్నారని,ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేట్లకు అనుకూలంగా అందిస్తున్నారని ఆయన చెప్పారు.అంతేకాకుండా సంఘంకు హక్కు లేకుండా చేయడంతో పాటు కనీస వేతనం,పర్మినెంట్ ఇతర కార్మిక మౌలిక సౌకర్యాలు ఆడకుండా గొంతు నొక్కే పనిని బిజెపి చేస్తుందని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న వైసిపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ కి అనుకూలంగా ఉంటూ నరేంద్ర మోడీకి కార్పొరేట్లకు మద్దతు తెలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకు పెద్ద ఎత్తున కేంద్రంపై ప్రతిఘటన చేసేందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ అల్లూరి జిల్లా ప్రతినిధులు దాడి రాజు, అప్పలరాజు,జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ నాయకుడు సత్యారావు,ఆదివాసీ గిరిజన సంఘం సీనియర్ నాయకుడు కిండంగి.రామారావు, కార్మికులు పాల్గొన్నారు.

## ఆరు చోట్ల క్లస్టర్ సమావేశాలు

**నరసన్నపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ఉపాధ్యాయులకు క్లస్టర్ సమావేశాలను శనివారం నిర్వహించారు. బొరిగి వలస, బాడం, ఉర్లాం, మడపాం, సత్యవరం, నరసన్నపేట బొర్డు ఉన్నత పాఠశాలలో క్లస్టర్ సమావేశాలను మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు పర్యవేక్షించారు. ఉపాధ్యాయుల బోధన మెరుగుదలకు క్లస్టర్ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి వలె నిరంతరము కొత్త విషయాలు తెలుసుకుంటూ విద్యార్థులకు బోధించాలని ఎంఈఓ సూచించారు. సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు ఉపాధ్యాయులకు క్లస్టర్ సమావేశాలు నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.



## సేంద్రీయ ఎరువుల తయారీ శిక్షణ..



**నరసన్నపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మాకివలస గ్రామం లో ప్రకృతి వ్యవసాయ బయో రిసోర్స్ సెంటర్ లో నీమాస్త్రం మరియు బ్రహ్మాస్త్రం, అగ్నిస్రం, దశపర్ణి కషాయాలు తయారీపై ఓల్డ్ ఐసిఆర్పిలు, ట్రైనీ ఐసిఆర్పిలకు ప్రకృతి వ్యవసాయ ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ తోట. రమణ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణ మాట్లాడుతూ అన్ని రకాల పంటలకు పురుగులు, తెగుళ్లు, నివారణ కొరకు ఈ కషాయాలు ఉపయోగపడుతుందని, అందుకనే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ప్రతి మండలానికి ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని. ఇక్కడ అన్ని రకాల కషాయాలు, ద్రావణాలు, గ్రోత్ ప్రమోటర్స్ లభిస్తాయిని తద్వారా రైతులకు ఖర్చు తగ్గుతుందని, పంట ఆరోగ్యకరంగా ఉంటుందని. ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి రెండవ రోజు శిక్షణ భాగంగా రమణ ఐసిఆర్పిఎస్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. రాజేశ్వరమ్మ, కమలమ్మ, పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

### - కొనసాగుతున్న పద్మావతి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




**నరసన్నపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** రక్తదానం ప్రాణదానంతో సమానమని పద్మావతి విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో పద్మావతి డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ అరవ రోజున ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కనై ఆరు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీవో కే రాము, అధ్యాపకులు పద్మనాభం, రమేష్ బాబు, రమణ మూర్తి, బాబ్జి విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చని ఉద్దానాన్ని విద్వంసం చేస్తామంటే సహించేదిలేదు




**పలాస, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో పచ్చని ఉద్దానాన్ని విద్వంసం చేస్తామంటే సహించేదిలేదని కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.శనివారం పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం వంకులూరు సంఘ భవనం ఎదుట రైతులు నల్ల బాడ్జీలు ధరించి కార్గో ఎయిర్ పోర్ట్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్ధానం పల్లెల్లో విధ్వంసకర కార్గో ఎయిర్ పోర్ట్ నిర్ణయాన్ని వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ నెల 18 న కార్గో ఎయిర్ పోర్ట్ బాధిత రైతులు పలాస ఆర్డీఓ కార్యాలయం వద్ద మహాధర్నా చేసి అనంతరం ఆర్డీఓ జి. వెంకటేష్ ను కలసి పచ్చని ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం విరమించుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేసే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారని,రైతులను నిర్బంధించి ఆఖరికి ఆర్డీఓ ను కలిసే అవకాశం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసారు.దీనిని నిరసిస్తూ ఈ నెల 21 నుంచి 26 వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం అన్ని ప్రభావిత గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా మన జాతిపిత గాంధీజీ భావజాలంతో ప్రజలు శాంతియుతంగా పోరాటం చేస్తున్నా కూడా తమ మనోభావాలు దెబ్బతినేలా చేస్తున్నారని,దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.తమ కోర్కెలు ప్రభుత్వం తీర్చని పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాము తప్ప వెనక్కి తగ్గేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్గో ఎయిర్పో పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు, లండ రామస్వామి, జోగి శ్రీదేవి, లండ హైమావతి, గుంటు సంతమ్మ,సండూపల్లి పార్వతి, గుల్ల ఈశ్వర్ రావు,గుంటు రామస్వామి,గుంటు నాగేశ్వరరావు, సుంకర రాజు,బర్రి జోగారావు, యంపల్ల కామేష్ ,కోనేరు రమేష్ తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాగులపల్లి సహకార సంఘం సేవలు అద్భుతం



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డి ఆశాలత నాగులపల్లి ప్రాథమిక సహకార సంఘమునకు శనివారం విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ విద్యార్థులు సందర్శించారు సంఘం యొక్క పనితీరు సభ్యులు అందజేస్తున్న ఆర్థిక సేవలు సంక్షేమ సేవలు పరిశీలించి తెలుసుకున్నారు, వీరికి సంఘ చైర్ పర్సన్ ఎల్లపు వెంకట భాస్కరరావు విద్యార్థులను అభినందించారు ఈ సమావేశంలో సహకార సంఘము యొక్క చట్టం,, బైలాలు, పనితీరు అకౌంటింగ్ సిస్టం అన్ని సంఘ సీఈవో మల్ల సోమచంద్ర నాయుడు విద్యార్థులకు వివరించిరి. ఇవన్నీ పరిశీలించిన మీదట యూనివర్సిటీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్స్ డి ఆశాలత మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు సభ్యులకు సంఘం చేస్తున్న ఆర్థిక సంక్షేమ సేవలు కొనియాడి, సభ్యుల షేరుదానంపై, వాణిజ్య బ్యాంకులకు మించి 15% వడ్డీని బోనస్ రూపంలో అందజేయుట మరియు చనిపోయిన సభ్యులకు రెండు లక్షల వరకు ప్రమాద బీమా మరియు పదివేల రూపాయలు దహన ఖర్చులకి ఇవ్వడం ఉత్తరాంధ్ర సొసైటీలకే నాగులపల్లి సొసైటీ ఆదర్శం అని అన్నారు సదరు సందర్శనా పరిశీలనలో యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ డి పవన్ కుమార్ ఏ ఫణికుమార్ డాక్టర్ తపస్వి మరియు సుమారు 40 మంది ఎకనామిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మండలంలో ప్రత్యేక గ్రామసభలు



**వి మాడుగుల, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో పి ఆర్. డి ఆర్ కమీషనర్ ఆదేశాల మేరకు అన్ని పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకము లో మెగా గ్రామసభలు నిర్వహించారు మాడుగుల గ్రామసభ లో ఏపీవో మురలీకృష్ణ మాట్లాడుతూ ఈ గ్రామసభల ద్వారా గతంలో తొలిగిపోయి నా జాబు కార్డ్స్ వారి వివరాలు జాబ్ కార్డ్స్ కావలసిన వారి నుండి దరఖాస్తులు జాబు కార్డ్స్ లో చేర్పులు చేసుకోవచ్చని ఆయన అన్నారు జాబ్ కార్డు కావాల్సిన వారు ఆధార్ కార్డు పోస్టల్ బ్యాంక్ ఎకౌంటు రేషన్ కార్డు జాబ్ కార్డు దరఖాస్తు ఇచ్చి జాబు కార్డు పొందవచ్చని ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన అన్నారు ఈ కార్యక్రమం మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి అధ్యక్షన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈవో రెడ్డి నాయుడు ఉపాధి హామీ పథకం ఏపీఓ మురలీకృష్ణ శ్రీనాథ్ శ్రీనివాసరావు వైస్ సర్పంచ్ జవ్వాది వరహాలు పాల సంఘ అధ్యక్షులు బండారు వరలక్ష్మి పాము వెంకట కృష్ణారావు ఉపాధి హామీ ఎఫ్ ఏ పాపాయి అమ్మ ఉపాధి హామీ మెట్లు వేతనదారులు హాజరయ్యారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి

**– కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ ల అమలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలి**




**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిపై నిరసిస్తూ అచ్చుతాపురం జంక్షన్ లో నోటును దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము మండల కన్వీనర్ కే సోమునాయుడు మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడడానికి మాత్రమే బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మరోసారి తేటతెల్లమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం 4 లేబర్ కోడ్లను తెచ్చింది. బీహార్ ఎన్నికల అనంతరం నోటిపై చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వం కుట్టిలత్వాన్ని బయట పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ రద్దుకు భవిష్యత్తు పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురిటి చిన్న, కాకి రాజు, పి చౌడప్పరావు, పి ప్రసాద్, ఏ రమణ, శ్యాము, బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దోసూరు హైస్కూల్లో విద్యార్థులకు కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం

**– అచ్చుతాపురం సిఐ ఆర్ వి వి ఎస్ ఎస్ చంద్రశేఖర రావు**



**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** కొత్త క్రిమినల్ చట్టాలపై స్థానిక సీఐ ఆర్ వివిఎస్ఎస్ చంద్రశేఖరరావు అచ్యుతాపురం మండలం దోసూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం సీఐ మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాల పై అవగాహన అవసరమని, పాత చట్టాలు స్థానంలో కొత్త చట్టాలు రావడం జరిగిందని, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం చట్టాలపై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దోసూర్ హై స్కూల్ హెచ్‌ఎం ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలమంచిలి మార్కెట్ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం



**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి పట్టణంలో ఎలమంచిటి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా రాష్ట్రా రోడ్లు అభివృద్ధి చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ , బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసి నాయుడు మునిసిపల్ చైర్మన్ పిల్లా రామకుమారి పాల్గొని, చైర్మన్ గా తట్టా లోవ కుమారి, వైస్ చైర్మన్ గా గొర్లి బాబురావు, డైరెక్టర్లుగా రాయి సత్యనారాయణ, బద్ది వెంకట రమణ,గరికిన గోవింద్,కూనిశెట్టి రమణ, లాలం శాంతి,రేబాక మాలతి,సూరిశెట్టి అప్పల నాయుడులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ,రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషణ్ డైరెక్టర్ శ్రీ ధూళి రంగనాయకులు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల అధ్యక్షులు గొర్లి నానాజీ,లాలం భరత్, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, రాజన సూర్య నాగేశ్వరరావు, కడియం అనురాధ తదితరులు పాల్గొన్నారు

# యలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా కూనిశెట్టి రమణ



**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం అచ్చుతాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు కూని శెట్టి రమణను ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించారు శనివారం ఆయన చే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మరియు ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించే డైరెక్టర్ కూని శెట్టి రమణ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ లోవ తల్లి కొండకర్ల చిట్టి ఈశ్వర్ రావు బి. సుధాకర్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై ఎస్టీ కమిషన్ సభ్యుడు ఆరా..!

**అరకులోయ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** గిరిజన రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ కార్యనిర్వాహక సభ్యుడు కిల్లో.సాయిరాం క్షుణంగా తెలుసుకున్నారు.అరకులోయ మండలం,చినలబుడు పంచాయతీకి చెందిన హట్టగుడ గ్రామాన్ని ఎస్టీ కమిషన్ సభ్యుడు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలపై,కాయ కష్టం చేసి పండించిన పంటల వల్ల నష్టపోయిన గిరిజన రైతుల సమస్యలపై ఆయన స్వయంగా ఆరా తీశారు. ప్రస్తుతం కోతకు వచ్చిన వరి పంట వివరాలు,కలంలో వరి పంటను నూర్చి ఇంటికి తీసుకు వెళుతున్న ధాన్యం తదితర విషయాలను రైతులను అడిగి ఆయన తెలుసుకున్నారు.అనంతరం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని కారణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని చేతికి వచ్చిన వరి పంటను కోత చేయాలని,అదేవిధంగా కోసి కుప్ప పెట్టిన వరి పంటను నూర్పుకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో. సాయిరాం సూచించారు.వాతావరణశాఖ సూచనలను పరిగణలోకి తీసుకొని రైతాంగం పనుల్లో నిమగ్నం కావాలన్నారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతంలో చలి తీవ్రత అధికంగా ఉండటం వల్ల ప్రతి ఒక్క రైతు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఎక్కువ సమయం ఉండకుండా సమయపాలన పాటించి ఇంటికి చేరాలని ఆయన కోరారు.రాత్రుళ్ళు తప్పకుండా రైతులు టార్చ్ లైట్లను ఉపయోగించాలన్నారు.అంతకుముందు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో.సాయిరాం మాలిసింగారం గ్రామాన్ని సందర్శించి అనారోగ్యంతో మృతి చెందిన వంతల.భగత్ రాం పార్థివ దేహానికి తెల్ల పంచె కప్పి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పూజారి.లక్ష్మీనారాయణ, తెలుగుదేశం,కాంగ్రెస్, వైయస్సార్సీపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు మోహన్ దాస్,గొల్లోరి.రాజు,పాంగి. కమల్,వంతల.పూర్ణ,మొష్య. రంజిత్ కుమార్,గరం. పూర్ణచందర్,మొష్యా.శివ, ధనుంజయ్,సుందర్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం కు పాదయాత్ర గా హనుమాన్ భక్తులు



సంతబొమ్మాళి, నవంబర్ 22, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో సంతబొమ్మాళి నుంచి ఐదుగురు హనుమాన్ భక్తులు కాలినడకన భద్రాచలంకు శనివారం బయలుదేరారు. హనుమాన్ దీక్ష తీసుకొని 25రోజులు పూర్తి చేసుకున్న సంతబొమ్మాళి గ్రామానికి చెందిన చాలపాకు నాగరాజు, కొన్న లింగరాజు, కొన్న మణి (బాల స్వామి), ఒడిస్సా కు చెందిన జగత్ మోహన్, అలాగే బృందావనం కు చెందిన అచ్చుతరావు స్వాములు ఉదయం స్థానిక పంచముఖంజనేయ ఆలయం సన్నిధి నుంచి గురు స్వామి రాజు జెండా ఊపి వీరి యాత్రను ప్రారంభించారు. ఈ స్వాములు సుమారు 600 కిలోమీటర్లు 18రోజులు పాదయాత్ర చేసి డిసెంబర్ 12న భద్రాచలం చేరుకొని స్వామి వారికి ఇరుముడులు సమర్పించుకోనున్నారని గురుస్వామి తెలిపారు.

## విజ్ఞాన్ విద్యానికేతన్ లో చిల్డ్రన్స్ డే సంబరాలు

నరసన్నపేట, నవంబరు 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం చిల్డ్రన్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల మానసిక ఒత్తిడికి ఆహ్లాదం చేకూర్చేందుకు, ఆటవిడుపు కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాలలో భోజనాలు ఏర్పాటు చేసి విద్యార్థులందరికీ సహపంక్తి భోజనాల నిర్వహించారు. అనంతరము విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ఇప్పిలి జగన్నాథం, పంగ సత్యం, కలివరపు రామకృష్ణ, ఇప్పిలి రవికుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నవజీవన్ చిల్డ్రన్ హోమ్‌కు పరుపులు పంపిణీ



శ్రీకాకుళం, నవంబర్ 22, మేజర్‌న్యూస్: శ్రీకూర్మంలోని నవజీవన్ చిల్డ్రన్ హోమ్‌లో పరుపులు లేక నేలపై నిద్రిస్తున్న చిన్నారుల సమస్యపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వెంటనే స్పందించింది. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నెలవారీ పర్యటనలో భాగంగా ఈ సమస్యను గుర్తించిన కార్యదర్శి కె. హరిబాబు, వెంటనే జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా దృష్టికి తీసుకెళ్లారు. ఆయన అభ్యర్థన మేరకు, పిల్లలకు అవసరమైన పరుపులను సమకూర్చడానికి ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు సహకరించారు. దీంతో, జునైద్ అహ్మద్ మౌలానా పేద చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో, వారికి వెంటనే పరుపులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన బ్యాంక్ అధికారులకు, అలాగే అడ్వకేట్ జి. ఇందిరా ప్రసాద్‌కు డిఎల్ఎస్ఏ కృతజ్ఞతలు తెలియజేసింది.

# చిన్నారులకు ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



నరసన్నపేట, నవంబరు 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణానికి చెందిన ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్ కవిటి మండలం బి గొనప పుట్టగ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారుల దీనగాధను పత్రికాముఖంగా తెలుసుకుని వారికి ఆర్థిక సహాయం చేశారు. ఇంకొంతమంది వారికి ఆర్థిక సహాయం చేయాలని, చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. వివరాల్లోకి వెళితే బి గొనప పుట్టుగ గ్రామానికి చెందిన బడగల శివాజీ, కళావతి దంపతులు ఇటీవల కిడ్నీ వ్యాధితో మరణించారు. వీరికి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చరణ్, మూడవ తరగతి చదువుతున్న అనన్య అని పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులు మరణించడంతో వీరికి ఎటువంటి ఆసరా లేకుండా పోయింది. కటిక పేదరికంతో తల్లిదండ్రులను కోల్పోయిన వీరిని ఆదుకునేందుకు ఈశ్వర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి వారికి తనవంతు సహాయంగా 15 వేల రూపాయలు అందించారు. చిన్నారుల భవిష్యత్తుకు కొంతమంది ఆసరాగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన



నరసన్నపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం క్షేత్ర పర్యటన భాగంగా సాలిహుండం బౌద్ధ ఆరామాలు, చారిత్రక కట్టడాలను పరిశీలించి వాటి చరిత్రను తెలుసుకున్నారు అనంతరము శ్రీకూర్మం ఆలయాన్ని దర్శించి చారిత్రక కట్టడాలను, శిల్పాల చరిత్రను తెలుసుకున్నారు. అంపోలు కేంద్రకారాగారాన్ని పరిశీలించి ఖైదీల స్థితిగతులను తెలుసుకున్నారని ప్రిన్సిపల్ పెద్దాడ లత తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, అధ్యాపకులు రవికుమార్, అన్నాజీ రావు, త్రినాధరావు, నాగరాజు, ఉమామహేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో

: రామ్ మనోహర్

శ్రీకాకుళం, నవంబర్ 22, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం కార్పొరేషన్ పరిధి 3 వ డివిజన్ శాస్త్రుల వానిపేట లో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో యువనాయకులు



ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు. వారితో పాటు జిల్లా సెక్రటరీ యాక్టివిటీ తంగి అప్పన్న స్వామి , టౌన్ వైస్ ప్రెసిడెంట్ బగ్గు అసిరినాయుడు, చెట్టు రామారావు,కలగ వసంత్, చెట్టు విష్ణు,రాజు, నీలపు రాము, తంగి శ్రీనివాసరావు, వెలమల గోపి, తంగి అప్పలరాజు, తంగి కుమార్, తంగి అప్పన్న, సిమ్మ నగేష్, చెట్టు రాజు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు ,మహిళలు యువత అందరూ పాల్గొన్నారు.

# మరువాడ లో ఉచిత మెగా వైద్య శిబిరం




సంతబొమ్మాళి, నవంబర్ 22, మేజర్‌న్యూస్: మండలంలో మరువాడ పంచాయతీ ప్రజా వేదిక ఆవరణలో జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులకు ఉచిత పరీక్షలు జరిపి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. అలాగే బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలు వంటి సేవలను వైద్యులు అందించారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత నివాసులు పెద్ద సంఖ్యలో హాజరై సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు, మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట లోకేశ్వరరావు, మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య, నిరాకరి,వీరభక్తులు, యువకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

నరసన్నపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 26 అకాడమిక్ సంవత్సరంలో నూతనంగా విద్యార్థులను చేర్చుకొనుటకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత తెలియజేశారు. డిగ్రీ కళాశాలలో చేరాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. బీఎస్సీ గణితము, రసాయన శాస్త్రము, కంప్యూటర్ సైన్స్, బోటని, జువాలజీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బిఏ ఎకనామిక్స్ పొలిటికల్ సైన్స్ నందు సీట్లు ఉన్నందున స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు కళాశాల ఆఫీసు నందు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా శ్రీ సత్య సాయి శత జయంతి వేడుకలు

పలాస, నవంబర్ 22, మేజర్‌న్యూస్: శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్యసాయి విద్యా విహార్ లో శనివారం ఘనంగా నిర్వహించారు.బాబా శత వర్ష జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు పి.ఇ.టి లు కిరణ్,గురునాథ్ దర్శకత్వంలో 100 వ నెంబర్ ఆకారంలో పిరమిడ్ నిర్వహించి అందరిని అలరించారు.



## 25 న సంతబొమ్మాళి మండల సమావేశం

సంతబొమ్మాళి, నవంబర్ 22, మేజర్‌న్యూస్: సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 25న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి గౌరవ సభ్యులు మాత్రమే విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీఓ సూచించారు. హాజరు కాకపోతే క్రమశిక్షణ చర్యలు కోసం ఉన్నతాధికారులకు సిఫార్ చేస్తామని ఆయన తెలిపారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా ప్రమాణస్వీకారం



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలం నుంచి ముగ్గురు ఎలమంచిలి మార్కెట్ కమిటీ యార్డులో శనివారం స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర రోడ్డురహదారుల, అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ నుండి సూరిశెట్టి అప్పలనాయుడు, రేబాక మాలతి, జనసేన పార్టీ నుండి వీర మహిళ రంగాల సరస్వతి లను నియమించారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్ల రమాకుమారి, మండల దేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్, మునగ పాక గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన, శ్రీ ధర్మ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, శనివారం ఉదయం తెల్లవారుజామున తిరుమల శ్రీ వారి సన్నిధిలో తోమాల సేవలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలు అందరూ బాగుండాలని ప్రజలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ వేంకటేశ్వర స్వామి ని వేడుకున్నానని కర్రీ సాయి కృష్ణ తెలిపారు.



## విఆర్ఓ సంఘం అధ్యక్షులుగా సురేష్



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండల గ్రామ రెవెన్యూ అధికారుల యూనియన్ ఎన్నికలు శనివారం మండల తహసిల్దార్ పి.సత్యనారాయణ మరియు ఉప తహసిల్దార్ మురళి దర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నికలలో గత 6 ఏళ్ల నుండి మండల యూనియన్ అధ్యక్షులుగా ఉన్నటువంటి కాండ్రేగుల రమేష్ మరియు కార్యదర్శిగా ఉన్నటువంటి చదరం జయకృష్ణ లకు ధన్యవాదములు తెలియజేస్తూ,నూతన అధ్యక్షులుగా పీలా సురేష్ ని మండల అధ్యక్షులుగా,V.U.S. నాగ మణికంఠ ను ఉప అధ్యక్షులు గా,%వా%. కన్నారావు ను కార్యదర్శిగా,T. సముద్రం ను సహాయ కార్యదర్శులు గా,P. హిమబిందు ను కోశాధికారిగా ఏకగ్రీవరంగా నియమిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం అయినది.కార్యక్రమము లో మండల గ్రామ రెవెన్యూ అధికారులు ఎస్ పూర్ణ మహేష్, మహేష్, మురళి, దేవి, పవన్, అశోక్, అప్పారావు, పాల్గొన్నారు.

## రోడ్డు గుంతల వల్ల చిట్టయ్యపాలెం లో ఆర్టీసీ బస్సు కు మరమ్మత్తు

### – నా నా అవస్థలు పడ్డ ప్రయాణికులు

**బుచ్చయ్యపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో తురకలపూడి – రాజాం రోడ్డు లో గుంతల వల్ల ఆర్టీసీ బస్సు కింద భాగంలో కట్టలు విరిగి మరమ్మత్తు కు గురైంది. రావికమతం నుంచి తట్టబంద మీదగా అనకాపల్లి వెళ్లే ప్రయాణికులు నా నా అవస్థలు పడ్డ ప్రయాణికులు. ప్రభుత్వం మారి 18 నెలలు పూర్తయిన పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, వర్షాలు పడే సమయంలో ఈ రోడ్డు న వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తట్టబంద, గొంపా, గుడుపి, సీతయ్యపేట, పెదపూడి, పెదపూడి అగ్రహారం, గొర్రెల పాలెం, చింతపాక, కరక, తురకలపూడి, చిట్టియపాలెం గ్రామాల ప్రజలు అనకాపల్లికి కూలి పని నిమిత్తం వెళ్లే కూలీలు, చదువుల నిమిత్తం వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సంబంధించిన అధికారులు ఈ సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వేగంగా పరిష్కారం కోసం కృషి చేస్తారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.



## తిరుమల వెంకన్న సేవలో స్టేట్ హౌసింగ్ చైర్మన్ బత్తుల



**బుచ్చయ్యపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తిరుమలలో వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు.శనివారం తెల్లవారుజామున ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు.అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.పీఎం మోదీ,సీఎం చంద్రబాబు,డీసీఎం పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని స్వామిని వేడుకున్నట్టు తెలిపారు.వారితో పాటు వారి బంధు మిత్రులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## డిగ్రీ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**నరసన్నపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం క్షేత్ర పర్యటన భాగంగా సాలిహుండం బౌద్ధ ఆరామాలు, చారిత్రక కట్టడాలను పరిశీలించి వాటి చరిత్రను తెలుసుకున్నారు అనంతరము శ్రీకూర్మం ఆలయాన్ని దర్శించి చారిత్రక కట్టడాలను, శిల్పాల చరిత్రను తెలుసుకున్నారు. అంపోలు కేంద్రకారాగారాన్ని పరిశీలించి ఖైదీల స్థితిగతులను తెలుసుకున్నారని ప్రిన్సిపల్ పెద్దాడ లత తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, అధ్యాపకులు రవికుమార్, అన్నాజీ రావు, త్రినాధరావు, నాగరాజు, ఉమామహేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆవరాజాం గ్రామపంచాయతీలో జి సి ఎస్ నిధులతో సరుకులు పంపని



**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో ఆవరాజాం గ్రామ పంచాయితీ లో శనివారం( జి సి ఎస్)గణేష్ చారిటబుల్ సొసైటీ కేతా ఉష రాణి ఆధ్వర్యములో గ్రామంలో ఉన్న డొంక భవాని వాళ్ళ పేద పరిస్థులు వల్ల తీవ్రంగా పడుతున్న ఇబ్బందులను చూసి 15000 నగదు అందజేసి నిత్యవసర అందజేసిసరుకులు పంపిణి చేయటం జరిగింది కార్యక్రమములో గ్రామ ,సర్పంచ్ వియ్యపు నానాజీ, ఆనంద్ నర్సింగ్. వార్డ్ మెంబెర్ కొల్లి వరహాలు ,వెంకునాయుడు,దుర్గ పాలొన్నారు.

## అర్హులైన వారందరికీ జాబ్ కార్డులు

### : ఏపీఓ శివ



**మునగపాక, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ గారు మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం మునగపాక మండలంలో 26 గ్రామపంచాయతీలో మెగా గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో ఇంకా ఎవరికైనా కొత్తగా జాబ్ కార్డ్స్ అవసరం ఉంటే వాళ్ళ అందరి దగ్గర దరఖాస్తుల స్వీకరించడం మరియు కొత్తగా ఎవరికైనా యాడింగులు జాబ్ కార్డ్స్ అవసరమనుకుంటే వాళ్ళ దగ్గర దరఖాస్తు స్వీకరించడం మరియు కొత్తగా పనికి ఎవరైనా రావాలనుకున్న వాళ్ళ దగ్గర పనికి డిమాండ్ తీసుకొని వాళ్లందరికీ పని కల్పించడం లక్ష్యంగా గ్రామసభలు నిర్వహించడం జరిగింది ఈ గ్రామసభలో భాగంగా మండల మొత్తం మీద 102 కుటుంబాలు కొత్తగా జాబ్ కార్డులు దరఖాస్తు ఇవ్వడం జరిగింది ఈ జాబ్ కార్డును రెండు రోజుల్లోని పరిశీలించి కొత్త జాబ్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని ఏపీవో శివ తెలిపారు, ఈ కార్యక్రమంలో టి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్పోర్టులో ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులును మర్యాదపూర్వకంగా కలిసిన

### – అచ్చుతాపురం మండల వీఆర్వోల అధ్యక్షులు పలివెల వెంకట్రావు

**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం విచ్చేసిన ఏపీ జె ఎ సి అమరావతి చైర్మన్ మరియు ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లుని విశాఖ ఎయిర్ పోర్ట్ లో అచ్యుతాపురం మండల వి ఆర్ ఒ అధ్యక్షులు పలివెల వెంకట రావు మరియు అనకాపల్లి డివిజన్ సెక్రటరీ శశిధర్ మర్యాద పూర్వకంగా కలవడమైనది.ఈ సందర్భంగా అచ్యుతాపురం మండల నూతన కమిటీకి బొప్పరాజు వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు.



## నిరుద్యోగ యువతకు 'పి.ఎం.కె.వి.వై. 4.0 కింద నైపుణ్య శిక్షణలు

**- జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్**



**శ్రీకాకుళం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ.పి.ఎస్.ఎస్.డి.సి.) ఆధ్వర్యంలో, పి.ఎం.కె.వి.వై. 4.0 పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఒక బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా వారికి ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లలో శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. నవంబర్ చివరి వారం నుంచి వివిధ నైపుణ్య శిక్షణలను అందించడం జరుగుతుందని, ఈ శిక్షణల కాలవ్యవధి 3 నుంచి 4 నెలలు ఉంటుందని తెలియజేశారు. నియోజకవర్గాల పరిధిలోని స్కిల్ హబ్‌ల వివరాల విషయానికి వస్తే, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు (బారువ, నరసన్నపేట, టెక్కలి)లలో సి.సి.టి.వి. సూపర్‌వైజర్, కస్టమర్ కేర్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ (వాయిస్ & నాన్ వాయిస్) వంటి శిక్షణలు అందిస్తున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాతపట్నం, ప్రభుత్వ ఐ.టి.ఐ.లు (శ్రీకాకుళం, ఎచ్చెర్ల), మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్, ఆమదాలవలస లలో సైబర్ సెక్యూరిటీ & సోషల్ మీడియా అనలిస్ట్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, జూనియర్ సూపర్‌వైజర్ (సేల్స్) వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా, డాక్టర్.వి. కణితీస్ ప్రభుత్వ ఐ.టి.ఐ., పలాసలో అసిస్టెంట్ కన్స్ట్రక్షన్ ఫిట్టర్, ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిపెరల్స్, ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ లీడ్ టెక్నీషియన్ వంటి పలు విభిన్న శిక్షణలు ఉన్నాయి. మరింత సమాచారం కొరకు తేజ (స్కిల్ హబ్ సమన్వయ కర్త, 99895 12143) ను సంప్రదించవచ్చు. అలాగే, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట స్కిల్ హబ్ వివరాల కొరకు గోవర్ధన్ (99499 00672), ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి వివరాల కొరకు రమేష్ (94932 90012) లను సంప్రదించవచ్చు. ?ఇతర ముఖ్య కేంద్రాలైన పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల మరియు ఆమదాలవలస లలో 'సైబర్ సెక్యూరిటీ & సోషల్ మీడియా అనలిస్ట్' వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాతపట్నం వివరాల కొరకు అనూష (95532 92734), ప్రభుత్వ ఐ.టి.ఐ., శ్రీకాకుళం వివరాల కొరకు శేషగిరి (78934 54256), ప్రభుత్వ ఐ.టి.ఐ., ఎచ్చెర్ల వివరాల కొరకు స్వప్న (79891 77887), ప్రభుత్వ పాలిటెక్నిక్, ఆమదాలవలస వివరాల కొరకు వెంకటేష్ (75690 77449) లను సంప్రదించవచ్చు. డాక్టర్.వి. కణితీస్ ప్రభుత్వ ఐ.టి.ఐ., పలాస (సోమేష్, 99085 90730) లో ప్రత్యేకించి 'ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ లీడ్ టెక్నీషియన్' వంటి కోర్సులు అందిస్తున్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉరిటి సాయికుమార్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యాన్ దగ్ధం



**కోటబొమ్మాళి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలోని గట్లపాడు సమీపంలో శనివారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వృధా కాగితాలు లోడ్ తో వెళ్తున్న వ్యాను బొల్తా పడి అక్కడే దగ్ధమైంది. అయితే ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న డ్రైవర్ కు, క్లీనర్ కు ఎలాంటి ప్రమాదం వాటిల్ల లేదు. కోటబొమ్మాళి అగ్నిమాపక అధికారి తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిస్సా లోని భువనేశ్వర్ నుంచి కర్ణాటక కు వేస్ట్ పేపర్లు లోడుతో వెళ్తున్న ఐషర్ వ్యాన్ జాతీయ రహదారిపై వెళ్తూ మోటార్ సైకిల్ పైన వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను తప్పించబోయి గట్లపాడు సమీపంలో శనివారం వేకువజాము న బోల్తా పడింది. ఈ క్రమంలో వ్యాను నడుపుతున్న కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ కిజర్ అలాగే క్లీనర్ వెంటనే క్షేమంగా బయటకు వచ్చిన వెంటనే మంటలు చెలరేగి వ్యాను బూడిదయ్యింది. సమాచారం తెలుసుకున్న కోటబొమ్మాళి అగ్నిమాపక అధికారి రెడ్డి, సిబ్బంది అగ్నిమాపక శకటంతో వెళ్లి మంటలను ఆర్పారు. కాగా అప్పటికే వ్యాను దగ్ధమైంది. కోటబొమ్మాళి పోలీసులకు ఈ విషయమై ప్రశ్నించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## బాధితులకు భరోసా సీఎం సహాయనిధి

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో శనివారం పలువురికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. గుల్లవానిపేట గ్రామానికి చెందిన సింగిపల్లి ప్రాచీన అనారోగ్యంతో కారణంగా వైద్య ఖర్చుల కోసం 87,983/- (ఎనభై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై మూడు రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజూరు చేసిన చెక్కును, మబగాం పంచాయతీ,పూడివానిపేట గ్రామానికి చెందిన పూడి నీలకంఠం కు అనారోగ్యం కారణంగా వైద్య ఖర్చులకోసం 52,522/- (యాభై రెండు వేల ఐదు వందల ఇరవై రెండు రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ముంజూరు చేసిన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అని అన్నారు. ప్రజలకుఅన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు నాగేశ్వరరావు,కాయ రవి,పూడి బాబురావు, దాసరి రఘు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి రైతన్న మీ కోసం



**సరుబుజ్జిలి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఈ నెల 24 వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఆమదాలవలస మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో " రైతన్న మీ కోసం " కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, పశుసంపద సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ సహాయకులు, సాగునీటి సంఘాల సభ్యులు, ప్రోగ్రెసివ్ రైతులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రీతి క్లస్టర్ పరిధిలోని (మూడు కుటుంబాలు) గృహాలను సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు పంచ సూత్రాలు ఎ పి ఏ ఐ ఎం ఎస్ మొబైల్ అప్లికేషన్ వినియోగ విధానం, అలాగే ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రానున్న రబీ సీజన్ ఖరీఫ్ 2026, రబీ 2026 - 27 సీజన్ కు సంబంధించిన వ్యవసాయ ప్రణాళిక పంటల ఎంపిక సాగు పద్ధతులపై రైతులకు మార్గదర్శకాలు అందించనున్నట్లు తెలిపారు.

## శక్తి యాప్ తో పోలీస్ అత్యవసర సేవలు



**శ్రీకాకుళం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం చింతాడ సంత వద్ద శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని ఏఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు శక్తి యాప్ ఉపయోగాలను పని చేయు విధానాన్ని వివరించారు. యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరు తెలియజేశారు. అత్యవసర సమయంలో శక్తి యాప్ ఉపయోగపడుతుందని, ప్రమాద సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించేందుకు శక్తి యాప్ సహాయం చేస్తుందని ఆమె తెలియజేశారు. అన్ని రకాల పోలీస్ సేవలు శక్తి యాప్లో లభిస్తాయని, మహిళా బాలిక రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. గంజాయి మత్తుపదార్థాలు వినియోగము రవాణా వల్ల కలిగే అనర్థాలు, పోలీస్ చర్యలు తెలియజేశారు. శక్తి యాప్ ప్రజలచే డౌన్లోడ్ చేయించారు. అందరి చరవాణిలలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్ టీం సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## స్మశాన భవన నిర్మాణ పనులు ప్రారంభం



**మెలియాపుట్టి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని కోసమాల గ్రామానికి స్మశాన భవనం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోసమాల కు స్మశాన భవనం మంజూరు కావడంతో భవన నిర్మాణం పనులు ప్రారంభించామని మండల టిడిపి కార్యదర్శి బొచ్చు ప్రసాదరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామానికి స్మశాన భవనం లేకపోవడంతో అంత్యక్రియలు చేయడానికి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,ఈ సమస్యను కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ,రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. వారు స్పందించి గ్రామానికి స్మశాన భవనం మంజూరు చేశారని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలందరూ కేంద్ర , రాష్ట్ర మంత్రులకు మరియు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐక్య క్రిస్మస్ వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ

**అరకులోయ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** అరకులోయ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్లు ఐక్య క్రిస్మస్ వేడుకల గోడ పత్రికలను శనివారం ఆవిష్కరించారు. మండలంలోని బెంజిపూర్ లూథరన్ దేవాలయం వద్ద ఈ పోస్టర్లను పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు విడుదల చేశారు. డిసెంబర్ 13వ తేదీ రెండో శనివారం ఉదయం 10 గంటల నుండి"క్రిస్మస్ పండుగ" వేడుకలు ప్రారంభమవుతాయని,ఈ ప్రారంభ కార్యక్రమం అరకులోయ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఎదురుగా ఓపెన్ గ్రౌండ్స్ వద్ద నిర్వహిస్తున్నట్టు పాస్టర్లు తెలిపారు.దైవజనులు పాస్టర్.జెఫాన్య శాస్త్రి క్రిస్మస్ సందేశం ఇస్తారని, కార్యక్రమంలోముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర, స్థానిక ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం,జెడ్పీటీసీ శెట్టి. రోషిణి పాల్గొంటారని,ఈ మేరకు అరకులోయ క్రైస్తవ సంఘ కాపరులు, విశ్వాసులందరూ కుటుంబసమేతంగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్. ప్రసాద్ పాల్, రెవరెండ్. బి.ఇ.సంజీవ్ కుమార్, జనరల్ సెక్రటరీ, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీ, ట్రజరర్, ఫెలోషిప్ ఎగ్జిక్యూటివ్ సభ్యులలు కోరారు.



## బాబు షూరిటీ మోసం గ్యారంటీ

**– మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం**

**– డి.శంకర్రావు వై ఎస్ ఆర్ పార్టీ మండలం అధ్యక్షులు**

**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజరున్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అచ్చుతాపురం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లినిర్వహించబడుతున్న "కోటి సంతకాల ప్రజా ఉద్యమం"కార్యక్రమం మరియు గ్రామ కమిటీ లు, అనుబంధ కమిటీ లు నియమించడం లో భాగంగా ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ప్రభుత్వం విప్



కరణం ధర్మశ్రీ గారు అచ్చు తాపురం మండల పర్యటన షెడ్యూల్ కార్యక్రమం: "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" గ్రామ రచ్చబండలో %డ% కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుంది 23.11.2025దిన అనగా ఆదివారం ఉదయం 08:00 గంటలకు %-% మార్టూరు గ్రామ పంచాయతీ కార్యక్రమం జరుగుతుంది తేది 23.11.2025దిన అనగా ఆదివారం ఉదయం, 09.00గంటలకు వెదురువాడ గ్రామపంచాయతీ లో కార్యక్రమం జరుగుతుంది కావున ఎంపీపీ,జడ్పీటిసి, కో ఆప్షన్ జడ్పీటిసి సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ కార్యకర్తలు,అనుబంధ కమిటీ లు, అభిమానులు, మరియు కుటుంబ సభ్యులందరూ ఈ యొక్క కార్యక్రమం లో తెలిపారు భాగస్వాములై విజయవంతం చేయవలసిందిగా మండల కమిటీ తరుపున దేశంశెట్టి శంకరరావు అచ్చుతాపురం మండల పార్టీ అధ్యక్షులు తెలిపారు.

## జర్నలిస్టులు మీడియా పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోండి

**– సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్**



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 22, మేజర్న్యూస్:** అనకాపల్లి జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో విశాఖపట్నం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరాం ప్రత్యేకంగా పాల్గొని 2026–27 మీడియా అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియపై సమగ్రంగా వివరించారు. అక్రిడిటేషన్ దరఖాస్తుల అప్లోడ్‌లో ఎదురవుతున్న సమస్యలు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం, యూనియన్లు–సంఘాలతో సమన్వయం చేసే అంశాలు, అవసరమైన పత్రాలు వంటి కీలక విషయాలపై సూచనలు, మార్గదర్శకాలు అందించారు. జర్నలిస్టులందరూ వ్యక్తిగతంగా పోర్తల్లో రిజిస్ట్రేషన్ చేసుకొని తమ యొక్క వివరాలను, సంస్థ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ సందేహాలను నివేదించగా, సంయుక్త సంచాలకులు వాటికి స్పందించి పరిష్కార మార్గాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచారం కార్యాలయం నుండి అసిస్టెంట్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ చేకూరి బాలాజీ,పిఆర్వో శణ్ముఖరావు, అలాగే కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సమాయత్తం కావాలి

**- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం, నవంబర్ 22, మేజర్న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సమాయత్తం కావాలని జనసేన పార్టీ సర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శనివారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మండలంలోని ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బాధ్యతల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు జనసైనికులు పొత్తు ధర్మాన్ని పాటించాలని చెప్పారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు తెలియజేయాలన్నారు. అలాగే జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించి పవన్ కళ్యాణ్ కు కానుకగా ఇవ్వాలని కోరారు. అందరు కలిసికట్టుగా ఉండి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని, పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాయకులు పైల వెంకటరమణ, మంగల భాస్కరరావు, పోలుపర్తి శ్రీనివాస్, బొడ్డు శేఖర్, రమణ, పర్ల లింగాలు, పొన్నం పోతురాజు, రెడ్డి నాయుడు, వర్రె నరసింహ, శివలంక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసులు కుటుంబాలకు సహాయం అందించిన

**: జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా**



**నర్సీపట్నం, నవంబర్ 22, మేజర్న్యూస్:** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలములో ,అనకాపల్లి జిల్లా ఎస్. పి. తుహీన్ సిన్హా 2025 సంవత్సరములో మరణించిన 6 మంది పోలీసుల కుటుంబాలకు పోలీస్ అసోసియేషన్ నిదులు నుండి ఒక్కొక కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్దిక సహాయం అందించినారు. ఈ కార్యక్రములో అనకాపల్లి జిల్లా ఎస్. పి. తుహీన్ సిన్హా మాట్లాడుతూ , మరణించిన పోలీస్ సహొదరులు కుటుంబాలకు అన్నివిదాల సహాయ–సహకారాలు అందిస్తామని, వారు పోలీస్ కుటుం లో బాగమని అన్నారు. ఈ కార్యక్రములో అదనపు జిల్లా ఎస్. పి. లు దేవ ప్రసాద్ , మోహన్ రావు , మరియు అనకాపల్లి జిల్లా పోలీస్ అదికారుల సంగం ప్రెసిడెంట్ సి. ఐ. అప్పల నాయుడు , మరియు అసోసియేషన్ సబ్యులు ఎస్. ఐ. గిరి, లలిత, మ్రా అచ్చియ్య, భూలోక, సత్యనారాయణ, మల్లేశ్వరి, శ్రీధర్, శేషాద్రి గార్లు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మండల వీ ఆర్ ఓ ల నూతన కార్యవర్గం ఏర్పాటు

**: అధ్యక్షురాలుగా డివి లక్ష్మి ఎన్నిక**



**నర్సీపట్నం, నవంబర్ 22, మేజర్న్యూస్:** నర్సీపట్నం మండల వీ ఆర్ ఓ ల నూతన కార్యవర్గం శనివారం ఏర్పాటైంది. మండల కార్యవర్గం పూర్వపు అధ్యక్షుడు దేవాడ చిన్నం నాయుడు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షురాలిగా డివి లక్ష్మి, ఉపాధ్యక్షులుగా వి జి భూపతి దేవ్, కార్యదర్శిగా ఎన్ ఎస్ ఎన్ శివ భాస్కర్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ వి మోహన దుర్గ, కోశాధికారిగా ఎస్ కే సన్యాసి సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మండల తహసీల్దార్ ఎల్ రామారావు ను మర్యాదపూర్వకంగా కలిసి కార్యవర్గాన్ని పరిచయం చేసుకున్నారు. తాసిల్దార్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, దేవాడ చిన్నం నాయుడు, వి వి వి ఎల్ నాయుడు, ఎం దేవి, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీ పీ ఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నర్సీపట్నం శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక




**నర్సీపట్నం, నవంబర్ 22, మేజర్న్యూస్:** ఏపీ పి ఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నర్సీపట్నం యూనిట్ ఎన్నికలు నర్సీపట్నం మండలపరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి, రాష్ట్ర కౌన్సిలర్ జి గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎన్నికలలో అధ్యక్షునిగా వై రామకృష్ణ, ఉపాధ్యక్షునిగా వై శివ గణేష్, కార్యదర్శిగా కే రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా ఆర్ వెంకటరావు, కోశాధికారిగా ఎస్ డేవిడ్ మాథ్యూస్ , జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆర్ వి ఎస్ అజయ్, ఏ హెచ్ వి సురేష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గంగాధర్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం పదవీకాలం మూడు సంవత్సరాలు ఉంటుందని రాష్ట్ర కౌన్సిలర్ జి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యకులు సీరంరెడ్డి సత్తిబాబు ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అక్కిరెడ్డి సత్యనారాయణ వ్యవహరించారు.

## సుబ్రహ్మణ్యం స్వామి భారీ అంబలం పూజ కార్యక్రమకు

**– యలమంచిలి సమాన్య కర్త కరణం ధర్మ శ్రీ**

**అచ్చుతాపురం, నవంబర్ 22, మేజర్న్యూస్:** రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో జరిగిన శ్రీ సుబ్రమణ్య స్వామి భారీ అంబలం పూజ కార్యక్రమానికి, పూజ ధాత లాలం చిరంజీవి ఆహ్వానం మేరకు, వైఎస్ఆర్సిపి (పి ఎ సి) సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అచ్చుతాపురం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు శంకరరావు రాంబిల్లి జడ్ పి టీ సి ధూళి నాగరాజు తదితర లాలం



కోడూరు గ్రామ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైద్యకళాశాలల ప్రయివేట్ పం పై సంతకాల సేకరణ

**నక్కపల్లి, నవంబర్ 22, మేజర్న్యూస్:** రాష్ట్రప్రభుత్వం వైద్య కళాశాలలనుప్రైవేటీకరణపై నిరసిస్తూ మండల వైఎస్సార్సీపీ ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. శనివారంనక్కపల్లిస్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్రకార్యదర్శి, పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పైలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగాశ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యకళాశాలలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ సేకరించిన సంతకాల జాబితాను గవర్నర్కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి,జెడ్పి టి సి గోసల కాసులమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాకు న్యాయం జరగడానికి సహాయం చేయండి

### – ఎమ్మెల్యే కొణతాల ను కోరిన సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** సచివాలయ వ్యవస్థలో అందరికీ న్యాయం జరుగుతోంది మాకు కూడా న్యాయం జరిగే విధంగా చూడాలని అంటూ అనకాపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొణతాల వారితో మాట్లాడుతూ మీ విషయమై ఇప్పటికే అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చి చర్చ జరిగే విధంగా చూశానని అన్నారు. త్వరలోనే సచివాలయం అసిస్టెంట్లకు ప్రమోషన్స్ వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రక్షాళనకు శ్రీకారం





**విశాఖపట్నం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడు హాసిని వర్మ అధ్యక్షతన ఎల్లమ్మ తోట జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిధులు ఏపీసీసీ పరిశీలకుల కమిటీ సభ్యులు మార్టిన్ లూథెర్, మరియు అమర్ జహ బేగం హాజరుయారు.కాంగ్రెస్ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ మీద ప్రత్యేక ద్రుష్టి పెట్టింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆంధ్రప్రదేశ్ కి ఏఐసీసీ నుండి 25 మంది పరిశీలకులను నియమించింది, జిల్లాకు ఒకరు చప్పున ఉంటారు, వివిధ రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు,అఖిల భారత కాంగ్రెస్ జాతీయ కమిటీ సభ్యులు పరిశీలకులుగా ఉంటారు. ఏఐసీసీ పరిశీలకుడి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ డీసీసీ ఎన్నిక జరుగుతుంది. డీసీసీలకు పూర్తి అధికారాలు ఇస్తూ ఎన్నికల్లో జిల్లాలో శాసనసభ అభ్యర్ధులను ఎంపిక చేసే బాధ్యతలు అప్పజెప్పింది, జిల్లాలో డీసీసీ పదవికి ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి త్వరలో రాష్ట్రానికి పరిశీలకులు రాబోతున్నారు, ఈ సందర్బంగా జిల్లా కమిటీ సమావేశం అయింది, కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కా రామారావు, ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి, దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్ కే వి సూర్యనారాయణ, భీమిలి ఇంచార్జ్ రామకృష్ణ, గాజువాక మాజీ కన్వీనర్ గవర రమణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి మీడియాతో మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీలో కీలక మార్పులు జరుగుతున్నాయాని, త్వరలో డీసీసీ ఎన్నిక జరగబోతోందని, ఇప్పటికే పార్టీలో పలువురు ఆశావాహులు పోటీ పడుతున్నారు, జిల్లాలో మాజీ ప్రతినిధులతో కూడ చర్చిస్తున్నాము. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం, కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో అభిమానం ఉంది, బలమైన నాయకత్వాన్ని తయారు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటి జీవీఎంసీలో కాంగ్రెస్ జండా ఎగరవేస్తామని ప్రియాంక అన్నారు.

## గ్రామస్థాయిలో ఉపాధి పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

### : కార్యదర్శి దాలినాయుడు

**రావికమతం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో ఉపాధి పనులు ప్రాధాన్యత ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి దాలినాయుడు కోరారు. మండలంలో మేజర్ పంచాయతీ మేడివాడలో శనివారం ఉపాధి పథకం ఆవశ్యకతపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో లబ్ధి పొందేందుకు విధిగా ప్రభుత్వం జారీ చేసే జాబ్ కార్డు అవసరమని తెలిపారు. ఇంతవరకు జాబ్ కార్డులు లేని కూలీలు కొత్త కార్డుల కోసం దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. అలాగే గతంలో జాబ్ కార్డు ఉండి వివిధ కారణాలవల్ల రద్దయిన వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకున్న యెడల రద్దయిన కార్డులను పునరుద్యోస్తామని తెలిపారు.

## కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రావికమతం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫర నిలిపిస్తున్నామని మండల అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కొత్తకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 24 గంటలు విద్యుత్ సరఫరాకు అవసరమైన పనులు అవసరమైన పనులు కు విద్యుత్ సరఫరా నిలిపివేత తప్పనిసరి అన్నారు. ఈ కారణంగా



సోమవారం కొత్తకోట మేజర్ పంచాయతీ, జే నాయుడుపాలెం, దొండపూడి ఫీడర్, అన్ని గ్రామాలు, కళ్యాణపులోవ, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలిపివేస్తున్నామని తెలిపారు ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఇటీవలే మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించిన

### – గుడివాడ అమర్నాథ్



**బుచ్చయ్యపేట, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన అప్పన్నపాలెం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దొండా అచ్చియ్య దొర అనారోగ్యంతో ఇటీవల మరణించారు. అలాగే దిబ్బిడి గ్రామానికి చెందిన శియాద్రి వెంకటరమణ గుండుపోటుతో మరణించారు. మృతుల కుటుంబాలను శనివారం మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి, స్థానిక జడ్పీటీసీ దొండా రాంబాబుతో కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడొద్దు పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే బాధితులను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు జోగా కొండబాబు, మండల వైస్ ఎంపీపీ గొంపా చినబాబు, స్థానిక సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం (బాషా), పలు గ్రామాల సర్పంచులు గోపిశెట్టి శ్రీనివాసరావు, మొల్లి శ్రీను, ఆది సత్యనారాయణ, కోవెల ఈశ్వరరావుతో పాటు నాయకులు సుంకర శ్రీను, సుంకర సత్యారావు (గాంధీ), శీరా అర్జునరావు,గుడాల ఆనంద్, సుంకర గోవిందరావు, గొల్లవిల్లి సత్యనారాయణ, అద్దిపల్లి రామారావు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి మహోత్సవం వేడుకలు



**విశాఖసిటీ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** కేజీహెచ్ హాస్పిటల్ లో సుభోజనం హాలో లో స్వామివారి వందోవ జయంతోత్సవమును సందర్భంగా కేజీహెచ్ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఐ వాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు , స్వామివారి వందోవ జన్మదిన కేక్ ను కట్ చేసి ,నేను కూడ స్వామి అనుచరులను చిన్నప్పుడు బాలవికాస్ తరగతులు వేలేవారుము , స్వామి నుండి చాలా విషయాలు తెలుసుకోవాలి , స్వామి వారిని దర్శనంగా తీసుకోవాలి , పట్టా ఫౌండేషన్ ఇటువంటి కార్యక్రమం చేయడం అభినందనీయమని ఫౌండేషన్ సభ్యులు అందరికి స్వామి ఆశీర్వాదములు ఉంటాయని అందర్నీ అభినందనించారు డా. ఐ వాణి సూపర్డెంట్ గారు.తదుపరి హాస్పిటల్లో సుమారు 700 మంది పేషెంట్స్ కు మరియు వారి సహాయకులకు అన్నప్రసాద కార్యక్రమం ( నారాయణ సేవ ) ఫౌండేషన్ సభ్యులు నిర్వహించిరి, స్వామి వారి జన్మదిన వేడుక ప్రపంచం అంతట జరుపుకుంటాన్నారు. స్వామి దివ్య ఆశీస్సులతో పట్టా ఫౌండేషన్ ప్రతీ సంవత్సరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది స్వామి మార్గం. మానవ సేవయే – మాధవ సేవ , లవ్ ఆల్ – సర్వ్ ఆల్ . ఆదర్శంగా తీసుకొని పట్టా ఫౌండేషన్ పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో గత 20 సంవత్సరములుగా పలు జిల్లాల్లో నిర్వహిస్తు వస్తుందని పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబు తెలియజేశారు. కేజిహెచ్ ఆర్.యం గారు , సిబ్బంది ,ఫౌండేషన్ సభ్యులు బొడ్డేడ వెంకటలక్ష్మి , ఆర్. భారతి భాస్కర్ , దొడ్డి రమేష్ , జి దేముడు బాబు , పెంటకోట శ్రీదేవి శ్రీలక్ష్మి , డి. శ్యామల, అలీ, బిశెట్టి వెంకట్ , తాత నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 25వ జాతీయ పారా స్విమ్మింగ్ చాంపియన్షిప్ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

**విశాఖసిటీ, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** నవంబర్ 15 నుంచి 18 వరకు హైదరాబాద్ లో గచ్చిబౌలి నందు జీఎంసి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన 25వ జాతీయ పారా స్విమ్మింగ్ చాంపియన్షిప్ లో గెలుపొందిన విశాఖ పారా స్విమ్మింగ్ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ అభినందించారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ ఛాంపియన్షిప్ లో



విశాఖపట్నం జిల్లాకు చెందిన క్రీడాకారులు వలసనైని రవి 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ లో బంగారు పతకం, 50 మీటర్స్ స్ట్రోక్ లో రజత పతకం, కౌశర్ సాహిల్ షేక్ 50 మిటర్స్ బ్యాక్ స్టోక్ లో స్వర్ణ పతకం, 50 మీటర్ల ఫ్రీ స్టయిల్ లో స్వర్ణ పతకం, 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ లో రజత పతకం, అడారి ప్రణీత్ 50 మిటర్స్ బ్యాక్ స్టోక్ లో స్వర్ణ పతకం, 100 మిటర్స్ బ్యాక్ స్టోక్ లో స్వర్ణ పతకం, 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ లో కాంస్య పతకం, నిధి బైపోతు 100 మిటర్స్ బ్యాక్ స్టోక్ లో స్వర్ణ పతకం, 50 మీటర్ల ఫ్రీ స్టయిల్ లో రజత పతకం, సాలపు పూర్ణ చంద్ర రావు 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ లో కాంస్య పతకం, మీటర్ల ఫ్రీ స్టయిల్ లో కాంస్య పతకం, ఎం.సాయి నిఖిల్ గౌతమ్ 100 మీటర్లు బ్యాక్ స్టోక్ లో కాంస్య పతకాలు కావ్య 50 ఫ్రీ స్టైల్ లో బంగారు పతకం సాధించారు. ఈ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ నందు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొని విశాఖపట్నం జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా దివ్యాంగుల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ కవిత, విశాఖపట్నం జిల్లా పారా స్పోర్ట్స్ గౌరవ అధ్యక్షులు శీతల్ మదన్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సెక్రటరీ వి.రామస్వామి, అసోసియేషన్ సభ్యురాలు లక్ష్మీ, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి



**పద్మనాభం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** స్వయంప్రతిపత్తి మరియు నాక్ ఏ ప్లస్ ప్రామాణీకృత సంస్థలో ఇండక్షన్ మీట్-కమ్-ఫ్రెషర్స్ డే 2025 వేడుక కార్యక్రమానికి విచ్చేసిన అతిధులతో అవంతి విద్యాసంస్థలు చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతి లక్ష్యాలు పెట్టుకుని, సంస్థ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులుకు తమ పిల్లలకు ఆత్మవిశ్వాసంతో కూడిన, బాధ్యతాయుతమైన గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ కె. పూర్ణ నాగశ్రీ నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ, కళాశాల విజన్, మిషన్, అకడమిక్ నిర్మాణం గురించి వివరించారు. విద్యార్థి-కేంద్రీకృత బోధన విధానం, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పరిశోధన సంస్కృతి, శిక్షణ అవకాశాల గురించి తెలియజేశారు. విద్యార్థులు సమయపాలన, స్థిరత్వం, చొరవతో చదువులో ముందుకు సాగి, ప్రవర్తన, వృత్తిపర నైతికతలో ఉన్నత ప్రమాణాలు పాటించాలన్నారు. ముఖ్యఅతిథిగా ఐ. వాణి మాట్లాడుతూ ఫార్మసీ విద్య నాణ్యతను ప్రోత్సహిస్తున్నందుకు సంస్థను అభినందించారు. దవాఖానలలో, రోగ సంరక్షణలో, ప్రజా ఆరోగ్యంలో ఫార్మసిస్టుల యొక్క కీలక పాత్రను వివరించారు. విద్యార్థులు సానుభూతి, సేవాభావం, వృత్తిపర నైపుణ్యాలను పెంపొందించుకుని, ఆరోగ్య రంగంలో సానుకూల ప్రభావం కలిగించాలని సూచించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ జి. గిరిజా శంకర్, ప్రిన్సిపాల్, ఆంధ్రా విశ్వవిద్యాలయ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాల, విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం రాబట్టేలా ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. జ్ఞానం, పరిశోధనా దృక్పథం, నైతికత, నిరంతర అధ్యయన ప్రాముఖ్యతను వివరించారు. అవంతి కళాశాలలో అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రూపాంతరం కలిగించే విద్యా ప్రయాణం ఆరంభించాలని సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన జి. మల్లేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్, విశాఖపట్నం, విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుత ప్రవర్తన మరియు సామాజిక బాధ్యత గురించి ప్రేరణాత్మక సందేశం అందించారు. విద్యార్థులు దృష్టి చెదరని విధంగా ఉండి, విద్యను లక్ష్యపూర్వక ఉద్యోగ జీవితానికి పునాది చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శ్రీ ఎన్. నరేష్ కుమార్, ఆరోగ్య పరిశోధన, వైద్య పరికరాల ఆవిష్కరణ, నూతన ఔషధ సాంకేతికతల వేగవంతమైన అభివృద్ధి గురించి వివరించారు. నానోమెడిసిన్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, వ్యక్తిగత వైద్యం వంటి ఆధునిక పరిజ్ఞానాల ప్రాధాన్యతను చెప్పారు. విద్యార్థులు పరిశోధనలో పాల్గొని, భారతదేశాన్ని వైద్య సాంకేతికత రంగంలో ప్రపంచ నాయకుడిగా నిలపడంలో భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు. బ్రహ్మ కుమారీస్‌కు సిస్టర్ తనూజా విలువల-ఆధారిత ప్రసంగం అందించారు. భావోద్వేగ సమతుల్యత, అంతర్ముఖ శాంతి, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ప్రశాంతత, సానుకూలత, కృతజ్ఞత, స్వయంక్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులుకు షీల్డులను, ప్రశంసా పత్రాలను అందచేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలను, సాంస్కృతిక కార్యక్రమాలను, కేరింతలును చూసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ఎమ్. ప్రియాంక ఎ.చంద్ర శేఖర్ , ఎస్. విశ్వ ప్రసాద్, మరియు ప్రిన్సిపాల్ కె. పూర్ణ నాగశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హాస్టల్స్ నిర్వహణలో భాగం కావాలి

## -విశ్వవిద్యాలయంలో ఉండే కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**విశాఖ ఎడ్యుకేషన్, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** విశ్వవిద్యాలయంలో చేరిన తొలిరోజు నుంచి విద్యార్థులు తమ కెరియర్ ప్లానింగ్ చేసుకోవాలని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఏయూ సైన్స్ అండ్ టెక్నాలజీ క ళాశాల ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ప్రధమ సంవ త్సరం విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు రెండు సంవత్సరాల కాలాన్ని పూర్తిస్తాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా ప్రతీ విద్యార్థి కరికులంను తెలుసుకోవడం, ప్రతీ సబ్జెక్టును అభ్యశించిన తరువాత తనకు లభించే జ్ఞానం, ఫలితాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. హాస్టల్ మెస్ల నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నామని, వివిధ కమిటీలలో వారు చురుకైన భూమిక వహిస్తూ నాణ్యత, పరిశుభ్రత మరింత పెంచే విధంగా తమ విలువైన సూచనలను అందించాలన్నారు. విద్యార్థులను క్రీడా సాంస్కృతిక అంశాలలో భాగం చేసే విధంగా స్టూడెంట్స్ వెల్ఫేర్ కౌన్సిల్, వసతుల కల్పన దిశగా టాస్క్ ఫోర్స్ను ఏర్పాటు చేసామని, వీటితో కలసి పనిచేయాలని విద్యార్థులకు తెలిపారు. పరీక్షలు రాసే సమయంలో నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనైతిక చర్య లకు పాల్పడి కెరియర్ను నాశనం చేసుకోవద్దన్నారు. పరీక్షల నిర్వహణలో విజిలెన్స్ను పెంచామన్నారు. మార్కులు అవసరమే కాని.. మార్కులు వ్యక్తి మేధస్సుకు కొలమానం కాబోవని చెప్పారు. సామరస్యతకు ప్రాధాన్యత ఇస్తూ, విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచే దిశగా అందరూ కలసి ముందుకు సాగాలన్నారు. శతాబ్ది సంవత్సరంలో వర్సిటీలో ప్రవేశం పొందిన ప్రత్యేక బ్యాచ్ గా మీరంతా నిలచి పోతారని చెబుతూ విద్యర్థులను అభినందించారు.విద్యార్థులు తమ పూర్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తూ, ఆలోచనలను వికసింప చేయాలని సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు అన్నారు. అభ్యసనం అనేది నిరంతర ప్రక్రియ అని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలజ్ఞానంతో పాటు వర్తమాన శాస్త్ర సంబంధిత అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. క్లిష్టమైన ఆలోచన విధానం, సృజనాత్మకత కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి విద్యార్థి జీవితంలో విశ్వవిద్యాలయంలోకి రావడం అనేది ఒక ప్రత్యేకమైన దశగా నిలుస్తుంది అని చెప్పారు. విశ్వవిద్యాలయంలో ఉన్న బోధన, పరిశోధన వసతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని చెప్పారు. విద్యార్థులకు కాలాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరాన్ని వివరిస్తూ, వారికి దిశానిర్దేశం చేసారు. కార్యక్రమంలో భాగంగా విభాగాధిపతులు, ప్రధమ సంవత్సరం విద్యార్థులు తమ ఆలోచనలను పంచుకున్నారు.

# భారతదేశ రాజకీయాలు

## రాజ్యాంగ నైతికత భారీ సదస్సు



**అక్కయ్యపాలెం, నవంబర్ 22, మేజర్‌న్యూస్:** భారతదేశ రాజకీయాలు - రాజ్యాంగ నైతికత డా అంబేద్కర్, అలోచనలు పై భారీ సదస్సు నిర్వహిస్తున్నట్లు వీడియో దళిత సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమానత్వం సాధికారత కోసం రాజ్యాంగాన్ని రక్షించుకోవల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జీవీ ప్రభాకర్ నేతృత్యంలో శనివారం సాయంత్రం అంబేద్కర్ భవన్లో వివిధ దళిత సంఘాలు ఆధ్వర్యంలో కరపత్రాన్ని, గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో భారతదేశ రాజకీయాలు - రాజ్యాంగ నైతికత డా అంబేద్కర్, అలోచనలు పై సదస్సు ఈ నెల 30 ఆదివారం ఉదయం పది గంటలకు అంబేద్కర్ భవన్లో నిర్వహిస్తామని చెప్పారు. ఈ సదస్సుకు రచయిత, ఎకనామిస్ట్ డాక్టర్ పరకాల ప్రభాకర్, మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం, ఎమ్మెల్సీ పి రవీంద్రబాబు , ప్రొఫెసర్ కె.పల్లవి హాజరవుతారు.డా బాబాసాహెబ్ అంబేద్కర్ సారధ్యంలో రాజ్యాంగ రచన జరిగింది. అది 1949 నవంబర్ 26న అప్పటి అధ్యక్షుడు డాఃఎం రాజేంద్రప్రసాద్ కు అందించడం జరిగింది. 1950 జనవరి నుంచి అమలులోకి వచ్చి 76 సంఃఎలు పూర్తి అయింది. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా పేరు గాంచిందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న పాలకులు రాజ్యాంగాన్ని పూర్తిగా వక్రీకరించడమో, తమకు అనుకూలంగా మార్చుకోవడమో జరుగుతుంది. దీనికి కారణం, రాజ్యంగ నైతికత పాటించక పోవడమేనని మనం గుర్తించాలి. రాజ్యాంగాన్ని మార్చేకుట్ర అందులో భాగమే అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ కోశాధికారి గారా సత్యనారాయణ ,పొన్నాడ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు , స్టీల్ ప్లాంట్ ఎస్సీ ఎస్టీ సంఘం, భీమ్సేన, వివిధ దళిత సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి మహోత్సవం వేడుకలు



**విశాఖసిటీ : నవంబర్ 22 : మేజర్‌న్యూస్:** కేజీహెచ్ హాస్పిటల్ లో సుభోజనం హాలో లో స్వామివారి వందోవ జయంతోత్సవమును సందర్భంగా కేజీహెచ్ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ ఐ వాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమమును ప్రారంభించారు , స్వామివారి వందోవ జన్మదిన కేక్ ను కట్ చేసి ,నేను కూడ స్వామి అనుచరులను చిన్నప్పుడు బాలవికాస్ తరగతులు వేలేవారుము , స్వామి నుండి చాలా విషయాలు తెలుసుకోవాలి , స్వామి వారిని దర్శనంగా తీసుకోవాలి , పట్టా ఫౌండేషన్ ఇటువంటి కార్యక్రమం చేయడం అభినందనీయమని ఫౌండేషన్ సభ్యులు అందరికి స్వామి ఆశీర్వాదములు ఉంటాయని అందర్నీ అభినందనించారు డా. ఐ వాణి సూపర్డెంట్ గారు.తదుపరి హాస్పిటల్లో సుమారు 700 మంది పేషెంట్స్ కు మరియు వారి సహాయకులకు అన్నప్రసాద కార్యక్రమం ( నారాయణ సేవ ) ఫౌండేషన్ సభ్యులు నిర్వహించిరి, స్వామి వారి జన్మదిన వేడుక ప్రపంచం అంతట జరుపుకుంటాన్నారు... స్వామి దివ్య ఆశీస్సులతో పట్టా ఫౌండేషన్ ప్రతీ సంవత్సరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది స్వామి మార్గం... మానవ సేవయే - మాధవ సేవ , లవ్ ఆల్ - సర్వ్ ఆల్ . ఆదర్శంగా తీసుకొని పట్టా ఫౌండేషన్ పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో గత 20 సంవత్సరములుగా పలు జిల్లాల్లో నిర్వహిస్తు వస్తుందని పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబు తెలియజేశారు. కేజిహెచ్ ఆర్.యం గారు , సిబ్బంది ,ఫౌండేషన్ సభ్యులు బొడ్డేడ వెంకటలక్ష్మి , ఆర్. భారతి భాస్కర్ , దొడ్డి రమేష్ , జి దేముడు బాబు , పెంటకోట శ్రీదేవి శ్రీలక్ష్మి , డి. శ్యామల, అలీ, బిశెట్టి వెంకట్ , తాత నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలన మొత్తం పిపిపి పద్ధతే..

## - వైకాపా విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు



**విశాఖ సిటీ : నవంబర్ 22 : మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్.సి విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ ఆధ్వర్యంలో పాకా సత్యనారాయణ అధ్యక్షతన అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరియు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. కె రాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అనేది ఒక చారిత్రాత్మక తప్పిదమని దీనిని పూర్తిగా వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా ఉందని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాన్ని చేపట్టమని అన్నారు.ఈ ఉద్యమానికి ప్రజల నుండి అనూహ స్పందన లభిస్తుందని అన్నారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తూ స్టీల్ ప్లాంట్ విషయంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని, స్టీల్ ప్లాంట్ కార్మికులకు కార్మిక కుటుంబాలకు స్టీల్ ప్లాంట్ కోసం ప్రాణ గం త్యాగం చేసిన వారి కుటుంబాలకు, స్టీల్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చిన రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, స్టీల్ పైన ప్రైవేట్ కంపెనీ వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు ఏ పోరాటం చేసిన వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తో పాటు వారితో కలిసి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ సమావేశం లో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి గారు , మొల్లి అప్పారావు, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్, కమ్యూనిస్టు పార్టీ నుండి లోకనాథం, ఆదినారాయణ, వామన్ రావు, కార్పొరేటర్లు రేయ్ వెంకటరమణ, చెన్న జానకిరామ్, నాయకులు అల్లంపల్లి రాజాబాబు, ఆల్ఫా కృష్ణ, బాజీ నాయుడు, తుళ్ళి చంద్రశేఖర్, పరదేశి, భవాని శంకర్, లక్ష్మణరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.